SRI

Bhaskarasatakamu

with

Copious Grammatical,
Etymological and Explanatory
Notes and Appendices.

ఇది.

బాలారమ్ము, ఎ. వి; స్కూలు తెలుగు పండితులగు

కప్పగంతు శ్రీరామశాస్త్రిగారిచే

రచియింపఁబడి

చంద్రికా ముద్రాక్షరశాలయందు లోను

ముద్రింపించి

ప్రకటింపఁబడియె.

(మొదటికూర్పు 300 ప్రతులు.)

గుంటూరు.

1913.

వెల 0—10—0

॥ భాస్కరశతకము ॥

శ్రీగణేశాయనమః, సరస్వత్యైనమః, నమోదక్షిణామూర్తయే.

సత్కిప్పణము.

౧

శ్రీగల భాగ్యశాలిఁ గడుఁ జేరఁగ వత్తురు తారుదారె దూ
రాగమన ప్రయాసమున కాదట నోర్చియునైన నిల్వ ను
ద్యోగము చేసి రత్ననిలయుండని కాదె సమస్తవాహినుల్
సాగరుఁ జేరు టెల్లమునిసన్నుత మద్గురుమూర్తి భాస్కరా

ప. శ్రీగలభాగ్యశాలిన్, కడున్, చేరన్, కన్, వత్తురు, తారుదారు, ఎ, దూరాగమనప్రయాసమునకున్, ఆదటన్, ఓర్చియున్, ఐనన్, నిల్వన్, ఉద్యోగము, చేసి, రత్ననిలయుండు, అని, కాదు, ఎ, సమస్తవాహినుల్, సాగరున్, చేరుట, ఎల్లన్, మునిసన్నుత, మద్గురుమూర్తి, భాస్కరా.

అ. మునిసన్నుత, ముని=మునులచే, సన్నుత=పొగడఁబడుచున్నట్టియు, మద్గురుమూర్తి, మత్=నాకు, గురుమూర్తి=గురురూపుఁడవగు, భాస్కరా=సూర్యుఁడా, దూరా...కున్, దూర=దూరమునుండి, ఆగమన=రావడముచేకలిగిన, ప్రయాసమునకున్=ఆయాసమునకు, ఓర్చియున్=ఓర్చుకొని, నిల్వన్=ఉండుటకు, ఉద్యోగము=ప్రయత్నము, చేసియైనన్=చేసియైనను, తారుదారె=తమంతటతామె, శ్రీగల...లిన్; శ్రీగల=ఐశ్వర్యముగల, భాగ్యశాలిన్=భాగ్యముతోఁగూడినవానిని, ఆదటన్=

అపేక్షచేత, కడుక్=మిక్కిలి, చేరఁగవత్తురు=సమీపమునకువత్తురు, సమస్తవాహినుల్, సమస్త=అనేకములయిన, వాహినుల్=నదులు, సాగరుక్=సముద్రమును, చేరువెల్లక్=చేరుటంతయు. రత్న..,కాదె, రత్న=మణులకు, నిలయుండు=స్థానభూతుడు, అనికాదె=అనియేకదా.

నీతి. భాగ్యము యెక్కడవున్నదో అక్కడ జనులు విశేషముగానుందురు.

వ్యు. శ్రీ=ఆశ్రయింపబడినది. యోగము=లేనివానిని సంపాదించుకొనుట. సాగరము=సగరపుత్రులచే త్రవ్వబడినది. వాహిని=ప్రవహించునది. నా.నా. శ్రీ=లక్ష్మి, సరస్వతి, కాంతి, కీర్తి. రత్నము=తనజాతిలో శ్రేష్ఠమయినది. రూ. తారు=(రూ) తాము, తమరు. రు. అ. భె. శ. నిలయము. నిరయము=నరకము. దుర్గతి. వి... ప్ర. వి. వి. ప్ర. శ్రీ=సిరి. వ్యా...

ఉ॥ అంగన నమ్మరాదు తనయంకెకురాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపందలపెట్టు, వివేకియైన సా
రంగధరుం బదంబులు కరంబులు గోయఁగఁజేసె దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులుపన్ని భాస్కరా॥

ప. అంగనక్, నమ్మరాదు, తన, అంకెకుక్, రాని, మహాబలాఢ్యుక్, వేభంగులక్, మాయలు, ఒడ్డి, చెఱుపక్, తలపెట్టుక్, వివేకి, ఐన, సారంగధరుక్, పదంబులు, కరంబులు, కోయక్, కక్; చేసెక్, తొల్లి, చిత్రాంగి, అనేకముల్, నుడువరాని, కుయుక్తులు, పన్ని, భాస్కరా.

అ. భాస్కరా, అంగనక్=ఆడుదానిని, నమ్మరాదు=నమ్మకూడదు, తనయంకెకుక్=తనస్వాధీనమునకు, రాని=రానట్టి, మహా...ఢ్యుక్, మహత్=గొప్పదియగు, బల=బలముతో, ఆఢ్యుక్=కూడుకొనినవానిని, వేభంగులక్=వేయువిధములచేత, మాయలు=మాయలను, ఒడ్డి=కల్పించి, చెఱుపక్=చెఱుచుటకు, తలపెట్టుక్=విచారించును, తొల్లి=పూర్వకాలమున వివేకియైన=జ్ఞానవంతుడైన, సారంగధరుక్=సారంగధరునిగూర్చి, చిత్రాంగి=చిత్రాంగియను పేరుగల రాజాంగన, నుడువక్=చెప్పుటకు, రాని=వీలుపడని, కుయుక్తులు=కుచ్చితపునుపాయములను, అనేకముల్=అనేకములను, పన్ని=కల్పించి, పదంబులు=పాదములు, కరంబులు=హస్తములు, కోయగక్=కోయునట్టుల, చేసెక్=చేసినది.

పురాణగాథ. రాజరాజనరేంద్రుడను రాజు రాజమహేంద్రవరము, రాజధానిగాగలవాడు. అతనికి రత్నాంగియను భార్యకలదు. ఆభార్యకు సారంగధరుడను పుత్రుడుకలడు. ఆకుమారుడు యౌవనవంతుడు అయినతోడనే పరిణయముచేయుదలచి రాజకుమారికల చిత్రపటములు తెప్పించి వానిలో మిక్కిలి చక్కనిదియగు చిత్రాంగి చిత్తరువునుజూచి తానే మోహించి ఆమెను వివాహమాడెను. గాని చిత్రాంగి సారంగధరునిచూచినప్పుడెల్ల అతనిచక్కదనమును తలపోయుచు కలతచూచుచుండెను. ఒకదినమున సారంగధరునిపావురము చిత్రాంగిమేడపైనవ్రాలెను. ఆపావురమునకు వెళ్ళుచుండ మంత్రికుమారుడు రాజులేనిసమయములో పోవద్దని యెన్నివిధముల వారించినను వినక పావురమునిమిత్తము మేడకువెళ్ళెను. అతనిజూచి సంతసించి తన మనోరథముందీర్ప ప్రార్థించెను. వివేకవంతుడయిన సారంగధరుడామెను నిరాకరించి తనగృహమునకుంబోయె. తనకోరిక విఫలమగుట కెంతయోచింతించి లేనిపోని నేరములుకల్పించి సారంగధరుని కాళ్ళను, చేతులను నరికించెను.

వ్యు. చిత్రాంగి=చిత్రములయిన అవయవములుకలది. భాస్కరుడు=ప్రకాశించువాడు. నా. అంకె=సంఖ్యాసూచకము. ఆఢ్యుడు=ధనవంతుడు. సారంగధరుడు=చంద్రుడు, ఈశ్వరుడు. పదము=స్థానము, కరము=తొండము, పన్ను, కిరణము, పూజ. సారంగము=వానకోయిల, తుమ్మెద. వెడి. మదించినయేనుగు రూపదము. పాదము. పదమ్ము. వీరు (A n.) వివేకి=అవివేకి కుయుక్తులు. సూక్తుల్. వ్యా. లింగబోధకములగు డు. ము. వు. వర్ణకములు ఏకవచనమునందే వచ్చును. వీనిలో మువర్ణమునకు ముమ్ముడిగాని పూర్ణబిందు పూర్వకబువర్ణకముగాని వికల్పముగా వచ్చును పదము. పదమ్ము. పదంబు. కరము. కరమ్ము. కరంబు సం॥వ్యా॥ 8 సె, 3 సూ. చేసెన్, చేయుధాతువు. భూతార్థకము. ప్రథమపురుషము. ఏకవచనము.

ఉ॥ అక్కరపాటువచ్చుసమయంబునఁ జుట్టములొక్కరొక్కరిన్
మక్కువనుద్ధరించుటలు మైత్రికిఁ జూడఁగయుక్తమేసుమీ
యొక్కటనీటిలో మెరక నోడలు బండ్లను బండ్లనోడలున్
దక్కకవచ్చుచుండుట నిదానముగాదె తలంపభాస్కరా॥

ప. అక్కరపాటు వచ్చుసమయంబునన్. చుట్టములు ఒక్కరు ఒక్కరిన్ మక్కువన్. ఉద్ధరించుటలు. మైత్రికిన్ చూడఁగన్. కన్. యుక్తము. ఏ, సుమీ. ఒ

అపేక్షచేత, కడుఁ=మిక్కిలి, చేరఁగవత్తురు=సమీపమునకువత్తురు, సమస్తవాహినుల్, సమస్త=అనేకములయిన, వాహినుల్=నదులు, సాగరుఁ=సముద్రమును, చేరు పెల్లుఁ=చేరుటంతయు. రత్న...కాదె, రత్న=మణులకు, నిలయుండు=స్థానభూతుడు, అనికాదె=అనియేకదా.

నీతి. భాగ్యము యెక్కడవున్నదో అక్కడ జనులు విశేషముగానుందురు.
వ్యు. శ్రీ=ఆశ్రయింపబడినది. యోగము=లేనివానిని సంపాదించుకొనుట. సాగరము=సగరపుత్రులచే త్రవ్వబడినది. వాహిని=ప్రవహించునది. నా. నా. శ్రీ=లక్ష్మి, సరస్వతి, కాంతి, కీర్తి. రత్నము=తనజాతిలో శ్రేష్ఠమయినది. రూ. తారు=(రూ) తాము, తమరు. రు. అ. భే. శ. నిలయము. నిరయము=నరకము. దుర్గతి. వి... ప్ర. వి. వి. ప్ర. శ్రీ=సిరి. వ్యా...

ఉ॥ అంగన నమ్మరాదు తనయంకెకురాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపందలపెట్టు, వివేకియైన సా
రంగధరుం బదంబులు కరంబులు గోయఁగఁజేసె దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులుపన్ని భాస్కరా॥

ప. అంగనఁ, నమ్మరాదు, తన, అంకెకుఁ, రాని, మహాబలాఢ్యుఁ, వేభంగులఁ, మాయలు, ఒడ్డి, చెఱుపఁ, తలపెట్టుఁ, వివేకి, ఐన, సారంగధరుఁ, పదంబులు, కరంబులు, కోయఁ, కఁ; చేసెఁ, తొల్లి, చిత్రాంగి, అనేకముల్, నుడువరాని, కుయుక్తులు, పన్ని, భాస్కరా.

అ. భాస్కరా, అంగనఁ=ఆడుదానిని, నమ్మరాదు=నమ్మకూడదు, తన యంకెకుఁ=తనస్వాధీనమునకు, రాని=రానట్టి, మహా...ఢ్యుఁ, మహాత్=గొప్పదియగు, బల=బలముతో, ఆఢ్యుఁ=కూడుకొనినవానిని, వేభంగులఁ=వేయువిధములచేత, మాయలు=మాయలను, ఒడ్డి=కల్పించి, చెఱుపఁ=చెఱుచుటకు, తలపెట్టుఁ=విచారించును, తొల్లి=పూర్వకాలమున వివేకియైన=జ్ఞానవంతుడైన, సారంగధరుఁ=సారంగధరునిగూర్చి, చిత్రాంగి=చిత్రాంగియను పేరుగల రాజాంగన, నుడువఁ=చెప్పుటకు, రాని=వీలుపడని, కుయుక్తులు=కుచ్ఛితపునుపాయములను, అనేకముల్=అనేకములను, పన్ని=కల్పించి, పదంబులు=పాదములు, కరంబులు=హస్తములు, కోయఁగఁ=

పురాణగాథ. రాజరాజనరేంద్రుడను రాజు రాజమహేంద్రవరము, రాజధానిగాగలవాడు. అతనికి రత్నాంగియను భార్యకలదు. ఆభార్యకు సారంగధరుడను పుత్రుడుకలడు. ఆకుమారుడు యౌవనవంతుడు అయినతోడనే పరిణయముచేయదలచి రాజకుమారితల చిత్రపటములు తెప్పించి వానిలో మిక్కిలి చక్కనిదియగు చిత్రాంగి చిత్తరువునుజూచి తానే మోహించి ఆమెను వివాహమాడెను. గాని చిత్రాంగి సారంగధరునిచూచినప్పుడెల్ల అతనిచక్కదనమును తలపోయుచు కలతచూచుచుండెను. ఒకదినమున సారంగధరునిపావురము చిత్రాంగిమేడపైన వ్రాలెను. ఆపావురముకు వెళ్ళుచుండ మంత్రికుమారుడు రాజులేనిసమయములో పోవద్దని యెన్నివిధముల వారించినను వినక పావురమునిమిత్తము మేడకు వెళ్ళెను. అతనిజూచి సంతసించి తన మనోరథముందీర్ప ప్రార్థించెను. వివేకవంతుడయిన సారంగధరుడామెను నిరాకరించి తనగృహమునకుంబోయె. తనకోరిక విఫలమగుట కెంతయోచింతించి లేనిపోని నేరములుకల్పించి సారంగధరుని కాళ్ళను, చేతులను నరికించెను.

వ్యు. చిత్రాంగి=చిత్రములయిన అవయవములుకలది. భాస్కరుడు=ప్రకాశించువాడు. నా. అంక=సంఖ్యాసూచకము. ఆఢ్యుడు=ధనవంతుడు. సారంగధరుడు=చంద్రుడు, ఈశ్వరుడు. పదము=స్థానము, కరము=తొండము, పన్ను, కిరణము, పూజ. సారంగము=వానకోయిల, తుమ్మెద. వెడి. మదించినయేనుగు రూపదము. పాదము, పదము. వీరు (A n.) వివేకి=అవివేకి కుయుక్తులు. సూక్తులు. వ్యా. లింగబోధకములగు డు. ము. వు. వర్ణకములు ఏకవచనమునందే వచ్చును. వీనిలో మువర్ణమునకు మాముడిగాని పూర్ణబిందు పూర్వకబువర్ణకముగాని వికల్పముగా వచ్చును పదము. పదమ్ము. పదంబు. కరము. కరమ్ము. కరంబు సం॥వ్యా॥ 8 పె, 8 సూ. చేసెక్, చేయుధాతువు. భూతార్థకము. ప్రథమపురుషము. ఏకవచనము.

ఉ॥ అక్కరపాటువచ్చుసమయంబున జుట్టములొక్కరొక్కరిఁ
మక్కువనుద్ధరించుటలు మైత్రికిఁ జూడఁగయుక్తమేసుమీ
యొక్కటనీటలో మెరక నోడలు బండ్లను బండ్లనోడలుః
దక్కకవచ్చుచుండుట నిదానముగాదె తలంపభాస్కరా॥

అపేక్షచేత, కడుక్=మిక్కిలి, చేరగవత్తురు=సమీపమునకువత్తురు, సమస్తవాహినుల్, సమస్త=అనేకములయిన, వాహినుల్=నదులు, సాగరుక్=సముద్రమును, చేరకెల్లక్=చేరుటంతయు. రత్న...కాదె, రత్న=మణులకు, నిలయుండు=స్థానభూతుడు, అనికాదె=అనియేకదా.

నీతి. భాగ్యము యెక్కడవున్నదో అక్కడ జనులు విశేషముగానుందురు. వ్యు. శ్రీ=ఆశ్రయింపబడినది. యోగము=లేనివానిని సంపాదించుకొనుట. సాగరము=సగరపుత్రులచే త్రవ్వబడినది. వాహిని=ప్రవహించునది.• నా.నా. శ్రీ=లక్ష్మి సరస్వతి, కాంతి, కీర్తి. రత్నము=తనజాతిలో శ్రేష్ఠమయినది. రూ. తారు=(రూ) తాము, తమరు. రు. అ. ఛె. క. నిలయము. నిరయము=నరకము. దుర్గతి. వి... ప్ర. వి. వి. ప్ర. శ్రీ=సిరి. వ్యా...

ఉ॥ అంగన నమ్మరాదు తనయంకెకురాని మహాబలాఢ్యు వే
భంగుల మాయలొడ్డి చెఱుపందలపెట్టు, వివేకియైన సా
రంగధరుం బదంబులు కరంబులు గోయఁగఁజేసె దొల్లి చి
త్రాంగి యనేకముల్ నుడువరాని కుయుక్తులుపన్ని భాస్కరా॥

ప. అంగనక్, నమ్మరాదు, తన, అంకెకుక్, రాని, మహాబలాఢ్యుక్, వేభంగులక్, మాయలు, ఒడ్డి, చెరుపక్, తలపెట్టుక్, వివేకి, ఐన, సారంగధరుక్, పదంబులు, కరంబులు, కోయక్, కక్; చేసెక్, తొల్లి, చిత్రాంగి, అనేకముల్, నుడువరాని, కుయుక్తులు, పన్ని, భాస్కరా.

అ. భాస్కరా, అంగనక్=ఆడుదానిని, నమ్మరాదు=నమ్మకూడదు, తనయంకెకుక్=తనస్వాధీనమునకు, రాని=రానట్టి, మహా...ఢ్యుక్, మహాత్=గొప్పదియగు, బల=బలముతో, ఆఢ్యుక్=కూడుకొనినవానిని, వేభంగులక్=వేయువిధములచేత, మాయలు=మాయలను,ఒడ్డి=కల్పించి, చెఱుపక్=చెఱుచుటకు, తలపెట్టుక్=విచారించును, తొల్లి=పూర్వకాలమున వివేకియైన=జ్ఞానవంతుడైన, సారంగధరుక్=సారంగధరునిగూర్చి, చిత్రాంగి=చిత్రాంగియనుపేరుగల రాజాంగన, నుడువక్=చెప్పుటకు, రాని=వీలుపడని, కుయుక్తులు=కుచ్చితపునుపాయములను, అనేకముల్=అనేకములను, పన్ని=కల్పించి, పదంబులు=పాదములు, కరంబులు=హస్తములు, కోయగక్=కోయునట్లుల, చేసెక్=చేసినది.

పూర్వగాథ. రాజరాజనరేంద్రుడను రాజు రాజమహేంద్రవరము, రాజధానిగాగలవాడు. అతనికి రత్నాంగియను భార్యకలదు. ఆభార్యకు సారంగధరుడను పుత్రుడుకలడు. ఆకుమారుడు యౌవనవంతుడు అయినతోడనే పరిణయముచేయదలచి రాజకుమారితల చిత్రపటములు తెప్పించి వానిలో మిక్కిలి చక్కనిదియగు చిత్రాంగి చిత్తరువునుజూచి తానే మోహించి ఆమెను వివాహమాడెను. గాని చిత్రాంగి సారంగధరునిచూచినప్పుడెల్ల అతనిచక్కదనమును తలపోయుచు కలయచూచుచుండెను. ఒకదినమున సారంగధరునిపావురము చిత్రాంగిమేడపైన వ్రాలెను. ఆపావురముకు వెళ్ళుచుండ మంత్రికుమారుడు రాజులేనిసమయములో పోవద్దని యెన్నివిధముల వారించినను వినక పావురమునిమిత్తము మేడకువెళ్ళెను. అతనిజూచి సంతసించి తన మనోరథముదీర్ప ప్రార్థించెను. వివేకవంతుడయిన సారంగధరుడామెను నిరాకరించి తనగృహమునకుంబోయె. తనకోరిక విఫలమగుట కెంతయోచింతించి లేనిపోని నేరములుకల్పించి సారంగధరుని కాళ్ళను, చేతులను నరికించెను.

వ్యు. చిత్రాంగి=చిత్రములయిన అవయవములుకలది. భాస్కరుడు=ప్రకాశించువాడు. నా. అంక=సంఖ్యాసూచకము. ఆఢ్యుడు=ధనవంతుడు. సారంగధరుడు=చంద్రుడు, ఈశ్వరుడు. పదము=స్థానము, కరము=తొండము, పన్ను, కిరణము, పూజ. సారంగము=వానకోయిల, తుమ్మెద. జెడి. మదించినయేనుగు రూపసు. పాదము. పదమ్ము. వీరు (A n.) వివేకి=అవివేకి కుయుక్తులు. సూక్తులు. వ్యా. లింగబోధకములగు డు. ము. వు. వర్ణకములు ఏకవచనమునందే వచ్చును. వీనిలో మువర్ణముకు మాముడిగాని పూర్ణబిందు పూర్వకబువర్ణకముగాని, వికల్పముగా వచ్చును పదము. పదమ్ము. పదంబు. కరము. కరమ్ము. కరంబు సం॥వ్యా॥ 8 పె, 3 సూ. చేసెన్, చేయుధాతువు. భూతార్థకము. ప్రథమపురుషము. ఏకవచనము.

ఉ॥ అక్కరపాటువచ్చుసమయంబునఁ జుట్టములొక్కరొక్కరిన్
మక్కువనుద్ధరించుటలు మైత్రికిఁ జూడఁగయుక్తమేసుమీ
యొక్కటనీటిలో మెరక నోడలు బండ్లను బండ్లనోడలున్
దక్కకవచ్చుచుండుట నిదానముగాదె తలంపభాస్కరా॥

ప. అక్కరపాటు వచ్చుసమయంబునన్. చుట్టములు ఒక్కరు ఒక్కరిన్ మక్కువన్. ఉద్ధరించుటలు. మైత్రికిన్ చూడన్. కన్. యుక్తము. ఏ, సుమీ. ఒ

క్కటన్ నీటిలోన్. మెరకన్. ఒడలన్. బండ్లును, బండ్లన్, ఒడలును, ఒక్కొక, వచ్చుచుండుట, నిదానము, కాదు, ఏ, తలంపన్, భాస్కరా,

అ. భాస్కరా! అక్కఱపాటు=అవసరము, వచ్చు సమయంబునన్=వచ్చినట్టి కాలమున, చుట్టములు=బంధువులు, ఒక్కరొకరికిన్=ఒకరి కొకరు, మక్కువన్=అపేక్షచేత, ఉద్ధరించుటలు=తమఆపదలనుండి విముక్తులగుటలు, మైత్రికిన్=స్నేహమునకు, చూడగన్=చూడగా, యుక్తమేసుమీ=తగినదేసుమీ, ఒక్కొకటన్=ఒక సమయమందు నీటిలో=జలములోపల ఒడలన్=పడవలమీద బండ్లును=శకటములును మెరకన్=భూమిమీద, బండ్లన్=బండ్లమీద, ఒడలు=పడవలను, ఒక్కొక=నిలువక వచ్చుచుండుట=రావడము, తలంపన్=విచారించగా, నిదానము=ప్రత్యక్షము, కాదె?=కదా,

వ్యా. మైత్రి=మిత్రుని ధర్మము ॥నానా॥ మక్కువ=ప్రేమ-కోరిక-నిదానము=ఆదికారణము- యోచన- మెల్లపలుకు- రోగనిర్ణయము- రూ. చుట్టములు చుట్టలు- సుమీ- సుమా- చుమీ- తలంప- తలప. రూ.ఆ.అ.శబ్ద. నిదానము దానము=ధర్మముచేయుట- ఏనుగుమదము. వి. మెరక- పల్లము- వ్యాకరణము- చుట్టములు- కొన్ని శబ్దములకు బహువచనము పరమగునపుడు కడవర్ణములోపించును అను సూత్రముచే రూపసిద్ధా. సం.వ్యా॥ 13 సూ॥ 9. పె॥ చుట్టము- చుట్టములు- చుట్టలు తలంపన్ తుమున్నార్థకము- ద్రుతాంతము- ధాతువుకు ద్రుతసహిత అవర్ణము చేర్చుటవలన తుమున్నార్థము పుట్టును సంవ్యా 23 పె॥ 13 సూ.

చ॥ అడిగినయట్టియాచకుల యాశ లెఱుంగక లోభవర్తియై
కడపినధర్మదేవత యొకానొక యప్పుడు నీదు వాని క
య్యెడల నదెట్లు పాలుతమ కిచ్చునె యెచ్చటనైన వేగలన్
కుడువగ నీనిచో గెరలి గోవులు తన్నును గాక భాస్కరా॥

ప. అడిగిన, అట్టి, యాచకులు, ఆశలు, ఎఱుంగక, లోభవర్తి, ఐ, కడపినన్, ధర్మదేవత, ఒకానొకయప్పుడున్, ఈదు, వానికిన్, అయ్యెడలన్, అది ఎట్లు, పాలు, తమకు, ఇచ్చును, ఎ, ఎచ్చటన్, ఐనన్, వేగలన్, కుడువన్, కన్, ఈనిచోన్, కెరలి, గోవులు, తన్నును, కాక భాస్కరా.

అ. అడిగినయట్టి=అడిగినట్టి, యాచకుల=యాచకులయొక్క, ఆశలు= మనోరథములు ఎఱుంగక=గ్రహింపక, లోభవర్తియై=పిసినారిగుణము కలవాడై కడపినన్=పంపుసెడల, వానికి=ఆపిసినారిమనుష్యునకు, ఒకానొకయప్పుడు= వేరొకకాలమందు, ధర్మదేవత, ఈఁడు=ఇవ్వఁడు, అయ్యెడలన్=ఆసమయమందు అది ఎట్లు=అదియెలాగనగా, ఎచ్చటనైనన్=ఎక్కడనైనను వెగలన్=దూడలను, కుడువగ=నీరిచోఁకుడువనీయ్యని యెడ, గోవులు=ఆవులు, కెరలి=చెలరేగి, తన్నును గాక=తన్నును గాని, పాలు=క్షీరమును, తమకు, ఇచ్చునె=ఇచ్చునా

వ్యు. లోభవర్తి=లోభగుణముఁదుండువాఁడు. (నానా) గోవు=కన్ను, దిక్కు, నా. బాణము- భూమి- వాక్కు- ఆశ=దిక్కు.-పాలు=భాగము- తెల్లనగు రూ. యాచకుడు- యాచనకుఁడు- ఆశ- ఆస- ఈను- ఈయదు- ఇవ్వదు వి. పాలు- నీరు- వ్యా. ఎఱుగు- క్త్వదంతము- వ్యతిరేకము- ఎఱుగక- పాలు- నిత్యబహువచనాంతము- వానికిన్- సర్వనామము- ద్రుతాంతము- షష్ఠీవిభక్తి కడపినన్ దీనికికర్త మనుష్యుడు- తన్నును క్రియ- గోవులు- కర్తృపదము.

చ॥ అతిగుణహీనలోభికిఁ బదార్థముగల్గిన లేకయుండినన్
మితముగఁగాని కల్మిగలమీఁదటనైన భుజింపఁడింపుగా
సతమని నమ్మి దేహమును సంపద నేఱులునిండి పాఱినన్
గతుకఁగఁజూచు కుక్క తనకట్టడమీఱక యెందు భాస్కరా॥

ప. అతిగుణహీన లోభికిన్, పదార్థము, కల్గినన్, లేక, ఉండినన్, మితముగన్, (కాన్+ఇ) కాని, కల్మి, కలమీఁదటన్, ఐనన్, భుజింపఁడు, ఇంపుగాన్, సతము, అని, నమ్మిన్, దేహమును, సంపదన్, ఏఱులు, నిండి, పాఱినన్, కతుకన్, కన్, చూచున్, కుక్క, తనకట్టడిన్, మీఱక, ఎందు.

అ. అతి...భికిన్, అతి=మిక్కిలి, గుణ=సద్గుణములచే, హీన=హీనుఁడైన లోభికిన్=పిసినివానికి, పదార్థము=ద్రవ్యము, కల్గినన్=ఉన్నప్పుడును, లేక= లేకుండఁగ, ఉండినన్=ఉన్నప్పుడున్నూ మితముగాని=కొంచెముగాని, కల్మి=భాగ్యము, కలమీఁదటనైనన్=కలిగినపిమ్మటనైనను, ఇంపుగాన్=చక్కఁగా, భుజింపఁడు= అనుభవింపఁడు, సతమని=శాశ్వతమని, దేహమును=శరీరమును, సంపదన్=భాగ్యమును,

౧

నమ్మక్=నమ్మకమునుపొందును, ఏఱులు=నదులు, నిండి=పూర్ణములై, పాఱిన=ప్రవహించినసుఖక్కు, తనకట్టడక్=తనయేర్పాటును, మీఱక=అతిక్రమింపక, యెండుక్=ఎండిపోయినను, కలుకగక్=నాలుకతో కఱుకుటకు, మూచుక్=మూయుటకు.

వ్యు. దేహము=వహింపబడునది. వా. గుణము=ఐశ్వర్యము, త్యాగము, త్రాడు, సంధి, ఇంద్రియము, అప్రధానము, పదార్థము=శబ్దములయొక్క అభిధేయము వస్తువు. పదార్థము యేడువిధములయినవి. ద్రవ్యము, గుణము, కర్మము. సామాన్యము. విశేషము, సమవాయము, అభావము. రూ. కలిమి-కల్మి, ఏఱులు-ఏళ్లు,

ప్రవి- గుణము, గొనము, వ్యా॥ పదార్థము=విశేష్యము-అనుపూర్తు-కలుగుధా, కృ, కలిమి, మూమక్-క్రియ-కుక్కు-కర్త.

చ॥ అదనుదలంచికూర్మి ప్రజ నాదరమొప్ప విభుండు కోరినన్
గదిసి పదార్థమిత్తురటుకానక వేగమె కొట్టితెండనన్
మొదటికి మోసమౌ బొదుగు మూలముగోసిన పాలుగల్గునె
పిదికినగాక భూమిం బశుబృందము నెవ్వరికైన భాస్కరా॥

ప. అదను, తలంచి, కూర్మి, ప్రజక్, ఆదరము, ఒప్పక్, విభుండు, కోరినక్, కదిసి, పదార్థము, ఇత్తురు, అటు, కానక, వేగము, ఎ, కొట్టి, తెండు, అనక్, మొదటికిక్, మోసము, ఔక్, పొదుగుమూలముక్, కోసినక్, పాలు, కల్గును, ఎ, పిదికినక్, కాక, భూమిక్, పశుబృందముక్, ఎవ్వరికి, ఐనక్, భాస్కరా.

అ. అదను=సమయమును, తలంచి=యోజించి, కూర్మి=ప్రియమును కలుగజేసి, ప్రజక్=మనుష్యులను, ఆదరము=ప్రేమ, ఒప్పక్=ఒప్పునట్లు, విభుండు=ప్రభువు, కోరినక్=కోరినయడల, గదసి=దాపునవచ్చి, పదార్థము=ద్రవ్యము ఇత్తురు=ఇచ్చెదరు, అటుకానక=దానిని చూడక, వేగమె=త్వరగానే, కొట్టి=దెబ్బలు కొట్టి, తెండు=ధనమును తెచ్చిఇవ్వుడు, అనక్=అనగా, మొదటికిమోసమౌ=తీసరె చెడిపోవును, భూమిక్=భూమియందు, పశుబృందముక్= పశు= పశువులయొక్క, బృందముక్=సమూహమును పిదికినగాక=పితికినగాని, పొదుగుమూలముక్=పొదుగుయొక్క మొదటిని, కోసినక్=కోసినయెడల, పాలు=క్షీరము, ఎవ్వరికైనక్=ఎవ్వరికైనను, కల్గునె=కలుగునా,

గా. కూర్చి=ద్వితీయావిభక్తి ప్రత్యయము, ప్రజ=సంతతి- విభుఁడు=బ్రహ్మ-శివుఁడు-సర్వవ్యాపకుఁడు- (పదార్థము 6వ పద్యము మాఁడు- (పాలు 4 వ పద్యము మాఁడు) మూలము=చెట్టువేరు. రూ. అదను-పదను, ఎవ్వారికి-ఎవ్వరికి, ఏరికి, తలంచి-తలచి, కూర్చి-కూరిచి. వ్యా. పొదుగు మూలము. మిశ్రము

చ॥ అనఘునికైనఁ జేకుఱు ననర్హునిఁ గూడి చరించినంతలో,
మనమెరియంగ నప్పుడవమానము కీడు ధరిత్రియందు నే
యనువుననైనఁ దప్పవు యథార్థము తానది యెట్టులన్నచో
నినుమును గూర్చి యగ్ని నలయింపరె సమ్మెటపెట్లు భాస్కరా॥

ప. అనఘునికిన్, ఐనన్, చేకుఱున్, అనర్హునిన్, కూడి, చరించినంతలోన్, మనము, ఎరియంగన్, అప్పుడు, అవమానము, కీడు, ధరిత్రియందున్, ఏయనువునన్, ఐనన్, తప్పవు, యథార్థము, తాన్, అది- యెట్టులు- అన్నచో- ఇనుమును- కూర్చి- అగ్నిన్- అలయింపదు, ఎ- సమ్మెటపెట్లు- భాస్కరా.

అ. అనర్హునిన్=తగనిమనుష్యుని, కూడి=కలసి, చరించునంతలో=సంచరించునప్పుడు, మనము=మనస్సు, ఎరియంగన్=పరితపించునట్లు, అప్పుడు=ఆసమయమందు, అవమానము=మర్యాదచేయకపోవడము, కీడు=కష్టము, అనఘునికైనను=పాపరహితునకైనను, ధరిత్రియందు=భూమియందు, చేకుఱున్=కల్గును, ఏయనువుననైనన్=యేవుపాయముచేతనైనను, తప్పవు=తొలగిపోవు, యథార్థము=నిజము, తాన్=తాను అదియెట్టులన్నచోన్=అదియేలాగనగా, ఇనుమునుగూర్చి=ఇనుమునుగురించి, సమ్మెటపెట్లు=పెద్దసుత్తెదెబ్బ, అగ్నిన్=అగ్నిహోత్రుని, అలయింపదే=బాధింపదా.

వ్యు. ధరిత్రి=సర్వమును ధరించునది, అగ్ని=పైకిపోవునది. నా. ఎరియు=కాలు, అనువు=అనుకూలము, అగ్ని=చిత్రమూలము. రూ. దరిత్రి-ధాత్రీ-ధరా- మనము—మనస్సు. ప్రవి. అగ్ని (చెవి) అగ్గి వ్యా॥ తాను-సర్వనామములపునరుక్తినివారించుటకై ఉపయోగించునది. దీనికి బహువచనము. తమ్ము- తము- తారు- తప్పవు- క్రియ- తప్పు ధా- వ్యతి- ప్ర॥ బ॥

చ॥ అలఘుగుణప్రసిద్ధుఁడగు నట్టిఘనుం డొకఁడిష్టుఁడై తనుఁ
వలచియొకించుకేమిడినవానికి మిక్కిలి మేలుచేయుఁగా

తెలిసి కుచేలుఁ డొక్క కొణిదెం డటుకుల్ తనకిచ్చినన్ మహా
ఫలదుఁడు కృష్ణుఁ డత్యధిక భాగ్యము లాతనికీఁడె భాస్కరా॥

ప. అలఘుగుణప్రసిద్ధుఁడు, అగునట్టి, ఘనుండు, ఒకఁడు, ఇష్టుఁడు, ఐతనున్, వలచి, ఒకించుక, ఇమిడినన్, వానికిన్, మిక్కిల్లి, మేలు, చేయున్, కా, తెలిసి, కుచేలుఁడు, ఒక్క కొణిదెండు, అటుకుల్, తనకు, ఇచ్చినన్, మహాఫలదుఁడు, కృష్ణుఁడు, అత్యధిక భాగ్యములు, అతనికిన్, ఈఁడె, భాస్కరా.

అ. భాస్కరా! అల...డు, అలఘు=గొప్పదియగు, గుణ=గుణములచేత, ప్రసిద్ధుఁడు=ప్రఖ్యాతి చెందినవాఁడు. అగునట్టి=అయినట్టి, ఘనుండు=గొప్పవాఁడు. ఒకఁడు=ఒక్కఁడు, ఇష్టుఁడై=ఇష్టముకలవాఁడై, తనున్=తనను, వలచి=కోరి. ఒకించుక=కొలఁది. ఇమిడినన్=ఇమియిచ్చినప్పటికి. వానికిన్=ఆయిచ్చినవానికి. మిక్కిలి=అధికముగా, మేలు=ఉపకారమును. చేయుఁగా=చేయునుగదా? తెలిసి=తెలిసికొని, కుచేలుఁడు=(సుధాముడను మరియొక పేరుగల) కుచేలుఁడను వాఁడు, ఒక్క కొణిదెండు=ఒకచేరెడు, అటుకుల్=అటుకులను. తనకున్=తనకు, ఇచ్చినన్=ఈయఁగా, మహా...డు, మహాత్=గొప్పదియగు, ఫలదుఁడు=ఫలమునిచ్చునట్టి, కృష్ణుఁడు, అత్యధిక భాగ్యములు, మిక్కిలి ఎక్కువ ఐశ్వర్యములు. అతనికిన్=ఆకుచేలునికి. ఈఁడె=ఈయఁడా

వ్యు. కుచేలుఁడు=చినిగినవస్త్రములుగలవాఁడు, కృష్ణుఁడు=దైత్యులను కర్షణము చేయువాఁడు. కృష్ణవర్ణము గలవాఁడు, 'నానా' కుచేలుఁడు=చినిగినవస్త్రములు కలవాఁడు, కృష్ణుఁడు, అర్జునుఁడు, వ్యాసుఁడు, కొడిదిలి=పుడిసెడు, భాగ్యము=అదృష్టము, సుకృతము. రూ. కొణిదిలి-కొణిదిరి. వి. భాగ్యము, దరిద్రము, కీడు, మేలు. ప్రవి. ఘనుఁడు-గనుఁడు. వ్యా. మహాఫలదుఁడు-కర్మధారయ సమాసము. సంఖ్యాపూర్వముగాని-విశేషణవిశేష్యముల సమాసము. కర్మధారయనామకరగు స॥వ్యా॥ 41 పుట 8 సూత్రము. తెలిసి-తెలియు-ధా. క్త్వా. కళ-ధాతువును ఇకారముచేర్చుట వలన క్త్వార్థకముపుట్టెను. స॥ వ్యా 23 పుట 13 సూత్రము.

పురాణగాథ. కుచేలుఁడొక బ్రాహ్మణుఁడు- కుచేలుఁడున్ను బలరామకృష్ణులు కలసి కాశీపట్టణములో సాందీపునియొద్ద చదువుకొనిరి. తరువాత కుచేలునికి యిరువదియేడుగురు పుత్రులుపుట్టగా వీరిని భరించలేక తన పూర్వపు స్నేహితుఁడైన కృష్ణుని యొద్దకు వెళ్లినయెడ యేమి యైన సహాయముచేయుననితలచి కొంచెము అటుకులు మూ

టకట్టుకొని కృష్ణునియొద్దకు వెళ్ళగా బాల్యమిత్రుడు తెచ్చిన అటుకులు తానుతిని అతని కి అనేకభాగ్యములిచ్చెను.

చ॥ అవనివిభుండు నేరుపరియై చరియించిన గొల్చువారలె
ట్లవగుణులైన నేమిపనులన్నియుఁ జేకురు వారిచేతనే
ప్రవిమలనీతిశాలియగు రాముని కార్యము మర్కటంబులే
తవిలి యొనర్పవె జలధిదాటి సురారుల ద్రుంచి భాస్కరా॥

ప. అవనివిభుఁడు, నేరుపరి, ఐ, చరియించినన్, కొల్చువారలు, ఎట్లు, అవగుణులు, ఐనన్, ఏమి, పనులు, అన్నియున్, చేకురున్, వారిచేతన్, ఎ, ప్రవిమల నీతిశాలి, అగు, రాముని కార్యము, మర్కటంబులు, ఎ, తవిలి, ఒనర్పవు, ఎ, జలధిన్, దాటి, సురారులన్, త్రుంచి, భాస్కరా.

అ. అవనివిభుండు, అవని=భూమికి, విభుండు=భర్తయగురాజు, నేరుపరి ఐ=తెలివిగలవాఁడై, చరియించినన్=ప్రవర్తించినయడల, కొల్చువారలు=సేవించువారలు, ఎట్లు=ఏప్రకారముగా, అవగుణులు=దుర్బుద్ధిగలవారు, అయిననేమి= అయినను, పనులన్నియున్=కార్యములన్నియు, వారిచేతనే=ఆ అవగుణులచేతనే, చేకురున్=నెరవేరును, ప్రవిమలనీతిశాలి, ప్రవిమల=మిక్కిలి నిర్మలముయిన, నీతి= రాజనీతిచే, శాలి=కూడుకొనినవాఁడు, అగు=అయినట్టి, రాముని=శ్రీరామమూర్తి యొక్క, కార్యము=పనిని, మర్కటంబులే=కోతులే, తవిలి=ప్రయత్నముచేసి జలధిన్=సముద్రమును, దాటి, సురారులన్, సుర=దేవతలకు, అరులన్=శత్రువు లయిన రాక్షసులను, త్రుంచి=చంపి, ఒనర్పవె=చేయలేదా.

వ్యు. అవని=రాజులచే రక్షింపబడునది, రాముడు=యోగీశ్వరులహృదయములలో రమించువాఁడు, మర్కటకము=ఇరుకు కొమ్మలలో చచ్చునది. జలధి=నీటికి స్థానమయినది, సురలు=ఐశ్వర్యవంతులు. నానా. విభుడు=(6 వ పద్యమును చూడుడు, మర్కటము=సాలెపురుగు. రూ. నేరుపరి—నేర్పరి, మర్కటము— మర్కటకము, తవిలి=తగిలి. రూ.అ.బె.శ. మర్కటము, మర్కట=తీగకానుగచెట్టు, దూలగొండి. వ్యా. విభుండు—ఇకారాంత వ్యతిరిక్తములగు మహద్వాచకములకు బిందుపూర్వక డు వర్ణకము వచ్చును, సురారులు షష్ఠీ తత్పురుషము,

ఉ॥ ఆదరమింతలేక నరుఁడాత్మబలోన్నతి మంచివారికిన్
భేదముచేయుటం దనదుపేర్మికి కీడగు మూలమెట్లమ
ర్యాద హిరణ్యపూర్వకశిపన్ దనుజుండు గుణాఢ్యుఁడైన ప్ర
హ్లాదునకెగ్గుచేసి ప్రళయంబును బొందఁడె మున్ను భాస్కరా॥

ప. ఆదరము, ఇంతలేక, నరుఁడు, ఆత్మబలోన్నతిన్, మంచివారికిన్, భేదము, చేయుటన్, తనదుపేర్మికిన్, కీడు, అగు, మూలము, ఎట్లు, అమర్యాదన్, హిరణ్యపూర్వకశిపు, అన్, దనుజుండు, గుణాఢ్యుఁడు, ఐన, ప్రహ్లాదునకు, ఎగ్గు, చేసి, ప్రళయంబును, పొందఁడు, ఎ, మున్ను, భాస్కరా.

అ. భాస్కరా! ఆదరము=ప్రేమ, ఇంతలేక=కొంచెమునులేక, నరుఁడు=మనుష్యుఁడు, ఆత్మబలోన్నతిన్, ఆత్మ=తనయొక్క, బల=బలముయొక్క, ఉన్నతిన్=అధికముచేత, మంచివారికిన్=యోగ్యులగువారికి, భేదము=కష్టము, చేయుటన్=చేయుటచేత, తనదుపేర్మికిన్=తనయొక్క అభివృద్ధికి, కీడు=హాని, అగున్=అవును, మూలము=కారణము, ఎట్లు=ఎలాగనఁగా, అమర్యాదన్=మర్యాద లేకపోవుటచేత, హిరణ్యపూర్వకశిపన్=హిరణ్యశబ్దము పూర్వమందుఁగల కశిపుశబ్దవాచ్యుఁడను, దనుజుండు=రాక్షసుఁడు (హిరణ్యకశిపుఁడనుట) గుణాఢ్యుఁడైన, గుణ=సద్గుణములతో, ఆఢ్యుఁడైన=ఒప్పుచున్నట్టి, ప్రహ్లాదునకున్=తనపుత్రుఁడైన ప్రహ్లాదునకు, ఎగ్గు=కీడు, చేసి, ప్రళయంబును=నాశమును, మున్ను=పూర్వకాలమున పొందఁడే=పొందలేదా. (పొందినాఁడనుట).

వ్యు. నరుఁడు—అన్నియు తనవశము చేసుకొనువాఁడు. నా. ఆత్మ, మనస్సు, బుద్ధి, జీవుఁడు, పేరిమి—గౌరవము, మూలము=ముల్లంగిచెట్టు, వేరు. రూ. మూలము=మూలకము, భేదము—భేదనము, పేరిమి.=పేర్మి

పురాణగాథ. అదితి కశ్యపులకు హిరణ్యకశిపుఁడను కుమారుఁడు కలఁడు. పరమ దుర్మార్గుఁడు. విష్ణుమూర్తికి విరోధి ఇతనికి ప్రహ్లాదుఁడను కొమారుఁడు కలిగెను. అతఁడు రాత్రింబవళ్లు భగవంతునే ధ్యానించుచుండువాఁడు. తన శత్రువగు విష్ణుని తలఁచవద్దని తండ్రియగు హిరణ్యకశిపుఁడు అనేక పరియాయములు చెప్పెను. పిల్లవాఁడు విననందున యెన్నెన్నియో మారణోపాయములు చేయించెను. అవియు వ్యర్థములయ్యె. ఒకనాఁడు విష్ణుమూర్తిని ధ్యానించుచుండ యెక్కడ విష్ణుమూర్తి యున్నాఁడురా. ఇ

క్రుడజూపించమనగా విష్ణుమూర్తి నరసింహావతారముతో (స్తంభములో) లేక ద్వారములో బుట్టి హిరణ్యకశిపుని కడతేర్చెను.

ఉ॥ ఆరయ నెంత నేరుపరియై చరియించినవాని దాపునన్
గారవ మొప్పఁగూర్చు నుపకారిమనుష్యుడు లేక మేలు చే
కూరదదెట్లు హత్తుగడగూడును చూడఁబదారువన్నె బం
గారములోననైన వెలిగారము కూడకయున్న భాస్కరా॥

ప. ఆరయన్, ఎంత, నేరుపరి, ఐ, చరియించినన్, వానిదాపునన్, గారవము, ఒప్పన్, కూర్చున్, ఉపకారి, మనుష్యుడు, లేక, మేలు, చేకూరదు, అది, ఎట్లు, హత్తు, గడగూడును, ఎ, చూడన్, పదారువన్నె బంగారములోనన్, ఐనన్, వెలిగారము, కూడక, ఉన్నన్, భాస్కరా.

అ. ఆరయన్=విచారించగా, ఎంత నేరుపరి=యెంత తెలివిగలవాడు, అయి చరియించినన్=అయి సంచరించుచున్నను, వానిదాపునన్=అతనియొద్ద, గారవము=గొప్పతనము, ఒప్పన్=ఒప్పునట్లు, కూర్చున్=కూర్చునట్టి, ఉపకారి=ఉపకారబుద్ధిగల, మనుష్యుడు, లేక=లేనిచో, మేలు, చేకూరదు=సంభవించదు, అది ఎట్లు=అదియేలాగనగా, చూడన్=చూడగా, పదారువన్నె బంగారములోననైనన్=మేలిమిబంగారులోనైనను, వెలిగారము=వెలిగారమను పేర యొకయుప్పు, కూడకయున్నన్=కూడనియెడల, హత్తుగడగూడునె=అతుకునా?

వ్యు. మనుష్యుడు—మనువువలన పుట్టినవాడు. నానా. హత్తు—(దే) కలుగు, పొందు, వన్నె...మేలిమిబంగారు, అలంకారము, కాంతి ప్రసిద్ధి. రూ. హత్తు=అతుకు. వన్నె...వన్నియ. బంగారము—బంగారు. వి. ఉపకారి- అపకారి, మేలు-కీడు. ప్రవి. మనుష్యుడు-మానిసి, విప్ర. వన్నె. [ఎ] వర్ణము.

వ్యా. నేరుపరి, [దేశ్యము] లేదు-క్రి, లేక కూడక క్రి గంతము, అవ్యయము కూడు ధాతువు, వ్యతిరేకము-బాహుళ్యార్థకము, కూడి అని యుండును.

ఉ॥ ఈక్షితి నర్థకాంక్ష మది నెప్పుడుపాయక లోకులెల్ల సం
రక్షకుడైన సత్ప్రభుని రాకల గోరుదు రెందుచంద్రికా

పేక్షఁజెలంగి చంద్రుఁడుదయించు విధంబునకై చకోరపుం
బక్షులు చూడవే యెదురపారముదంబును బూని భాస్కరా॥

ప. ఈ, క్షితిన్, అర్థకాంక్షన్, మదిన్, ఎప్పుడు, పాయక, లోకులు, ఎల్ల, సంరక్షకుడు, ఐన, సత్ప్రభుని, రాకలన్, కోరుదురు, ఎందు, చంద్రికాపేక్షన్, చెలంగి, చంద్రుడు, ఉదయించువిధంబునకున్, ఐ, చకోరపుంబక్షులు, చూడవు, ఏ, ఎదురు, అపారముదంబును, పూని, భాస్కరా.

అ. భాస్కరా, ఈక్షితిన్=యీభూమియందు, అర్థకాంక్షన్, అర్థ=ధనముయొక్క, కాంక్షన్=కోరికను, మదిన్=మనస్సునందు, ఎప్పుడు=ఎప్పటికి, పాయక=వదిలిపెట్టక, ఎల్లలోకులు=సమస్తజనులు, సంరక్షుడైన=రక్షించువాడైన, సత్ప్రి...లన్, సత్ప్రభుని=మంచిప్రభువుయొక్క, రాకలన్=వచ్చుటలును, ఎందున్=ఏసమయమునందైనను, కోరుదురు=అపేక్షించెదరు, చంద్రికాపేక్షన్, చంద్రికా=వెన్నెలయొక్క, అపేక్షన్=కోరికచేత, చెలంగి=సంతోషించి, చకోరపుంబక్షులు=వెన్నెలపులుగులు, చంద్రుడు=చందురుడు, ఉదయించువిధంబునకై=ఉదయముని మిత్తము, అపారముదంబును, అపార=అంతులేని, ముదంబును=సంతోషమును, పూని=పొంది, ఎదురుచూడవె=నిరీక్షించవా.

వ్యు. క్షితి=దీనియందు అందరునివసించెదరు, చంద్రుడు=సంతోషింపచేయువాడు, చంద్రికా=చంద్రునితోకూడినది. నానా. క్షితి=ఉనికి, చిటికవేయునంతకాలము, నాశము, అర్థము=ప్రయోజనము, ప్రభువు=సమర్థుడు, విష్ణువు, రాక=సంపూర్ణచంద్రకళలతోకూడిన పూర్ణిమ, ఒకనది, సముద్రాదరది, చంద్రికా=కుసుమపువ్వు. రూ. చంద్రుడు - చందురుడు. చకోరపుంబక్షులు - చకోరపుప్పక్షులు. పూని - పూనిచి - పూన్చి. విప్ర. (మది (వ్చ) మతి) వ్యాకరణము పాయుధా॥ కృ॥ పాయక, చకోరపుంబక్షులు- పు. ంపు. వర్ణములకు పరుషసరళములు పరములగునపుడు ద్రుతము అంతాగమముగావచ్చును. అప్పుడు ద్రుతప్రకృతికములకువలె స్వత్వముతక్క తక్కినరూపములువచ్చును. అను సూత్రముచే రెండురూపములు చకోరపుంబక్షులు - చకోరపుప్పక్షులు సం॥ వ్యా॥ 45 పుట. 20 సూ॥ వచ్చుధా॥ కృదంతము. కరా.

ఉ॥ ఈజగమందుఁదా మనుజుఁడెంత మహాత్మకుఁడైన దైవమా
తేజముతప్పఁజూచు నెడఁద్రిమ్మరి కోల్పడు నెట్లన న్మహా
రాజకుమారుఁడైన రఘురాముఁడు గాల్నడఁ గాయలాకులున్
భోజనమై తగన్వనికిఁబోయిచరింపఁడె మున్ను భాస్కరా॥

ప. ఈ. జగమందు, తాన్, మనుజుఁడు, ఎంత, మహాత్మకుఁడు, ఐనన్, దైవము, ఆ తేజము, తప్పన్, చూచున్, ఎడన్, తెమ్మరి, కోల్పడున్, ఎట్లనన్, మహారాజకుమారుఁడు, ఐన, రఘురాముఁడు, కాల్నడన్. కాయలాకులున్, భోజనము, ఐ, తగన్, వనికిన్, పోయి, చరింపఁడు, ఎ, మున్ను, భాస్క.రా.

అ. ఈజగమందు=యీలోకమందు, మనుజుఁడు=మనుష్యుఁడు, తాన్=తాను, ఎంత, మహాత్మకుఁడైనన్=ఎంతగొప్పతనముగలవాఁడైనను, దైవము=దేవుఁడు, ఆ తేజము=ఆప్రభావమును, తప్పన్=తప్పునట్లు, చూచునెడన్=చూచుసమయమున, త్రిమ్మరి=తిరిగినవాఁడై, కోల్పడున్=అంతయును పోగొట్టుకొనును, ఎట్లు+అనన్=ఏలననగా, మహా...డైన, మహారాజు=చక్రవర్తియొక్క కుమారుఁడైన=పుత్రుఁడైన, రఘురాముఁడు=శ్రీరాముఁడు, కాయలాకులున్=పండ్లు, పర్ణములు, భోజనమై=భుజింపతగినపదార్థమై, గాల్నడన్=కాలినడకతో, తగన్=తగునట్లు, మున్ను=పూర్వము, వనికిన్=అరణ్యమునకు, పోయి=వెళ్లి, చరింపఁడే=సంచరింపలేదా.

వ్యు. మనుజుఁడు=మనువువలన పుట్టినవాఁడు. వా. కుమార=కుమారస్వామి, రాముఁడు=పరశురాముఁడు, బలరాముఁడు, వని=వానప్రస్థుఁడు. రూ. జగము-జగత్తు. నడ-నడక, తాన్-తాను. రూ.అ.బె.శ. కుమారుఁడు, మారుఁడు=మన్మథుఁడు, ప్ర.వి. కుమారుఁడు=కొడుకు. వ్యా. మహాత్మకుఁడు. కర్మధారయ సమాసము(సూత్రము చెప్పబడినది) కాయలాకులు ద్వంద్వసమాసము ఉభయపదముల అర్థముప్రధానముగాగలది ద్వంద్వసమాసము. ఆచ్ఛికము. సం-వ్యా-42-పు--11సూ. చరింపఁడు. ఏకవచనము. వ్యతిరేక ప్రశ్నార్థకము. ఇందుకు కర్త రాముఁడు. మహారాజకుమారుఁడు-షష్ఠీతత్పురుషము.

పురాణము. దశరథుని కుమారుఁడగు శ్రీరామమూర్తి తండ్రియొక్క ఆజ్ఞచేత పట్టణమునువదిలినవాఁడై నారబట్టలు కట్టుకొని అరణ్యమునకు వెళ్లి కాయలాకులుతినుచు

పదునాలుగు సంవత్సరము లరణ్యవాసముచేసెను. అనిన రామాయణకథను యీపద్య విషయమును జ్ఞాపకము తెచ్చుకొనతగినది.

చ॥ ఉరుకరుణాయుతుండు సమయోచితమాత్మఁదలంచి యుగ్రవా
క్పరుషతఁజూపినన్ ఫలముగల్గుట తథ్యముకాదె యంబుదం
బురిమినయంతనె కురియకుండునె వర్షము లోకరక్షణ
స్థిరతర పౌరుషంబున నశేషజనంబు లెరుంగ భాస్కరా॥

ప. ఉరుకరుణాయుతుండు, సమయోచితము, ఆత్మన్, తలంచి, ఉగ్రవాక్పరుషతన్, చూపినన్, ఫలము, కల్గుట, తథ్యము, కాదు, ఎ, అంబుదంబు, ఉరిమిన, అంతన్, ఎ, కురియక, ఉండున్, ఎ, వర్షము, లోకరక్షణ స్థిరతరపౌరుషంబునన్, అశేషజనంబులు, ఎఱుంగ, భాస్కరా.

అ. భాస్కరా! ఉరుకరుణాయుతుండు, ఉరు=గొప్పదియగు, కరుణాయుతుండు=దయతోకూడినవాఁడు, సమయోచితము, సమయ=కాలమునకు, ఉచితము=తగినదానిని, ఆత్మన్=మనస్సునందు, తలంచి=విచారించి, ఉగ్రవాక్పరుషతన్, ఉగ్ర=భయంకరమైన, వాక్=వచనములయొక్క, పరుషతన్=కాఠిన్యమును, చూపినన్=చూపినను. ఫలము=లాభము, కల్గుట=సంభవించడము, తథ్యముకాదె=నిజమేకదా? అంబుదము=మేఘము ఉరిమినయంతనె=ఉరిమినంతమాత్రముననె. లోక...బునన్ లోక=జనులయొక్క, రక్షణ=రక్షణమునందు, స్థిరతర=మిక్కిలి స్థిరతరమయిన, పౌరుషంబునన్=పౌరుషముచేత, వర్షము=వానను, అశేషజనంబులు, అశేష=సమస్తమైన, జనంబులు=జనులు, ఎరుంగన్=దెలుసుకొనునట్లు, కురియకుండునె=కురిపించకుండునా.

వ్యు. అంబుదము-నీటినిచ్చునది, పౌరుషము=పురుషునిపని. నా. కరుణా-ఒకచెరువు, ఒకరసము. ఆత్మ (10) పద్యముచూడుఁడు. ఫలము-పండు. వర్షము-సంవత్సరము, జంబూద్వీపము, భారతాది వర్షములు. భారతము-జంబుకము-ఇలావృతము. మొదలయినవి. వ్యా. అంబుదము-ద్వితీయా తత్పురుషము. కురియు ధా (కృ) కురియక కరుణాయుతుండు. తృతీయా తత్పురుషము. సాంస్కృతికము.

చ॥ ఉరుగుణవంతుఁడొడ్లు దనకొండపకారము సేయునప్పుడుం
బరహితమేయొనర్చు నొకపట్టుననైనను గీడుఁజేయగా

నెఱుఁగడు నిక్కమేకద యదెట్లనఁ గవ్వముబట్టి యొంతయుఁ
దరువగఁజొచ్చినం బెరుగు తాలిమనీయదె? వెన్న భాస్కరా!

ప. ఉరుగుణవంతుఁడు, ఒళ్లు, తనకు, ఒండు, అపకారము, చేయునప్పుడున్, పరహితము, ఎ, ఒనచున్, ఒకపట్టునన్, ఐనన్, కీడున్, చేయన్, కాన్, ఎఱుగఁడు, నిక్కము, ఎ, కద, అది, ఎట్లు, అనన్, కవ్వమున్, పట్టి, యొంతయున్, ఎంతయున్, తరువన్, కన్, చొచ్చినన్, పెరుగు, తాలిమిన్, ఈయదె, వెన్నన్.

అ. భాస్కరా! ఉరుగుణవంతుఁడు = గొప్పగుణములుఁగలవాఁడు, ఒళ్లు = ఇతరులు, తనకున్ = తనకు, ఒండు = ఒక, అపకారము = చెడ్డపనిని, చేయునప్పుడున్ = చేసినకాలమందైనను, పరహితమె, పర = ఇతరులకు, హితమె = ఉపకారమునె, ఒనచున్ = చేయును, ఒకపట్టునన్ ఐనన్ = ఒకసమయమందైనను, కీడు = కష్టమును, చేయన్ = చేయుటకు, ఎఱుగఁడు = విచారింపఁడు, నిక్కమేకద = నిజమేగదా, అది + ఎట్లు + అనన్ = అదియేలాగనగా, కవ్వమున్ = కవ్వమును, పట్టి = పట్టుకొని, యొంతయున్ = మిక్కిలి, తరువగన్ = మధించుటకు, చొచ్చినన్ = ప్రారంభించినను, పెరుగు, తాలిమిన్ = ఓర్పుతో, వెన్నన్ = వెన్నను, ఈయదె? = ఇవ్వదా.

నా. పరులు = శత్రువులు, తాలిమి = ధైర్యము, (రూ) ఒరులు = ఒళ్లు. వ్యా. ఉరుగుణవంతుఁడు = బహువ్రీహిసమాసము. అన్యపదార్థము ప్రధానముగాకలది బహువ్రీహిసం(గ్ర॥ వ్యా॥ 42 పేజి, 12 సూ. ఎఱుఁగఁడు. ఎఱుగుధా॥ క్రియ. వ్య. ప్ర. ఎ. కర్తృపదము, ఉరుగుణవంతుఁడు.

చ॥ ఉరుబలశాలినంచుఁ దనునొల్లని యన్యపతివ్రతాంగనా
సురతము గోరెనేని కడసుమ్మదిభూతికి ప్రాణహానియౌ
శిరములుగూల రాఘవునిచే దశకంఠుఁడు ద్రుంగిపోవడే?
యెఱుగక సీతకాసపడి యిష్టులభృత్యులకూడి భాస్కరా!

ప. ఉరుబలశాలిన్, అంచున్, తనున్, ఒల్లని, అన్యపతివ్రతాంగనాసురతము, కోరన్, ఎని, కడ, సుమ్ము, అది, భూతికిన్, ప్రాణహాని, ఔన్, శిరములు, కూలన్, రాఘవునిచేన్, దశకంఠుఁడు, త్రుంగిపోవఁడు, ఎ, ఎఱుగక, సీతకు, ఆసపడి, ఇష్టులన్, భృత్యులన్, కూడి, భాస్కరా.

అ. ఊరు బలశాలిన్, ఊరు=గొప్పదియగు, బల=బలముతో, శాలిన్=కూడినవాడను, అంచున్=అని, తనున్=తనను, ఒల్లని=ఇష్టపడని, అన్య...మున్, అన్య=ఇతరునియొక్క, పతివ్రతాంగనా=పతివ్రతా స్త్రీయొక్క, సురతమున్=సంభోగమును, కోరనేని + కోరినయడల, అది=అకోరదము, భూతికిన్=ఐశ్వర్యములకు, కడసుమ్ము=చివరసుమీ, ప్రాణహాని=ప్రాణమునకు కష్టమున్న, ఔన్=ఔను, రాఘవునిచే=శ్రీరామమూర్తి చే, శిరములు=తలలు, కూలన్=తెగిపడగా, దశకంఠుడు=రావణాసురుడు, ఎరుగక=తెలిసికోక, సీతకున్=సీతాదేవికి, ఆసపడి=కోరి, 'ఇష్టులన్ హితులను, భృత్యులన్=సేవకులను, కూడి=కూడుకొని, త్రుంగిపోవడె=చచ్చిపోలేదా?

వ్యు. పతివ్రతా=పతియందు నియమముగలది, రాఘవుడు=రఘుకులమందు పుట్టినవాడు, దశకంఠుడు=పదికంఠములు కలవాడు, భూతి=విశేషము కలుగునది. నా. భూతి=భస్మ, ఏనుగు శృంగారము, సీతా=నాగటిచాలు. రూ. శిరస్సు-శిరము. ప్రవి. భూతి-(వి)బూది-వి-ప్ర-ఆస-ప్ర-ఆశ. వ్యా. సాంతకములగు హలంతశబ్దములకడ హల్లు వైకల్పికముగా లోపించి రెండు రూపములేర్పడును. సం॥ వ్యా. 8 పుట 6 సూ. శిరస్సు-శిరము, దశకంఠుడు బహువ్రీహిసమాసము. సూత్రము వెనుకపద్యములో చూడుము. నీతి, తనవుదము చేత పతివ్రతను అభిలషింపగూడదు

ఉ. ఊరకవచ్చుఁ బాటుపడకుండిననైన ఫలంబదృష్ట మే
పారగ గల్గువానికిఁ బ్రయాసము నొందిన దేవదానవుల్
వారలటుండగా నడుమవచ్చిన శౌరికిగల్గెగాదె శృం
గారపుఁబ్రోవులక్ష్మియును కౌస్తుభ రత్నము రెండుభాస్కరా॥

ప. ఊరక, వచ్చున్, పాటు, పడక, ఉండినన్, ఐనన్, ఫలంబు, అదృష్టము, ఏపారగన్, కల్గువానికిన్, ప్రయాసమున్, ఒందిన, దేవదానవుల్, వారలు, అటుండగన్, కాన్, నడుమవచ్చిన, శౌరికిన్, కల్గెన్, కాదు, ఎ, శృంగారపుప్రోవు, లక్ష్మి, యు, ను, కౌస్తుభరత్నము, రెండు, భాస్కరా.

అ. పాటు=ప్రయాసము, పడకుండినన్=పడకపోయినను, అదృష్టము=భాగ్యము, ఏపారగన్=అతిశయించునట్లు, కల్గువానికిన్=కలపురుషునికి, ఫలంబు=లాభము, ఊరకవచ్చున్=కష్టము లేకుండగవచ్చును, ప్రయాసమున్=కష్టమును, ఒందిన=

పొందినట్టి, దేవదానవుల్ = దేవతలు రాక్షసులు, వారలు = అసురాసురులు, అటుండఁగ = అటుల నుండఁగా, నడుమవచ్చిన = మధ్యవచ్చినట్టి, శౌరికిన్ = కృష్ణునికి, శృంగారపు ప్రోవు = అందములకుప్పయగు, లక్ష్మియును = లక్ష్మీదేవియును, కౌస్తుభరత్నము = కౌస్తుభమణి, రెండు, కల్గెగాదె = దొరికెనుగదా.

వ్యు. దేవతలు-క్రీడించువారు, దానవులు-దనువు అనెడి స్త్రీవలన పుట్టినవారు, శౌరి-శూరవంశమందు పుట్టినవాఁడు, లక్ష్మి-సర్వమును చూచునది, కౌస్తుభము-సముద్రమందు పుట్టినది, నా. ఫలము-జాజికాయ, ప్రత్తికాయ, నాగటికర్ర, ఆకృష్టము-అగ్నిజ్వాలాదులయందు బుట్టెడికీడు. ప్రవి. శృంగారము (వి) శింగారము, లక్ష్మి-లచ్చి. వ్యా. దేవదానవుల్-ద్వంద్వసమాసము, సూత్రము చెప్పబడినది 13 పద్యము. శృంగారపుప్రోవు-12 పద్యముచూడుఁడు.

ప్ర. పూర్వము దేవతలు దానవులు సముద్రమును మథించగా అమృతము పుట్టినది. అమృతము పుట్టకముందు లక్ష్మి మొదలయిన శ్రేష్ఠవస్తువు లందు పుట్టినవి. వానిలో లక్ష్మిని-కౌస్తుభమణిని-కృష్ణుడు-తీసుకొనెను. 19 పద్యము చూడఁదగు.

ఉ. ఊరక సజ్జనుండొదిగియుండిననైన దురాత్మకుండు ని
ష్కారణ మోర్వలేక యపకారము చేయుట వాని విద్యగా
చీరెలు నూరుటంకములు చేసెడివైనను బెట్టెనుండగా
జేరిచి నింగిపో గొరుకు చిమ్మట కేమి ఫలంబు భాస్కరా.

ప. ఊరక, సజ్జనుండు, ఒదిగి, ఉండినన్, ఐనన్, దురాత్మకుండు, నిష్కారణము, ఓర్వలేక, అపకారము, చేయుట, వానివిద్య, కా, చీరలు, నూరుటంకములు చేసెడివి, ఐనను, పెట్టెన్, ఉండఁగా, చేరి, చినిఁగి, పో, కొరుకు చిమ్మటకు, ఏమి, ఫలంబు, భాస్కరా.

తా. భాస్కరా! సజ్జనుండు = సత్పురుషుఁడు, ఊరక = యేమియు తెలియక, ఒదిగి = వంగి, ఉండినన్ ఐనన్ = ఉన్నప్పటికి, దురాత్మకుండు = దుర్జనుఁడు, నిష్కారణము = కారణములేకుండఁగ, ఓర్వలేక = సహింపలేక, అపకారము = కీడు, చేయుట = చేయుడము, వానివిద్యగా = అతనివిద్యయేకదా? చీరలు = వస్త్రములు, నూరుటంకము = నూరేసిటంకములు, (టంకమనగా పదియారుడబ్బులయెత్తు బంగారునాణెము) చేసెడి

వి=చేయునట్టివి, ఐనను=అయినప్పటికి, పెట్టెన్=పెట్టెలో, ఉండగా, చేరి=సమీపించి, చినింగిపోన్=చినిగిపోవునట్లు, కొరుకు చిమ్మటన్=కొరుకునట్టి చిమ్మటపురుగునకు, ఏమిఫలంబు=ఏమిప్రయోజనము. (కలదు అని అధ్యాహారము తెచ్చుకొనతగు)

వ్యు. విద్య-తెలుసుకోతగినది, ఎరు-సజ్జనుడు-దుర్జనుడు. ప్రవి. విద్యా+విద్దె. వ్యా. సజ్జనుడు-కర్మధారయసమాసము. సాంస్కృతికము. సంస్కృతపదముల సమాసము. సాంస్కృతికము. సాంస్కృతికము మిశ్రము. ఆచ్ఛికము-అని-సమాసములు మూడువిధములు. సం॥ 41 పుట. 2 సూత్రము. నూరుటంకములు అచ్చ తెలుగు సమాసము. ఆచ్ఛికము.

> ఎట్టుగ బాటుపడ్డ నొకయించుక ప్రాప్తములేక వస్తువుల్
> పట్టుపడంగనేరవు నిబద్ధి సురావళిగూడిరాక్షసుల్
> గట్టునెకల్చి పాల్కడలి గవ్వము జేసి మథించిరంతయుఙ్
> వెట్టయెగాక యేమనుభవించిరి వారమృతంబు భాస్కరా.

ప. ఎట్టుగన్, పాటుపడ్డన్, ఒక, ఇంచుక, ప్రాప్తము, లేక, వస్తువుల్, పట్టు, పడంగన్, నేరవు, నిబద్ధి, సురావళిన్, కూడి, రాక్షసుల్; గట్టు, పెకల్చి, పాల్కడలిన్, కవ్వము, చేసి, మథించి(, అంతయున్, వెట్టియె, కాక, ఏమి, అనుభవించిరి, వారు, అమృతంబు, భాస్కరా.

అ. ఎట్టుగన్=ఏప్రకారమైనను, పాటుపడ్డన్=కష్టపడినను, ఒకయించుక ...కొంచెమైనను, ప్రాప్తము=పొందతగినభాగ్యము, లేక=లేకుండగ, వస్తువుల్=పదార్థములు, పట్టుపడంగనేరవు=సంభవింపవు, నిబద్ధి=నిజము, సురావళిన్, సుర=దేవతులయొక్క, ఆవళిన్=గుంపును, కూడి=కూడుకొని, రాక్షసుల్=రాక్షసులు, గట్టు=మందరపర్వతమును, పెకల్చి=పీకి, కవ్వముచేసిపాల్కడలిన్=పాలసముద్రమును, మథించిరి=తరిచిరి, అంతయున్=రాక్షసులు చేసిన పనియంతయు, వెట్టియెకాక=కూలిలేక చేయడమేగాని, వారు=ఆ రాక్షసులు, అమృతంబు=అమృతమును, యేమనుభవించిరి=యేమిభక్షించిరి. (భక్షించలేదనుట).

వ్యు. అమృతము=దీనిచేత చావరు. నానా. సుర=గాలి, మద్యము త్రాగఁగిన్నె, అమృతము=నీరు, నెయ్యి. అయాచితవృత్తి. రూ. ఎట్టు-ఎట్లు, ఆవళి-ఆళి, (విరుద్ధా) నిబద్ధి=అబద్ధము. న్యా. సురావళి. షష్ఠితత్పురుషము. సాంస్కృతికము. పాల్కడలి (డిటో) ఆచ్ఛికము-అనుభవించిరి క్రియ భూతకాలము వారు కర్తృపదము. నీతి. ఎంతకష్టపడినను ప్రాప్తములేనిది యేదియు సంభవించదు

చ. ఎడపక దుర్జనుండొరుల కెంతయుఁ గీడొనరించుఁగాని యే
యెడలను మేలుసేయఁడొకయించుకయైనను జీడపుర్వు దా
జెడఁదినుఁ నంతెకాక పుడిసెండు జలంబిడి పెంపసేతునే
పొడవగుచున్న పుష్పఫల భూరుహమొక్కటినైన భాస్కరా.

ప. ఎడపక, దుర్జనుండు, ఒరులకున్, ఎంతయున్, కీడు, ఒనరించున్, కాని, ఏయెడలను, మేలు, సేయఁడు, ఒక, యించుక, ఐనను, చీడపుర్వు, తాన్, చెడన్, తినున్, ఇంతె, కాక, పుడిసెండు, జలంబు, ఇడి, పెంపసేతున్నాను, ఎ, పొడవు, అగుచున్న, పుష్పఫలభూరుహము, ఒక్కటిన్, ఐనన్.

అ. భాస్కరా! ఎడపక=వదిలిపెట్టక, దుర్జనుండు=దుర్మార్గుఁడు ఒరులకున్=ఇతరులకు, ఎంతయున్=మిక్కిలి, కీడు=కష్టమును, ఒనరించునుగాని= చేయునుఁగాని, ఏయెడలను=ఏకాలమందైనను, ఒకయించుకయైనను=కొంచెమైనను, మేలు=ఉపకారమును, చేయఁడు, చీడపుర్వు=చీడపురుగు, తాన్=తాను, చెడన్ =చెడిపోవునటుల, తినున్ భక్షించును, ఇంతెకాక=ఇంతియగాక, పుడిసెండు=చేరెడు, జలంబు=నీరును, ఇడి=ఇచ్చి, పొడవగుచున్న=పెరుగుచున్న, పుష్పఫల భూరుహము, పుష్ప=పువ్వులతో, ఫల=ఫలములతోని ంయున్న, భూరుహమున్= వృక్షమును, ఒక్కటినైనను=ఒకదానినైనను, పెంపనేతున్ నే=పెంచగలనా?

వ్యు. భూరుహము=భూమియందు మొలచినది. నానా. జలము=కురువేరు, ఎఱ్ఱతామర, పుష్పము=స్త్రీరజస్సు, మాచిపత్రి. రూ. భూరుహము-భురుహము, వ్యాకరణము. తినున్-క్రియ-తినుధాతు. సకర్మకము-తద్ధర్మము- ప్రథమ పురుష ఏకవచనము. కర్త-చీడపురుగు, చేయఁడు-క్రియ, చేయు-ధా. వ్యు. ప్ర. వి.

కర్త-దుర్జనుడు. పుష్పఫలభూరుహము- మధ్యమపదలోపి సమాసము-నడిమి పదములోపించునది మధ్యమపద లోపిసమాసము. సం॥ 42 పేజి 9 సూత్రము.

ఉ॥ ఎడ్డెమనుష్యుఁ డేమెఱుఁగు నెన్నిదినంబులు గూడియుండినన్
దొడ్డగుణాఢ్యునందుఁగల తోరపువర్తనలెల్లఁ బ్రజ్ఞ నే
ర్పడ్డ వివేకిరీతి రుచిపాకము నాలుక గాకెఱుంగునే?
తెడ్డదికూరలోఁ గలయఁద్రిమ్మరుచుండిననైన భాస్కరా॥

ప. ఎడ్డె, మనుష్యుడు, ఏమి, ఎఱుగున్, ఎన్ని, దినంబులు, కూడి, ఉండీనన్, దొడ్డగుణాఢ్యునందున్, కలతోరపువర్తనలు, ఎల్లన్, ప్రజ్ఞన్, ఏర్పడ్డ, వివేకిరీతిన్, రుచిపాకము, నాలుక, కాక, యెఱుంగును, ఎ, తెడ్డు, అది. కూరలోన్, కలయన్, త్రిమ్మరుచుండినన్, ఐనన్, భాస్కరా.

అ. ఎడ్డె=మూర్ఖుఁడైన, మనుష్యుడు=మానవుడు, ఎన్నిదినంబులు= ఎన్నిరోజులు, కూడి=కూడుకొని, ఉండినన్=ఉన్నప్పటికి, దొడ్డ=గొప్పవాఁడై నట్టి, గుణాఢ్యునందున్=గుణములతో కూడుకొనినవానియందు. కలతోరపువర్తన లెల్లన్=ఉన్నట్టిమంచిప్రవర్తనలన్నియు, ప్రజ్ఞన్=తెలివిచేత, ఏర్పడ్డ=ప్రసిద్ధికెక్కిన, వివేకిరీతి=జ్ఞానముకలవానివలె, ఎఱుంగునె=తెలుసుకొనునా. రుచిపాకము=రుచులయొక్క తారతమ్యము, నాలుక గాక=నాలుకతప్ప, తెడ్డు=కొయ్యగరిటె, కూరలో=శాకములో, కలయన్=అంతటను, త్రిమ్మరుచుండిననైనన్=తిరుగుచున్నను, అది=ఆతెడ్డు, ఎఱుంగునె, తెలుసుకొనునె, రుచిపాకము అనునది (కర్మ) ఉపమాలంకారము.

వ్యు. నానా. దినము=పగలు, రుచి=కోరిక, సూర్యకిరణము, కాంతి, పాకము=పంట, పరిపాకము, కావ్యపాకములుమూడు, ద్రాక్షాపాకము. కదళీపాకము, నారికేళపాకము. రూ. నాలుక-నాలిక ప్ర॥ వి॥ ప్రజ్ఞ (వి) పన్న. వ్యా, గుణాఢ్యుడు-తృతీయాతత్పురుషము, యేర్పడ్డవివేకిరీతిఅన్నపుడు ఉపమాలంకారము. ఉపమానోపమేయములకు చక్కనిపోల్కి కలిగినచో ఉపమాలంకారము, ఉపమేయము ఎడ్డెమనుష్యుడు, తెడ్డు, ఉపమానము సం॥ 52 పుట, రీతి, భంగి, పలె, బలె యీమొదలయినవి ఉపమావాచకములు

ఉ. ఎప్పుడదృష్టతా మహిమయించుక పాటిలునప్పుడింపు సొం
పొప్పుచు నుండుఁగాక యది యొప్పనిపిమ్మట రూపుమాయుగా
నిప్పునయంటియున్న యతి నిర్మలినాగ్ని గురుప్రకాశముల్
దప్పిన నట్టిబొగ్గునకుఁ దానలుపెంతయు బుట్టు భాస్కరా.

ప. ఎప్పుడు, అదృష్టతామహిమ, ఇంచుక, పాటిలున్, అప్పుడు, ఇంపు, ఒప్పుచున్, ఉండున్, కాక, అది, ఒప్పనిపిమ్మటన్, రూపు, మాయున్, కా, నిప్పునన్, అంటి, ఉన్న, అతినిర్మలితాగ్నిగురుప్రకాశముల్, తప్పినన్, అట్టి, బొగ్గునకున్, తాన్, నలుపు, ఎంతయు, పుట్టున్, భాస్కరా?

అ. ఎప్పుడు=ఏసమయమందు, అదృష్టతామహిమ, అదృష్టతా=భాగ్యముయొక్క, మహిమ=సామర్థ్యము, యించుక=కొంచెము, పాటిలున్=కలుగునో, అప్పుడు=ఆసమయమందు, ఇంపుసొంపు=చక్కదనముయొక్క మిక్కుటము, ఒప్పుచునుండుగాక=ప్రకాశించుచుండును గాని, అది=ఆయదృష్టము, ఒప్పనిపిమ్మటన్=విడిచినతర్వాత, రూపు=స్వరూపము, మాయుగా=మాసిపోవును కదా? నిప్పునన్=నిప్పునందు, అంటియున్న=కలుసుకొనియున్న, అతి...శముల్, అతి=మిక్కిలి, నిర్మలిన=స్వచ్ఛమైన, అగ్ని=అగ్నిహోత్రునియొక్క, గురు=గొప్పదియగు, ప్రకాశముల్=కాంతులు, తప్పినన్=విడిచినయెడల, అట్టిబొగ్గునకు=ఆ కాంతిలేనిబొగ్గునకు, నలుపు=నల్లనివర్ణము, తాన్=తాను, ఎంతయున్=మిక్కిలి, పుట్టును=సంభవించును.

నా. మహిమ-ఐశ్వర్యము, సొంపు-సంతోషము, ప్రసన్నత, సుఖము. రూ. మహిమ-మహిమము, పాటలు-పాటిల్లు, (విరు) గురు-ఘు.

వ్యా. ఇమనిచ్ ప్రత్యయాంతకములకు ము వర్ణకము వైకల్పికముగావచ్చును. స॥ 8 పే॥ 7 సూ. మహిమ-మహిమము, పాటిల్లు-కొన్ని తత్సమక్రియలయంతమునందుద్విరుక్తలకారముండును. 22 పు. 3 సూ. పుట్టున్ క్రియ. పుట్టు ధా. త. ప్ర. ఏ. నలుపు కర్తృపదము.

ఉ. ఏగతిబాటుపడ్డ గలదే భువి నల్పునకున్ సమగ్రతా
భోగము భాగ్యరేఖగల పుణ్యునకుంబలె? భూమిసత్వ సం

ర్యోగ మదేభకుంభయుగళోత్థిత మాంసము నక్కకూనకే
ల్లాగు ఘటించు? సింహము తలంచినఁ జేకురుగాని భాస్కరా?

ప. ఏగతిన్, పాటుపడ్డన్, కలఁడు, ఏ, భువిన్, అల్పునకున్, సమగ్రతాభోగము, భాగ్యరేఖ, కలపుణ్యునకున్, బలె, భూరిసత్త్వసంయోగ మదేభకుంభ యుగళోత్థితమాంసము, నక్కకూనకు, ఏలాగు, ఘటించున్, సింహము, తలంచినన్, చేకురు, కాక, భాస్కరా.

అ. ఏగతిన్=ఏప్రకారముగా. పాటుపడ్డన్=కష్టపడుచున్నను, భువి=భూమియందు, అల్పునకున్=తక్కువవానికి, భాగ్యరేఖ=అదృష్టరేఖ, కలపుణ్యునకుం బలె=కలిగినట్టిధర్మాత్మునికివలె సమగ్రతాభోగము=సంపూర్ణమయిన సౌఖ్యము, కలదె? సంభవించునా? భూరి...సము, భూరి=మిక్కిలి, సత్త్వ=బలముయొక్క, సంయోగ=సంబంధముగల, మదేభ=మదపుటేనుగుయొక్క, కుంభ=కుంభస్థలములయొక్క యుగళ=రెంటియందు, ఉత్థిత=ఉన్నట్టి, మాంసము, సింహము=మృగరాజు, తలంచినన్=కోరినయెడల, చేకురుగాని=దొరకునుగాని, నక్కకూనకున్=నక్కపిల్లకు ఏలాగు=ఏప్రకారము ఘటించున్=సమకూరును. (సంభవించదనుట)

వి. ఇభము=మదమును పొందునది- సింహము=ఏనుగు మొదలగువాటిని హింసించునది...నానా; భోగము=పాముపడగ- పాముయొక్కశరీరము, పాలనము, భోగములు యెనిమిది గృహ- భోజన- శయ్యా- వస్త్ర- ఆభరణ- స్త్రీ- పుష్ప- గంధ- తాంబూలములు. సత్త్వము=స్వభావము- ప్రాణము- మనస్సు. మదము=ఏనుగుకొవ్వు- గర్వము- సంతోషము- మదములు యెనిమిది- అన్న- అర్థ- స్త్రీ- విద్యా- కుల- రూప- ఉద్యోగ- యౌవనములు- కుంభము=కుండ- ఒకరాశి- సింహము=ఉత్తరపదమయినచో శ్రేష్ఠవాచకము- ఉదాహరణము- పురుషసింహము. రూ. యుగము...యుగళము- ఘటించు- ఘటియించు- రూ. అ. యుగళము...యుగము=బండిమొదలగుదానికాడి- కృతాదియుగము- బె. శ. మాంసము...మాంసలుడు=బలిసినవాడు- ప్ర (వి) సింహము (వి) సంగము. వ్యా. పాటుపడ్డన్ దృష్టాంతము- శత్రర్థకము ఘటించున్- చేకురున్ క్రియలు. మాంసము- కర్తృపదము.

ఉ॥ ఎడనన హూర్ణమంతునట కేగునన హూర్ణఁము నహూర్ణఁమున్న చో
జూడఁగనొల్లఁ డెట్లన నశుద్ధగుణ స్థితిపిఁగ పూయుమున్

గూడినపుంటిపై నిలువఁగోరినయట్టులు నిల్వనేర్చునే?
సూడిదఁబెట్టు నెన్నుదుటి చొక్కపుఁ గస్తురిమీఁద భాస్కరా॥

ప. ఎడన్, అనర్హుఁడు, ఉండునేన్, అటకు, ఎగున్, అనర్హుఁడు, అర్హుఁడు, ఉన్నచోన్, చూడఁగన్, కన్, ఒల్లఁడు, ఎట్లు, అనన్, అశుద్ధగుణస్థితిన్, ఈఁగ, పూయమున్, కూడినపుంటిపైన్, నిలువన్, కోరినయట్టులు, నిల్వన్, నేర్చును, ఎ, సూడిద, పెట్టు నెన్నుదుటి చొక్కపు కస్తురిమీఁదన్, భాస్కరా.

అ. భాస్కరా! ఎడన్=ఎక్కడ, అనర్హుఁడు=చెడ్డమనుష్యుఁడు, ఉండునేన్=ఉండునో, అటకు=ఆప్రదేశమునకు, అనర్హుఁడు=అయోగ్యుఁడు, ఏగున్=పోవును, అర్హుఁడు=మంచివాఁడు, ఉన్నచోన్=ఉన్నస్థలమును, చూడఁగన్=చూచుటకును, ఒల్లఁడు=ఇష్టపడఁడు, ఎట్లనన్=ఎలాగనగా ఈఁగ, అశుద్ధగుణస్థితిన్, అశుద్ధ=పరిశుద్ధముకాని, గుణ=వస్తువులయందు, స్థితిన్=ఉండుటచేత, పూయమున్=చీమును కూడినపుంటపైన్=కూడికొనినకురుపుమీఁద, నిలువన్=నిలుచుటకు, కోరినయట్టులు=అపేక్షించునటుల, సూడిద=కానుకగ, పెట్టు నె...దన్, పెట్టు=పెట్టుకొనిన, నెన్నుదుటి=ముఖమందలి, చొక్కపు=అందమయిన, కస్తురిమీఁదన్=కస్తూరిపైన, నిల్వనేర్చునె=నిలువకలదా?

రూ. కస్తూరి_కస్తురి. (రూ. అ. భేదముగలశబ్దము). పూయము, యముఁడు=యమధర్మరాజు, (విరు) శుద్ధము-అశుద్ధము. వ్యా. ఎడన్- ద్రు. అవ్యయము. ఉండున్-క్రియ. ఉండుధాతువు-తి. ప్ర. ఏ. ఒల్లఁడు దీనికి వ్యతిరేకమందేకాని భావమందు ప్రయోగములేదు. వ్యతిరేక-ప్ర. ఏ.

ఉ. ఎలసమస్తవిద్యలనొకించుకభాగ్యము కల్గియుండినన్
జాలుననేకమార్గముల సన్నుతికెక్కనదెట్లకోయనన్
రాలకు నేడవిద్యలు తిరంబుగ దేవరరూపుచేసినన్
వ్రాలినమస్కరించి ప్రసవంబులు వెట్టరె మీఁదభాస్కరా.

ప. ఎల, సమస్తవిద్యలన్, ఒకించుక, భాగ్యము, కల్గి, ఉండినన్, చాలున్, అనేకమార్గములన్, సన్నుతికి, ఎక్కున్, అది, ఎట్లు, ఒకో, అనన్, రాల

కున్, ఎడ, విద్యలు, తిరంబుగన్, దేవరయాపు, చేసినన్, వ్రాలి, నమస్కరించి, ప్రసవంబులు, పెట్టరు, ఎ, మీఁద, భాస్కరా;

అ. సమస్తవిద్యలన్=సకలవిద్యలలో, ఏల=ఏమిలాభము, ఒకించుక=ఒక కొంచెము, భాగ్యము=అదృష్టము కల్గియుండినన్=ఉన్నయడల, అనేకమార్గములన్=అనేకపద్ధతులచేత, సన్నుతికిన్=ప్రఖ్యాతికి, ఎక్కన్=ఎక్కుటకు, బాలున్=బాలును, అది+ఎట్లు+ఒకో+అనన్=అది యెలాగనగా, రాలకు=రాళ్లకు, విద్యలు=చదువులు, ఎడన్=ఎప్పుడు, తిరంబుగన్=స్థిరముగా, దేవరయాపు=దేవునిస్వరూపముగా, చేసినన్=చేసినయడల, వ్రాలి=క్రిందబడి, నమస్కరించి=నమస్కారముచేసి, ప్రసవంబులు=పువ్వులు, మీఁదన్=ఆదేవునిమీఁదను, పెట్టరె=ఉంచరా

వ్యా. విద్య=తెలుసుకొనునది- మార్గము=అడుగులచేత తుడువబడినది- నానా॥ మార్గము=మృగశీర్షనక్షత్రము- మార్గశిరమాసము- రూపము=శుక్లాదివర్ణము- ప్రసవము=కానుపు- పంట- పుష్పము- మా. ఆ. శె. శ. ప్రసవము-సవము=సగముయొక్క రూపాంతరము- యజ్ఞము- కల్లుతేట. వ్యా. వ్రాలి- నమస్కరించి- క్త్వార్థకములు- అవ్యయములు- కళలు- ధాతువు తుదను యికారము చేర్చుట వలన క్త్వార్థకము పుట్టును. సం: వ్యా. 23 ప్ర. 13 సూ॥ ఇది భూతకాలమును తెలుపును- పెట్టరు- వ్య- ప్ర- బ- కర్తలు మనుష్యులనునది తెచ్చుకోతగు.

ఉ. ఒక్కఁడెచాలు నిశ్చలబలోన్నతుఁ డెంతటికార్యమైనఁ దా
జక్కనొనర్పఁ గౌరవుల సంఖ్యలుపట్టిన ధేనుకోటులన్
జిక్కఁగనీక తత్ప్రబలసేన ననేక శిలీముఖంబులన్
మొక్కపడంగఁ జేసి తుదముట్టఁడె యొక్కకిరీటి భాస్కరా.

ప. ఒక్కఁడు, ఎ, చాలున్, నిశ్చలబలోన్నతుఁడు, ఎంతటి, కార్యము, ఐనన్, తాన్, చక్కన్, ఒనర్పన్, గౌరవులసంఖ్యలు, పట్టిన, ధేనుకోటులన్, చిక్కన్, కన్, ఈక, తత్ప్రబలసేనన్, అనేకశిలీముఖంబులన్, మొక్కపడంగన్, చేసి, తుద ముట్టఁడు, ఎ, ఒక్క, కిరీటి, భాస్క.

అ. నిశ్చల...డు, నిశ్చల=చలింపని, బల=బలముచే, ఉన్నతుఁడు=అధికుఁడ యినవాఁడు, ఒక్కఁడే, చాలున్=చాలును, ఎంతటి=ఎటువంటి, కార్యమైనన్=పని

గ్గామైనను, తాన్ = తాము; చక్కన్ = బాగుగా, ఒనర్చున్ = చేసుకొనుచు, అసంఖ్యలు = లెక్కలేని, కౌరవులు = కురురాజులు, పట్టిన = పట్టుకొనిన, ధేనుకోటులన్ = ఆవులగుంపులను, చిక్కఁగనీక = చిక్కనివ్వక, తత్ప్రబలసేనన్, తత్ = ఆకురురాజులయొక్క, ప్రబల = బలముతోఁగూడిన, సేనన్ = సైన్యమును, అనేకశిలీముఖంబులన్ = అనేకబాణములచేత, మొక్కపడంగఁజేసి = ఓడించి, ఒక్కకిరీటి = ఒక్క అర్జునుడు, తుదముట్టడే = కార్యమును కొనసాగించుకోలేఁడా.

వ్యు. బలము-స్వపక్షము దీనిచేత బ్రతుకును, కౌరవులు-కురురాజవంశజులు. సేన-రాజుతోఁగూడినది, కిరీటి-కిరీటముకలవాడు. నా. బలము-సైన్యము, కోటి-అంచు, శిలీముఖము-తుమ్మెద: రూ. ఒక్కండు-ఒక్కడు-ఒక్కరుడు.

వ్యా. చేసి క్త్వా॥ ఇకారము పరముగునపుడు యకారాంత ధాతువులయొక్క యకారమగును. చేయు + ఇ = చేసి ఇకారము ఎ కొను పరముగునప్పుడు సహితముకలుగును. చేసిరి, చేసెను-ఉదాహరణము.

ఉ॥ కట్టడతప్పి తాము చెడుకార్యముఁ జేయుచునుండిరేని దోఁ
బుట్టినవారినైన విడిపోవుట కార్యము దౌర్మదాంధ్యముం
దొట్టిన రావణాసురునితో నెడఁబాసి విభీషణాఖ్యుఁడా
పట్టునరాముఁ జేరిచిరపట్టము కట్టుకొనండె భాస్కరా.

ప. కట్టడ, తప్పి, తాము, చెడు, కార్యమున్, చేయుచున్, ఉండిరి, ఏని, తోఁబుట్టినవారిన్, ఐనన్, విడిపోవుట, కార్యము, దౌర్మదాంధ్యమున్, తొట్టిన, రావణాసురునితోన్, ఎడన్, పాసి, విభీషణాఖ్యుఁడు, ఆపట్టునన్, రామున్ చేరి, చిరపట్టముకట్టుకొనండు, ఎ, భాస్కరా,

అ. కట్టడ = మర్యాద, తప్పి = వదిలిపెట్టి తాము = తమరు, చెడుకార్యమున్ = చెడ్డపనిని, చేయుచున్ = ఒనర్చుచు, ఉండిరేని ఉన్నయెడల, తోఁబుట్టినవారినైనన్ = సోదరులనైనను, విడిపోవుట = విడిచిపోవుట, కార్యము = తగినపని, దౌర్మదాంధ్యమున్, దౌర్మద = దుర్మదమువలన కలిగిన, అంధ్యమున్ = గ్రుడ్డితనమును, తొట్టిన = పొందిన, రావణాసురునితోన్ = రావణుడను రాక్షసునితో, ఎడబాసి = దూరమై, విభీషణాఖ్యుడు, విభీషణ = విభీషణుడను, ఆఖ్యుడు = పేరుగలవాడు, ఆపట్టునన్ = ఆ

సమయమునందు, రాముఁ = శ్రీరామమూర్తిని చేరి=శరణుజొచ్చి, చిరపట్టము = స్థిర మయిన రాజ్యమును కట్టుకొనండె=కట్టుకోలేదా.

వ్యు. అసురులు = అమృతములేనివారు...పట్టము = వస్త్రములు ఇక్కడికి వస్తు రు. నా. పట్టము=నూలు, చెట్టుమీదపట్ట, (రూ) పట్నము, పట్టము, పత్తనము. వ్యా. పాసి- క్త్వార్థకము- కళ- పాయు- ధా పాయు + ఇ = పాసి.

పురాణము. పూర్వకాలమున రామునిభార్యయగు సీతాదేవిని రావణాసురు డుతీసుకొని వెళ్ళను- మనకిది న్యాయముకాదని విభీషణుడు అనేకపరియాయములు బోధించినను, వినక నిండు కొలువులో విభీషణుని కాలితో తన్నెను. యీదుర్మా ర్గునివద్ద నుండకూడదని విభీషణుడు రాముని శరణుజొచ్చి, అన్నను చంపించి రా జ్యమును గ్రహించెను.

ఉ॥ కట్టడయైనయట్టి నిజకర్మముచుట్టుచువచ్చి యేగతిం
బెట్టునొ పెట్టినట్లనుభవింపకతీరదు కాళ్లమీదుఁగా
గిట్టక వ్రేలుఁడంచు దలక్రిందుగఁ గట్టిరె యెవ్వరైన నా
బెట్టున గబ్బిలంబులకుఁ జేరిన కర్మముగాక భాస్కరా.

ప. కట్టడ, ఐన, అట్టి, నిజకర్మము, చుట్టుచున్, వచ్చి, ఏగతిన్, పెట్టును, ఒ, పెట్టినట్లు, అనుభవింపక, తీరదు, కాళ్లు, మీదుగాన్, కిట్టక, వ్రేలుడు, అంచు, తలక్రిందుగన్, కట్టిరి, ఎ, ఎవ్వరు, ఐనన్, ఆచెట్టునన్, గబ్బిలంబులకున్, చేరిన, కర్మము, కాక, భాస్కరా.

అ. కట్టడ = విధినియమము, ఐనయట్టి = అయినట్టి, నిజకర్మము, నిజ = త నయొక్క, కర్మము = పురాకృతము, చుట్టుచున్ = తనను చుట్టుకొని, వచ్చి, ఏగ తిన్ = ఏప్రకారము, పెట్టును = చేయునో, పెట్టినట్లు = అదికష్టపెట్టినటుల, అను భవింపకతీరదు = అనుభవింపకతప్పదు, ఆచెట్టునన్ = ఆచెట్టుయందున్న, గబ్బిలంబు లకున్ = గబ్బిలములకు, చేరిన = సంప్రాప్తమయిన, కర్మముగాక = పురాకృతముగాని, కాళ్లుమీదుగాన్ = కాళ్లుపైగాను, తలక్రిందుగన్ = శిరస్సుక్రిందుగాను, వ్రేలుడు = వ్రేలుచుండుడు, అంచున్ = అనిచెప్పి, ఎవ్వరైనన్ = ఎవ్వరైనను, కట్టిరె = కట్టినారా.

రూ. కర్మము-కర్మ. వ్యా. పెట్టును + ఓ, ఓకారము పదార్థము,

కట్టిక-ఇందుపకర్త-యోగ్యమైన అనునది.

ఉ. కట్టడి లేనికాలమునఁ గాదు శుభం బొరు లెంతవారు చే
పట్టిననైన మర్త్యునకు భాగ్యము రాదనుటెల్లఁ గల్లకా
దెట్టని పల్కినన్ దశరథేశవసిష్ఠులు రామమూర్తికిన్
బట్టముకట్టఁ గోరి రది పాయక చేకురెనోటు? భాస్కరా.

ప. కట్టడ, లేనికాలమునన్, కాదు, శుభంబు, ఒరులు, ఎంతవారు, చేపట్టినన్, ఐనన్, మర్త్యునకున్, భాగ్యము, రాదు, అనుట, ఎల్ల, కల్లకాదు, ఎట్టు- అని- పల్కినన్- దశరథేశవసిష్ఠులు, రామమూర్తికిన్, పట్టము, కట్టన్, కోరిరి, అదిపాయక, చేకురెనోటు, భాస్కరా.

అ. భాస్కరా! కట్టడ=విధినియమము, లేనికాలమునన్=లేనిసమయమందు, శుభంబు=మంగళము, కాదు=కలుగదు, ఒరులు=ఇతరులు, ఎంతవారు=ఎంతమహాత్ములు, చేపట్టిననైనన్=దగ్గరకు తీసినను, మర్త్యునకు=మనుష్యునకు, భాగ్యము=సంపద, రాదు=కలుగదు, అను టెల్లన్=అని చెప్పుటయంతయు, కల్లకాదు=అబద్ధముకాదు, ఎట్టు=ఏప్రకారము, అనిపల్కినన్=అనిఅనినయడల, దశరథేశవసిష్ఠులు=దశరథమహారాజున్ను వసిష్ఠఋషియు, రామమూర్తికిన్=శ్రీరామమూర్తికి, పట్టముకట్టన్=పట్టాభిషేకము చేయుటకు, కోరిరి=అపేక్షించిరి, అది=ఆపట్టాభిషేకము, పాయక=భంగముగాక, చేకురెనోటు=చేకురినదా.

వ్యు. కాలము-ప్రేరేపింపజేయునది, మర్త్యుడు-భూలోకమున పుట్టినవాడు. నా. కాలము-సలుపు, చావు, కాలములు మూడు-భూతము-భవిష్యత్తు-వర్తమానము, కాలములు అయిదు-ప్రాతఃకాలము-సంగమకాలము-మధ్యాహ్నము-అపరాహ్ణము-సాయంకాలములు- శుభము-గ్రహయోగము. వి. శుభము-అశుభము, కల్ల-నిజము, పట్నరా-పల్లె. వ్యా. కాదు-క్రియ, అగు-ధా, వ్య.ప్ర.ఏ. కర్త శుభము. రాదు-క్రియ, వచ్చు-ధా, వ్య.ప్ర.ఏ. కర్త భాగ్యము. దశరథేశవసిష్ఠులు- ద్వంద్వసమాసము. ఉభయపదార్థము ప్రధానమైనది.

ఉ. కానకిఁ చేరఁబోలదతికర్ముఁడు నమ్మికలెన్ని చేసినన్
దానదిసమ్మి వానికడడాయఁగబోయిన హానివచ్చున

చ్చో నదియెట్లనం గొఱకుఁ జూపుచు నొడ్డినబోను మేలుగా
బోనని కానకాసపడిపోవుచు కూలదె కొక్కు భాస్కరా.

ప. కానక, చేరన్, పోలదు, అతికర్ముడు, నమ్మికలు, ఎన్ని, చేసినన్, తాన్ అది, నమ్మి, వానికడన్, డాయగన్, పోయినన్, హాని, వచ్చున్, అచ్చో, అది, ఎట్లు, అనన్, కొరకు, చూపుచున్, ఒడ్డిన, బోనున్, మేలుగాన్, బోను, అని, కానక, ఆసపడి, పోవుచున్, కూలదు, ఎ, కొక్కు.

అ॥ అతికర్ముడు=చెడ్డపనులు చేయువాడు, ఎన్ని, నమ్మికలు=నమ్మకములను, చేసినన్=చేసినప్పటికి, కానక=విచారముచేయక, చేరబోలదు=దగ్గరకుపోకూడదు, తాన్=తాను, అది=ఆవిశ్వాసమును, నమ్మి=నమ్ముకొని, వానికడన్=ఆదుర్మార్గుడున్నచోటికి, డాయగన్=సమీపించునట్లు, పోయినన్=పోయినయెడల, హాని=కీడు, అచ్చోన్=ఆప్రదేశమందు, వచ్చున్=సంభవించును, అది, ఎట్లు; అనన్=అది యేలాగనగా, కొఱకు=ఆహారమును, చూపుచున్=చూపించుచు, మేలుగా, ఒడ్డిన=పెట్టినట్టి, బోనున్=బోనును, బోనని=యంత్రమని, కానక=తెలిసికొనక, ఆసపడి=కోరి, పోవుచు=వెళ్లుచు, కొక్కు=పందికొక్కు, కూలదె=చచ్చిపోదా.

వా. హాని-తక్కువగుట, ఎర (దె) బలి, వ్యసనము, సూ. ఆస-ఆశ వ్యా. పోవుచున్-శత్రర్థకము, ద్రుతసహిత చు వర్ణము చేర్చుటవలన యీరూపమేర్పడును. కూలదు-వ్య. ప్ర. ఏ. కర్త కొక్కు.

ఉ. కానిప్రయోజనంబు సమకట్టదు తాభువినెంత విద్యవా
డైనను దొడ్డరాజు కొడుకైన నదెట్లు? మహేశుపట్టి వి
ద్యానిధి సర్వవిద్యలకుఁ దానెగురుండు వినాయకుండు దాఁ
నేనుగురీతినుండియు నదేమిటికాడఁడు పెండ్లి భాస్కరా.

ప. కాని, ప్రయోజనంబు, సమకట్టదు, తాన్, భువిన్, ఎంత, విద్యావాడు, ఐన, దొడ్డరాజుకొడుకు, ఐనన్, అది, ఎట్లు, మహేశుపట్టి, విద్యానిధి, సర్వవిద్యలకున్, తాను, ఎ, గురుండు, వినాయకుండు, తాన్, ఏనుగురీతిన్, ఉండియున్, అని, ఏమిటికి, ఆడడు, పెండ్లి, భాస్కరా.

అ. భాస్కరా. తాన్ = తాను, భువిన్ = భూమియందు, ఎంత విద్యవాడైనను = ఎంతవిద్యకలవాడైనప్పటికి, దొడ్డరాజుకొడుకైనను = చక్రవర్తికుమారుడైనను, కానిప్రయోజనంబు = కానికార్యము, సమకట్టడు = కాదు, అదెట్లు = అదియేలాగనగా, మహేశుపట్టి = ఈశ్వరునికుమారుడు, విద్యానిధి = విద్యలకు స్థానమైనవాడును, సర్వవిద్యలకు = సమస్తవిద్యలకు, తానె, గురుండు = ఉపదేశకుడునైన, వినాయకుండు = విఘ్నేశ్వరుడు, తాన్ = తాను, ఏనుగురీతిన్ = ఏనుగువలె, ఉండియున్ = ఉన్నప్పటికి, పెండ్లి = వివాహము, అదేమిటికి = అదియెందుచేతనో, ఆడడు = చేసికొనడు.

వ్యు. వినాయకుడు-ప్రభువులేనివాడు (తనకు తానే ప్రభువు). నా. రాజు-చంద్రుడు, యక్షుడు, గురుడు-బృహస్పతి, కులమునకుపెద్ద, వినాయకుడు-బుద్ధదేవుడు, గరుత్మంతుడు, గురువు, రీతి-తెరగు, మేర, రీతులు మూడు. వైదర్భిరీతి, పాంచాలిరీతి, గౌడిరీతి. వ్యా. రాజుకొడుకు-షష్ఠీతత్పురుషము, ఆచ్ఛికము. విద్యానిధి-షష్ఠీతత్పురుషము-సాంస్కృతికము.

ఉ. కామితవస్తుసంపదలు గల్గుఫలంబొరు లాసపడ్డచో
నేమియుఁబెట్టఁడేని సిరియేటికి? నిష్ఫలమున్నఁబోయినన్
బ్రామికపడ్డలోకులకుఁబండగనే మదియొండిపోవఁగా
నేమిఫలంబు? చేదు విడనెన్నటికైన ముసిండి భాస్కరా.

ప. కామితవస్తుసంపదలు, కల్గు, ఫలంబు, ఒరులు, ఆసపడ్డచో, ఏమియున్, పెట్టడు, ఎని, సిరి, యేటికి? నిష్ఫలము, ఉన్నన్, పోయినన్, ప్రామికపడ్డలోకులకున్, పండన్, కన్, ఏమి, అది, ఎండిపోవన్, కాన్, ఏమి, ఫలంబు, చేదు, విడదు, ఎన్నటికిఐనన్, ముసిండి, భాస్కరా.

అ. భాస్కరా. కామితవస్తువులు, కామిత = కోరబడిన, వస్తు = వస్తువులయొక్క, సంపదలు = సమృద్ధులు, కల్గుఫలంబు = వుండుటచేకలుగుఫలమును, ఒరులు = ఇతరులు, ఆసపడ్డచోన్ = కోరినప్పుడు, ఏమియున్ = కొంచెమును, పెట్టడేని = పెట్టనియెడల, సిరి = సంపత్తు; ఏటికి = ఎందుకు, ఉన్నన్ = ఉన్నప్పటికి, పోయినన్ = పోయినప్పటికి, నిష్ఫలము = వ్యర్థము, ముసిండి = విషముష్టిచెట్టు, ఎన్నటికైనను = ఎప్పటికైనను, చేదు = విషమును, విడదు = వదిలిపెట్టదు, అది = ఆచెట్టు, పండగనేమి = పండిననేమి,

ఎండిపోవగానేమి=యెండిపోతేనేమి? భ్రామికపడ్డలోకులకున్=భ్రాంతిపడినజనులకు, ఏమిఫలంబు=ఏమిప్రయోజనము.

వా. లోకము-భువనము. (రూ) మసిండి-మసిడి- వి. ప్ర. సిరి. ప్ర. వ్యా. కామితవస్తువులు-కర్మధారయసమాసము. ఈడదు-క్రియ, వ్య. ప్ర. ఏ. కర్తృపదము మసిండి.

ఉ॥ కారణమైన కర్మములుకాక దిగంబడవెన్నిగొందులం
దూరిన నెంతవారలకుఁ దొల్లి పరీక్షితు శాపభీతుఁడై
వారిధినొప్పునుప్పరిగపై బదిలంబుగ డాగియుండినన్
క్రూరభుజంగదంతహతిఁ గూలఁడె లోకులెఱుంగ భాస్కరా?

ప. కారణము, ఐన, కర్మములు, కాక, దిగన్, బడవు, ఎన్ని, గొందులన్, దూరినన్, ఎంతవారలకున్, తొల్లి, పరీక్షితు, శాపభీతుడు, ఐ, వారిధిన్, ఒప్పునొప్పరిగపైన్, పదిలంబుగన్, డాగి,ఉండియున్, క్రూరభుజంగదంతహతిన్, కూలడు, ఎ, లోకులు, ఎఱుంగ, భాస్కరా.

అ. కారణమైన=హేతువైన, కర్మములు=పనులు, ఎన్నిగొందులన్=ఎన్ని సందులయందును, దూరినన్=దాగియున్నప్పటికి, ఎంతవారికిన్=ఎంతగొప్పవారికిని కాకదిగంబడవు=అనుభవింపక తప్పిపోవు, తొల్లి=పూర్వకాలమున, పరీక్షితు=పరీక్షన్మహారాజు, శాపభీతుడై, శాప=మునిశాపముచేత=భీతుడై=భయపడినవాడై, వారిధిన్=సముద్రమందు, ఒప్పునుప్పరిగపైన్=ఒప్పుచున్న మేడమీద, పదిలంబుగన్=భద్రముగా, డాగియుండినన్=దాగియున్నను, క్రూర-హతిన్, క్రూర=భయంకరమైన భుజంగ=సర్పముయొక్క, దంత=పంటియొక్క, హతిన్=దెబ్బచేత, లోకులు=జనులు, ఎఱుంగన్=తెలుసుకొనునట్లు, కూలడె? చావలేదు

వ్యు. భుజంగమః=భుజములచే నడచునది, వారిధి=యెక్కువనీరుకలది. నా. భుజంగుడు=విటుడు- వ్యా- క్రూరభుజంగ కర్మధారయము- దంతహతిన్- షష్ఠీ తత్పురుషము- కూలడె క్రియ- కూలుధా- వ్య- ప్ర- ఏ- యిందుకు కర్త పరీక్షిత్తు.

పురాణగాథ. అభిమన్యునిపుత్రుడగు పరీక్షన్మహారాజు ఒకసమయమున వేట కొరకు అరణ్యమునకు వెళ్ళెను. వేటాడివచ్చు శమీకుడనుముని మౌనముతో తపస్సుచే

యుచుండ నాతనికంఠమున చచ్చినపామును వైచెను తరువాత కొంతతడవునకు ఆమునీశ్వరుని కొమారుడు శృంగివచ్చిచూచి కోపించి మాతండ్రి మెడలో సర్పమును వైచినవాడు యేడుదినములలో సర్పముకఱచి చచ్చిపోవుగాక అని శపించెను. ఆశాపకారణముచే సముద్రములో యిల్లుకట్టుకొనియుండఁగా మృత్యుదేవత బ్రాహ్మణవేషముతో వచ్చి రాజునాశీర్వదించి నిమ్మపండు యిచ్చెను. ఆపండును రాజు వాసనచూడగా సర్పమై కరచెను. వెంటనె మృతుడాయెను.

చ॥ కులమున నక్కడక్కడ నకుంఠితధార్మికు లొక్కఁడొక్కఁడే
కలిగెడుఁగాక పెందఱుచు గల్గ నేరరు చెట్టుచెట్టునన్
గలుగగ నేచునె గొడుగుకామలుచూడఁగ నాడనాడనిం
పలరఁగ నొక్కటొక్కటినయంబునఁ జేకురుగాక భాస్కరా?

ప. కులమునన్, అక్కడన్, అక్కడన్, అకుంఠితధార్మికుడు, ఎ, కలిగెడున్, కాక, పెందఱుచు, కల్గన్, కన్, నేరరు. చెట్టుచెట్టునన్, కలుగన్, కన్, నేర్చునను, ఎ, గొడుగుకామలు, చూడన్, కన్, ఆడన్, అడన్, ఇంపు, ఇంపు, అలరగన్, ఒక్కటి, ఒక్కటి, నయంబునన్, చేకురున్, కాక, భాస్కరా.

అ. భాస్కరా కులమునన్=వంశమందు అకుంఠితధార్మికుడు, అకుంఠిత మొక్కపోని (చక్కని) ధార్మికుడు=ధర్మబుద్ధికలవాడు, ఒక్కడొక్కడే=ఒక్కొక్కడే, అక్కడక్కడన్=ఒక్కొక్కప్రదేశమందు కలిగెడుగాక=పుట్టును గాని పెందఱుచు=ఎక్కువగా, కల్గనేరరు=పుట్టరు. గొడుగుకామలు=గొడుగుకాడలు, చూడగన్=చూడగా, ఆడనాడన్=అక్కడక్కడ, ఇంపలరగన్, చక్కగా, ఒక్కటొక్కటి=ఒక్కొకటి, నయంబునన్=నియమముగా, చేకురుగాక=దొరకును గాని, చెట్టుచెట్టునన్=ప్రతిచెట్టునన్=ప్రతిచెట్టునందును, కలుగనేర్చునె? దొరకదు. దొరకదని అర్థము.

నా. కులము=ఇల్లు- శరీరము- (రూ. అ. బె. శ.) కులము- కులాయము=గూడు. వ్యా. కలిగెడున్ క్రియ కలుగుధా- ద్రుతాంతము- కర్త. ధార్మికుడు.

ఉ. క్రూరమనస్కు కాపతులఁగొల్చి వసించినమంచివారికిన్
వారిగుణంబెపట్టి చెడువర్తనవాటిలు మాఘునీజలో :

దారలు గౌతమీముఖ మహానదు లంబుధిఁ గూడినంతనే
క్షారముఁ జెందవె మొదలికట్టడలన్నియుఁ దప్పి భాస్కరా.

ప. క్రూరమనస్కులు, ఔ, ప్రభులన్, కొల్చి, వసించినమంచివారికిన్, వారి గుణంబు, ఎ, పట్టి, చెడువర్తన, పాటిలున్. మాధురీజలోదారలు, గౌతమీ ముఖమహానదులు, అంబుధిన్, కూడినంతన్; ఎ, క్షారమున్, చెందవు, ఎ, మొదలికట్టడలు, అన్నియున్, తప్పి, భాస్కరా.

అ. క్రూరమనస్కులౌ, క్రూర=కఠినములైన, మనస్కులౌ=మనస్సుకలిగినట్టి, ప్రభులన్=ప్రభువులను, కొల్చి = సేవించి, వసించిన మంచివారికిన్ = వున్న సజ్జనులకు, వారి=ఆక్రూరప్రభువులయొక్క, గుణంబె=స్వభావమే, పట్టి=అలవాటుపడి, చెడువర్తన=చెడ్డప్రవర్తన, పాటిలున్=సంభవించును, మా...లు, మాధురీజల = తియ్యని నీటిచేత, ఉదారలు=గొప్పవియగు, గౌత...లు, గౌతమముఖ=గోదావరి మొదలయిన, మహానదులు=గొప్పనదులు, అంబుధిన్=సముద్రమును, కూడినంతనె=కలసినమాత్రముననే, మొదలికట్టడలు = మొదటిగుణములు, అన్నియున్ = అన్నిటిని, తప్పి=విడిచి, క్షారమును=ఉప్పును, చెందవె=పొందుటలేదా.

వు. పతి-రక్షించువాడు, గౌతమీ-గౌతముని కుమారిత. నా. పతి-భర్త, మాధురీ-కల్లు, జలము-కురువేరు, యొర్రతామర, ముఖము-ఆననము. వ్యా. మహానదులు-కర్మధారయము, చెందవె-క్రియ- చెందుధా. వ్య. ప్ర. బ.

ఉ. గిట్టుటకేడఁగట్టడలిఖించిన నచ్చటగాని యొండు చోఁ
బుట్టదు చావుజానువుల పుక్కలనూడిచి కాశిఁజావఁగా
గట్టిన శూద్రకుంభ్రమలఁగప్పముఁ దద్విధిగుట్టమౌచు నా
పట్టునఁగొంచు మట్టికడఁ బ్రాణముదీసెఁగదయ్య భాస్కరా!

ప. గిట్టుటకు, ఎడన్, కట్టడ, లిఖించినన్, అచ్చటన్, కాని, ఒండుచోన్, పుట్టదు, చావు, జానువులపుక్కలన్ ఊడిచి, కాశిన్ చావన్, కాల్గట్టినసూద్రమున్, భ్రమలన్, కప్పమున్, తద్విధి, గుట్టము, ఔమన్, ఆపట్టునన్, కొంచున్, మట్టికడన్, ప్రాణము, తీసెగద, అయ్య, భాస్కరా.

అ. భాస్కరా! గిట్టుటకున్=చచ్చుటకు, ఎడన్=ఎక్కడ, కట్టడ=నియమము, లిఖించినన్=బ్రహ్మవ్రాసినయెడ, అచ్చటగాని=ఆప్రదేశమందేగాని, ఒండు

చోన్=ఇంకొకచోట, చావు=మరణము, పుట్టదు=రాదు, జానువులపున్కలన్, జానువుల=మోకాళ్లయొక్క, పున్కలన్=చిప్పలను, ఊడిచి=తొలగించి, కాశిన్=కాశీపట్నమందు, చావన్=చచ్చుటకు, కాల్గట్టిన=నిశ్చయించిన, శూద్రకున్=శూద్రకుడనురాజును, భ్రమలన్=మాయలచేత, కప్పుచు=ఆవరించుచు, తద్విధి=ఆదైవము, గ్రమూచు=గ్రక్కమై, ఆపట్టునన్=ఆమరణసమయమగునప్పటికి, కొంచున్=తీసికొనిపోవుచు, మఱ్ఱికడన్=మఱ్ఱిచెట్టుసమీపమున, ప్రాణమున్=ప్రాణమును, తీసెగదయ్యా=తీసెనుకదా.

నా. కాశి-క్షేత్రము, భ్రమ-తిరుగుట, (రూ) లిఖించిన-లిఖియించిన, ఊడిచి=ఊడ్చి, (విరు) చావు-బ్రతుకు, ప్ర. వి. ప్రాణము-పానము.

చ॥ ఘనబలసత్త్వమచ్చుపడఁగల్గినవానికి హానిలేనిచోఁ
దనదగుసత్త్వమే చెఱుచుఁ దన్నునదెట్లన? నీరు లావుగాఁ
గనువసియించినన్ జెరువుకట్టకు సత్త్వముచాలకున్నచో
గనుములుపెట్టి నట్టనడి గండి తెగంబడకున్నె భాస్కరా!

ప. ఘనబలసత్త్వము, అచ్చుపడన్, కల్గినవానికిన్, హాని, లేనిచోన్, తనది, అగు, సత్త్వము, ఎ, చెఱుచున్, తన్నున్, అది, ఎట్లు, అనన్, నీరు, లావుగాన్, కన్, వశియించినన్, చెరువుకట్టకున్, సత్వము, చాలక, ఉన్నచోన్, కనుములు, పెట్టి, నట్టనడిన్, గండి, తెగన్, పడక, ఉన్నె, భాస్కరా.

అ. భాస్కరా! ఘనబలసత్త్వము, ఘన=గొప్పదియగు, బలసత్త్వము=బలము, అచ్చుపడన్=ఏర్పడునట్లు, కల్గినవానికిన్=కలమనుష్యునకు, హాని=కీడు, లేనిచోన్=లేకపోయినను, తనది=తనసంబంధమైన, అగుసత్త్వమె=అయినబలమే, తన్నున్=తనను, చెఱుచున్=చెడగొట్టును, అదెట్లనన్=అదియేలాగనగా, నీరు=ఉదకము, లావుగాగను=యెక్కువగా, వసియించినన్=ఉన్నప్పుడు, చెరువుకట్టకు=చెరువుగట్టునకు, సత్వము=బలము, చాలకున్నచో=సరిపోనియెడల, కనుములు=సందులు, పెట్టి=పడి, నట్టనడిన్=చెరువుగట్టునడుమ, గండి=బలము, తెగంబడక=తెగక, ఉన్నె?=ఉండునా?

నా. సత్త్వము 23 పద్యముచూడు. కనుము (దేశ్యము) కొండత్రోవ. (రూ) నీరు-నీరము, చెఱువు-చెర్వు. వ్య. చెఱుచున్. త. ప్ర. ఏ. సత్త్వము.

చ॥ ఘనుఁడగునట్టివాఁడు నిజకార్యసముద్ధరణార్థమై మహిం
బనివడి యల్పమానవుని బ్రార్థనసేయుట తప్పుగాదుగా
యనఘత కృష్ణజన్మమున నావసుదేవుఁడు మీఁదటెత్తుగా
గనుఁగొని గాలిగాని కడకాళ్ళకు మ్రొక్కఁడె నాఁడు భాస్కరా!

అ. ఘనుఁడు, అగునట్టివాఁడు, నిజకార్య, సముద్ధరణార్థము, ఐ, మహిన్, పనివడి, అల్పమానవుని, ప్రార్థనసేయుట, తప్పుగాదు, గా, అనఘతన్, కృష్ణజన్మమునన్, ఆవసుదేవుఁడు, మీఁదట, ఎత్తుగన్, కనుగొని, గాలిగానికడకాళ్ళకున్, మ్రొక్కఁడు, ఎ, నాఁడు, భాస్కరా.

ఘనుఁడు=గొప్పవాఁడు, అగునట్టివాఁడు=అయినమనుష్యుఁడు, నిజ...ము, నిజ=తనయొక్క, కార్య=పనియొక్క, సముద్ధరణార్థమై=నిర్వహించుటకొరకై, మహిన్=భూమియందు, పనివడి=ప్రయత్నముచేసి, అల్పమానవుని=దుష్టుని, ప్రార్థనసేయుట=కొనియాడుట, తప్పుకాదుగా=దోషముకాదుగదా? అనఘతన్=దోషరహితమయినస్వభావముచేత, ఆవసుదేవుఁడు=ఆఆనకదుందుభి, కృష్ణజన్మమునన్=కృష్ణుఁడు పుట్టుసమయమున, మీఁదటెత్తుగాన్=శిరోభూషణముగా, కనుగొని=విచారించి, గాలిగాని=గాడిదయొక్క, కడకాళ్ళకున్=పాదములకు, నాఁడు=ద్వాపరయుగమున, మ్రొక్కఁడే?=మ్రొక్కలేదా?

నీతి. యెవరైనను వారిపనిని సఫలముచేసుకొనుకొఱకు నీచులనైనను ఆశ్రయింపవచ్చును. వ్య. మహి-పూజింపబడునది. కృష్ణుఁడు-అన్నిటినిచేయువాఁడు. గాలిగాఁడు (దె మూర్ఖుఁడు.

చ॥ ఘనుఁడొకవేళఁ గీడ్పడినఁ గ్రమ్మఱ నాతని లేమి వాపఁగాఁ
గనుఁగొన నొక్కసత్ప్రభువుగాక నరాధములోపరెందరుం
బెనుచెరువెండినట్టితరి బెల్లున మేఘుఁడుగాక నీటితో
దనుపఁ దుషారముల్ శతశతంబులు చాలునటయ్య భాస్కరా.

ప. ఘనుఁడు, ఒకవేళన్, కీడ్పడినన్, క్రమ్మఱన్, ఆతనిలేమి, వాపన్, కాన్, కనుగొనన్, ఒక్క, సత్ప్రభువు, కాక, నరాధములు, ఓపరు, ఎందరున్, పెనుచెరువు, ఎండినట్టితరి, బెల్లున, మేఘుఁడు, కాక, నీటితోన్, తనుపన్, తుషారముల్ శతశతంబులు చాలునటయ్య, భాస్కరా,

అ. భాస్కరా! ఘనుడు=గొప్పవాడు, ఒకవేళన్=ఒకసమయమందు, కీడ్పడినన్=కష్టమునుపొందినను, క్రమ్మఱన్=తిరిగి, ఆతనిలేమిఅతనిదరిద్రమును, వాపగాన్=పోగొట్టుటకు, కనుగొనన్=చూచుటకును, ఒక్కసత్ప్రభువుగాక=ఒకయోగ్యుడగు రాజుకాకుండగ, నరాధములు=నీచమనుష్యులు, ఎందరున్=ఎందరైనను, ఓపరు=చాలరు, పెనుచెఱువు=పెద్దచెరువు, ఎండినట్టితరి=ఎండినసమయమందు, వెల్లునన్=వేగముగా, మేఘుడుకాక=మేఘుడుకాకుండగ, నీటితోన్ ఉదకముతో తనుపన్=నిండించుటకు, తుషారముల్=మంచుతుంపురులు, శతశతంబులు=నూర్లునూర్లు చాలునట్టయ్యె=సరిపోవును.

వ్య. మేఘుడు=తిరుగువాడు తుషారము=తాపమును పొందువానిని సంతోషింపచేయునది నానా ప్రభువు=సమర్థుడు, మేఘము=ఎనుగు కాలియరిదలి వాడను. (విరు) అధముడు...ఉత్తముడు. ప్ర. ఎ. మేఘుడు...మొగిలి. వ్యా. శతశతంబు రెండవశతశబ్దమున కామ్రేడితమని పేరు రెండుపరియాయములు చెప్పబడిన శబ్దముయొక్క బవరవుండు శబ్దముయొక్క బకరవుండు శబ్దమునకామ్రేడితమని పేరు.

ఉ॥ చంద్రకళావతంసుకృపచాలనినాడు మహాత్ముడైనఁ దా
సాంద్రవిభూతిఁబాసి యొకజాతివిహీనునిగొల్చియుంటయో
గీంద్రనుతాంఘ్రిపద్మ మతిహీనతనొందుటకాదుగా హరి
శ్చంద్రుఁడు వీరబాహుని నిజంబుగఁగొల్వఁడె నాఁడు భాస్కరా.

ప. చంద్రకళావతంసుకృప, చాలనినాడు, మహాత్ముడు, ఐనన్, తాన్ సాంద్రవిభూతిన్, పాసి, ఒక, జాతివిహీనునిన్, కొల్చియుంట, యోగీంద్రనుతాంఘ్రి పద్మ, మతిహీనతన్, ఒందుట, కాదు, కా, హరిశ్చంద్రుడు, వీరబాహుని నిజంబుగన్, కొల్వడు, ఎ, నాడు, భాస్కరా.

అ. యోగీంద్రనుతాంఘ్రిపద్మ, యోగీంద్ర=మునీశ్వరులచేత, నుతస్తోత్రముచేయబడిన, అంఘ్రిపద్మ=పద్మములవంటి పాదములు కల, భాస్కరా=సూర్యుడా, చంద్ర=కృప, చంద్ర= చంద్రునియొక్క, కళా= రేఖ, అవతంసు=శిరోభూషణముగాగల యీశ్వరునియొక్క, కృప=దయ, చాలనినాడు=లేనిదినమున మహాత్ముడైనన్=గొప్పవాడైనను, తాన్=తాను, సాంద్రవిభూతిన్=గొప్పసంపదను, పాసి=వదలిపెట్టి, ఒకజాతివిహీనుని=ఒకకులముతక్కువవానిని, కొల్చియుంటకు

సేవించియుండడము, మతిహీనతన్ = బుద్ధితక్కువను, ఒందుట=పొందుట, కాదుగా కాదుగదా! హరిశ్చంద్రుడు, వీరబాహుని=వీరబాహుడను మాలవానిని, నిజంబుగన్ నిశ్చయముగ... నాడు=కృతయుగమున, కొల్వడే=సేవించలేదా?

వ్యా. కళ=లెక్కపెట్టబడునది- విభూతి=విశేషముగా కలుగునది నా. కల=అవ్యక్తమధురము- లావణ్యము-వ్యా। అంఘ్రిపద్మము=ఉపమానము ఉత్తరమందుకలది ఉపమానోత్తరపదకర్మధారయము కొల్వడె క్రియ- కొల్చుధా॥ శ్లో- ప్ర- ఏ- హరిశ్చంద్రుడు- కర్త- వీరబాహుని- కర్మ.

పురాణము. హరిశ్చంద్రుడు. యీయన అయోధ్యాపట్నము నేలు త్రిశంకుని. కుమారుడు ఇతనికి చంద్రమతి యను భార్యయందు లోహితాశ్యుడనుకుమారుడు కలడు యితను ఆడి తప్పనివాడు యీరాజు ఒకపరియాయము విశ్వామిత్రుని యజ్ఞముకొరకు ధనమిచ్చెదనని చెప్పి అతనువచ్చినపుడు ధనమీయలేక దనభార్యనమ్మి తుదకు వీరబాహునియొద్ద తానమ్ముడుపోయి విశ్వామిత్రుని ఋణము తీర్చెను. తరువాత కొలదిరోజులకే ఆయనసత్యదేవతయే అతనిరాజ్యమిచ్చెను గాన యితనిని సత్యహరిశ్చంద్రుడని లోకములో పిలుచుచున్నారు.

ఉ॥ చక్కఁదలంపగా విధివశంబున నల్పునిచేతనైనఁ దా
జిక్కి యవస్థలంబొరలుఁ జెప్పఁగరాని మహాబలాఢ్యుడున్
మిక్కిలి సత్త్వసంపదల మీఱినగంధగజంబు మావటీఁ
డెక్కి యదల్చికొట్టి కుదియించినయుండదె యోర్చి భాస్కరా!

ప. చక్కన్, తలంపన్, కన్, విధివశంబునన్, అల్పునిచేతన్, ఐనన్, తాన్, చిక్కి, అవస్థలన్, పొరలున్, చెప్పన్, కన్, రానిమహాబలాఢ్యుడున్, మీఱిన, గంధగజంబు, మావటీడు, ఎక్కి, అదల్చి, కొట్టి, కుదియించినన్, ఉండదు, ఎ, ఓర్చి, భాస్కరా.

అ. చక్కన్=బాగుగా, తలంపగా=విచారించగా, విధివశంబునన్=దైవవశంబుచేత, అల్పునిచేతనైనన్=నీచునిచేతులోనైనను, చిక్కి=చిక్కుకొని, చెప్పగన్, =చెప్పుటకు, రానిమహాబలాఢ్యుడన్=వలనుపడనిగొప్పబలవంతుడైనను, అవస్థలన్ =కష్టములను, పొరలున్=పొందుచుండును, మిక్కిలి=మిక్కుటముగా, సత్త్వసంపదలన్, సత్త్వ=బలముయొక్క, సంపదలన్=సమృద్ధులచేత, మీఱిన=అతిశయించిన

భాస్కరశతకము.

గంధగజంబు=మదపుటేనుగు, మావటీడు=ఏనుగుపైనెక్కువాడు, ఎక్కి=పైనెక్కి, అదల్చి=కేకలుపెట్టి, కొట్టి, కుదియించినన్=కుంగినట్లుచేసినను, ఓర్చి=సహించి, ఉండదె?=ఉండలేదా!

వి. గజము-మదించునది. గంధము-పరిమళము. నా. అవస్థ-యౌవనము మొదలగువికారములపేరు. రూ. అ. ప్ర. శ. గజంబు-జంబు-నేరేడుచెట్టు. వ్యా. ఎక్కి, అదల్చి, కొట్టి, యీమూడున్నూ క్త్వార్థకములు. అవ్యయములు, కళలు, ఝలి భూతకాలమును తెల్పునవి. అల్పునిచేతన్-ఉపవిభక్తిము. దీనిప్రథమావిభక్తి-అల్పునిచేయి. తృతీయాసప్తములకు అత్వము ఆదేశముగును. స॥ వ్యా॥ 16 పే, 3 సూ॥ ఉండదె-క్రియ. ఉండుధా-అకర్మకము. వ్య. ప్ర. ఏ. కర్త. గజము చెప్పక కృదంతము వ్య. చెప్పుధాతువులు,

చ॥ చదువదియెంతగల్గిన రసజ్ఞత యించుకచాలకున్న యా
చదువు నిరర్థకంబు, గుణసంయుతులెవ్వరు మెచ్చ రెచ్చటం
బదనుగ మంచికూర నలపాకముచేసిననైన నందు నిం
పొదవెడు నుప్పులేక రుచిపుట్టఁగ నేర్చునటయ్య భాస్కరా!

ప. చదువు, అది, ఎంత, కల్గినన్, రసజ్ఞత, ఇంచుక, చాలక, ఉన్నన్, ఆచదువు, నిరర్థకంబు, గుణసంయుతులు, ఎవ్వరు, మెచ్చరు, ఎచ్చటన్, పదనుగన్, మంచికూర, నలపాకము, చేసినన్, ఐనన్, అందున్, యింపు, ఒదవెడున్, ఉప్పు, లేక, రుచి, పుట్టన్, కన్, నేర్చునటయ్యా, భాస్కరా.

అ. చదువు=విద్య, అది=ఆవిద్య, ఎంతకల్గినన్=ఎంతయున్నను, రసజ్ఞత=రసమునుగుర్తెరుగుట, ఇంచుక=కొంచెము, చాలక, ఉన్నన్=లేనియెడల, ఆచదువు=ఆవిద్య, నిరర్థకంబు=ప్రయోజనములేనిది, గుణసంయుతులు=సద్గుణములతోకూడినవారు, ఎవ్వరు=ఎవ్వరైనను, ఎచ్చటన్=ఏస్థలమందు, మెచ్చరు=కొనియాడరు, పదనుగన్=పక్వముగా, మంచికూర=మంచికూరను, నలపాకము=నలచక్రవర్తిచేసినపాకమువంటిపాకమును, చేసినన్=చేసినప్పటికి, అందున్=ఆకూరయందు, ఇంపొదవెడు=రుచినికలిగించెడు, ఉప్పు, లేక, రుచి=చవి, పుట్టగనేర్చునటయ్యా=కలుగునటయ్యా

నా. రసము-నీరు, గుణము, విషము, వీర్యము. నల-వట్టివేళ్ళు, నలుపుపాకము, కావ్యపాకము. కావ్యపాకములు మూడు. ద్రాక్షా, నారికేళ, కదళీ; రూ. ఎవ్వరు,

ఎవరు, ఎవ్వారు, ఏరు. వ్యా. నిరర్థకము-నిర్ అనుఉపసర్గ నఞ్ అర్థమును తెలుపును. గుణసంయుతులు-తృతీయాతత్పురుషము, సాంస్కృతికము. మంచికూర-కర్మధారయము, ఆచ్ఛికము.

ఉ॥ చాలఁబవిత్రవంశమున సంజనితుండగునేని యెట్టి దు
శ్శీలుని నైన దత్కులవిశేషముచే నొకపుణ్యుఁ డెంతయుం
దాలిమి నుద్ధరించును సుధానిధిఁ బుట్టఁగఁగాదె శంభుఁడా
హాలహలానలంబు గళమందు ధరించుటఁబూని భాస్కరా.

ప. చాలన్, పవిత్రవంశమునన్, సంజనితుండు, అగున్, ఏని, యెట్టిదుశ్శీలునిన్ ఐనన్, తత్కులవిశేషముచేన్, ఒకపుణ్యుడు, ఎంతయున్, తాలిమిన్, ఉద్ధరించున్, సుధానిధిన్, పుట్టన్, కన్, కాదు, ఎ, శంభుడు, ఆహాలహలానలంబు, గళమందు, ధరించుట, పూని, భాస్కరా.

అ. చాలన్=మిక్కిలి, పవిత్రవంశమునన్=పవిత్ర=పరిశుద్ధమయిన వంశమునన్=కులమందు, సంజనితుండు=పుట్టినవాడు, అగునేని=అయినయెడ, ఎట్టి=ఎలాటి, దుశ్శీలునినైనన్=దుష్టస్వభావముకలవానినైనను, తత్కుల...చేన్ తత్=ఆ, కుల=వంశమునందలి, విశేషముచేన్=అతిశయముచేత, ఒకపుణ్యుడు=పుణ్యాత్ముడు, ఎంతయున్=మిక్కిలి, తాలిమిన్=శాంతముతో, ఉద్ధరించును=రక్షించును,

సుధానిధిన్=పాలసముద్రమందు, పుట్టగగాదె=పుట్టుటచేత నేకదా ఆహాలహలానలంబు=ఆహాలహల=విషమునెడు, అనలంబు=అగ్నిహోత్రమును శంభుడు=ఈశ్వరుడు, గళమందు=కంఠమందు, పూని=ప్రయత్నించి, ధరించుట=ధరించడము.

వ్యు. వంశము=అడుగబడునది- శంభుడు=ఇతనివలను సుఖముకలుగును. హాలాహలము=కడుపులో ఒకపరియాయము చీల్చునట్లును యింకొకపరియాయము లేనట్లుండునది- సుధ=సుఖముగా పానముచేయునది. నా. వంశము=వెదురు, మా శంభుడు...శంభువు- వంశము...వంగసము, తాల్మి...తాలిమి. రూ.అ.చె.శ. గళము...గరళము=విషము, (వి) దుశ్శీలుడు- సుశీలుడు- పుణ్యము- పాపము. ప్ర. వి. పుణ్యము=పున్నెము వ్యాచాలన్- అవ్యయము- తుమున్నర్థకము పూనిక్త్వా॥ అవ్య కళ పూనుధా- కృదంతము- పూనిక.

ఉ॥ చేరి బలాధికుం డెఱిఁగి చెప్పిన కార్యము చేయకుండినన్
బోరము ముట్టలేఁ డొక నెపంబున దాఁ జెడు నెట్టి ధన్యుఁడున్.
బోరక పాండుపుత్త్రులకు భూస్థలిభాగము పెట్టుమన్న
కంసారిని గాకుచేసి చెడిపోయెనె కౌరవభర్త భాస్కరా.

ప. చేరి, బలాధికుండు, ఎఱిఁగి, చెప్పినకార్యము, చేయక, ఉండినన్, పోరము, ముట్టలేడు. ఒకనెపంబునన్, తాన్, చెడున్, ఎట్టి, ధన్యుడున్, పోరక, పాండుపుత్త్రులను భూస్థలిన్ భాగము, పెట్టుము, అన్న, కంసారిని, కాకుచేసి, చెడడా, ఆయెనె, కౌరవభర్త, భాస్కరా.

అ. చేరి = సమీపమునకువచ్చి, బలాధికుండు = మిక్కిలి బలముకలవాడు, ఎఱిగి = తెలిసికొని, చెప్పిన = చెప్పినట్టి, కార్యము = పనిని, చేయకుండినన్ = చేయనియెడల ఎట్టిధన్యుడున్ = ఎలాటిసంపన్నుడును, పోరము = తుదను, ముట్టలేడు = పొందడు, ఒక నెపంబునన్ = ఒకదోషముచేత, తాన్ = తాను, చెడన్ = చెడిపోవును, పోరక = యుద్ధముచేయకుండగఁ పాండుపుత్త్రులకు = పాండుకుమారులకు, భూస్థలిభూమిని, భాగము పెట్టుము = విభాగించిఇమ్ము, అన్నకంసారిని = అనిన కృష్ణుని, కాకుచేసి తిరస్కరించి, కౌరవభర్త = దుర్యోధనుడు, చెడడాయెనె = చెడిపోలేదా. (చెంటిపోయెనని అర్థము)

వ్యు. పాండు = తెల్లనిది- పుత్త్రుడు = పుంఅను పేరుగల నరకమునుండి రక్షించు వాడు- వ్యా. కంసారి షష్ఠీతత్పురుషము- విశేష్యము- చెడున్- క్రియ- చెడుధాతువు త॥ ప్ర- ఎ- ధన్యుడు కర్త- నెపము (దేశ్యము)

చ॥ చేసినదుష్టచేష్ట నది చెప్పక నేర్పునగప్పిపుచ్చి తా
మూసినయంతటన్ బయలుముట్టకయుండ దదెట్లు? రాగిపై
పూసినబంగరుం జెదఱిపోఁగడంగిననాఁడు నాటికిన్
దాసిన రాగిగానఁబడదా జనులెల్ల నెఱుంగ భాస్కరా!

ప. చేసినదుష్టచేష్టన్, అది, చెప్పక, నేర్పునన్, కప్పిపుచ్చి, తాన్, మూసినయంతటన్, బయలు, ముట్టక, ఉండదు, అది, ఎట్లు, రాగిపైన్, పూసినబంగరున్, చెదఱి, పోవన్, కడంగినన్, నాడునాటికిన్, దాసినరాగి, కానన్, బడదు, ఆజనులు, ఎల్లన్, ఎఱుంగ భాస్కరా.

అ. భాస్కరా! చేసినదుష్టచేష్టన్=చేసినపాపపుపనిని, చెప్పక=చెప్పకుండగ, నేర్పునన్=తెలివిచేత, కప్పిపుచ్చి=దాచిపెట్టి, తాన్=తాను, మూసినయంతటన్=దాచినను, బయలుపుట్టక=వెలుపలికిరాక, అది, వుండదు, అదెట్లు=అదిఏలాగనగా, రాగిపైన్=రాగిమీద, పూసినబంగరున్=పూతవేసినబంగారము, చెదరిపోవన్=విడిపోవుటకు, కడంగినన్=ప్రారంభించగా, నాడునాటికిన్=నానాటికి, దాసినరాగి=దాగినరాగి, జనులెల్లన్=జనులందఱు, ఎఱుంగన్=దెలుసుకొనునట్లు, కానబడదా=కనుపించదా.

తా. బంగరు-దుర్లభము, శ్రేష్ఠము. రాగి-తద్భవమయినయడ- తామ్రము. దేశ్యముయినయెడ తమిదపైరుకు అర్థము-సంస్కృతమయినయడల అనురాగముకలది, యెరుపుకలది. రూ. బంగరు- బంగారు- బంగారము. వ్యా చేయు+ఇ=చేసి. క్త్వా॥ కళ.

చ॥ తగిలిమదంబుచే నెదిరిఁదన్ను నెఱుఁగక దొడ్డవానితోఁ
బగగొనిపోరుటెల్ల నతిపామరుడై చెడుటింతెకాక తా
నెగడిజయింపనేరఁడది నిక్కము తప్పదు ధాత్రిలోపలన్
దెగి యొకకొండతోఁ దగరుడీకొసి తాఁకిననేమి? భాస్కరా.

ప. తగిలి,మదంబుచేన్,ఎదిరిన్,తన్నున్,ఎఱుంగక,దొడ్డవానితోన్, పగగొని పోరుట, ఎల్లన్, అతిపామరుడు, ఐ, చెడుట, ఇంతెకాక, తాన్, నెగడి, జయింప నేరడు, అది, నిక్కము, తప్పదు, ధాత్రిలోపలన్, తెగి, ఒకకొండతోన్, తగరు, డీకొని, తాకినన్, ఏమి, భాస్కరా!

అ. భాస్కరా! తగిలి=వెంబడించి, మదంబుచేన్=గర్వముచేత, ఎదిరిన్=శత్రువును, తన్నున్=తనను, ఎఱుంగక=తెలిసికొనక, దొడ్డవానితో=గొప్పవానితో, పగగొని=విరోధముబూని, పోరుటెల్లన్=పోట్లాడుటంతయు, అతిపామరుడై=మిగులమూఢుడై, చెడుట=చెడిపోవుటయె, ఇంతెకాక=ఇంతియగాక, తాన్=తాను, నెగడి=బలవంతుడై, జయింప నేరడు=గెలువలేడు, అది=ఆఅపజయము, నిక్కము=యదార్థము, తప్పదు=తప్పిపోదు, ధాత్రిలోపలన్=భూమిలోపల, తగరు=పొట్టేలు, తెగి=సాహసించి, ఒకకొండతోన్=ఒకపర్వముతో, డీకొని=యెదుర్కొని, తాకినన్=తాకినయెడల, ఏమి=ఏమిప్రయోజనము, యేమియులేదనుట.

వ్యు. పామరుఁడు-తెలివిలేనివాడు. ధాత్రి=ధరించునది. నానా. సెగడి=జలములోనుండు ఒకజంతువు, ధాత్రి=పెంపుడుతల్లి, ఉసిరిగచెట్టు. రూ. నిక్కము-నిక్కువము, ధాత్రి-ధరిత్రి. రూ. అ. వె. శ. పామరుఁడు-ముగుడు=మన్మథుడు. వి॥ పగ-చెలిమి. పామరుఁడు-పండితుఁడు.

చ॥ తడవఁగ రాదుదుష్టగుణుఁదత్త్వమెఱుంగక యెవ్వరైన నా
చెడుగుణమిట్లువల్వదనీ చెప్పిన గ్రక్కునఁ గోపచిత్తుఁడై
కడుఁ దెగఁజూచుఁగా మఱుగఁగాగిన తైలము నీటిబొట్టుపై
బడునెడ నాక్షణం బెగసి భగ్గునమండకయున్నె భాస్కరా.

ప. తలపఁగ రాదు, దుష్టగుణుఁడు, తత్త్వము, ఎఱుంగక, ఎవ్వరు, ఐనన్, ఆచెడుగుణము, ఇట్లు, వల్వదు, అని, చెప్పినన్, గ్రక్కునన్, కోపచిత్తుఁడు, ఐ, కడున్, తెగన్; చూచున్, కదా, మఱుగన్, కాగిన తైలము. నీటిబొట్టు, పైన్, పడునెడన్, ఆక్షణంబు, ఎగసి; భగ్గున, మండక, ఉన్నె, భాస్కరా

అ. దుష్టగుణుఁడు=చెడ్డగుణముకలవానిని, తత్త్వము=స్వభావము, ఎఱుంగక=గుర్తెఱుగక, తడవఁగరాదు=వాని తెరువుకు పోఁగూడదు. ఎవ్వరైనన్=ఏమనుష్యుఁడైనను, ఆచెడుగుణము=ఆచెడ్డపనిని, ఇట్లు=ఇటుల, వల్వదు=చేయవద్దు, అనిచెప్పినన్=చెప్పినప్పటికి, గ్రక్కునన్=వేగముగా కోపచిత్తుఁడై=కోపమనస్కుఁడై, కడున్=మిక్కిలి, తెగన్=చంపుటకు, చూచుఁగా=చూచునుకదా?

మఱుగన్=బాగుగా. కాగిన తైలము=కాగిననూనె, నీటిబొట్టు=నీటిచుక్క, పైన్=తనపయిన, పడునెడన్=పడినసమయమున, ఆక్షణంబు=అప్పుడు, ఎగసి=ఎగిరి, భగ్గుమని, మండకయున్నె=మండకయుండునా,

రూ. వల్వదు...వలదు...వద్దు- వ్యా- భగ్గునన్- అనుకరణశబ్దము.

చ॥ తనకుఫలంబులేదని యెదం దలపోయఁడు కీర్తిగోరు నా
ఘనగుణశాలి లోకహితకార్యము మిక్కిలిభారమైన మే
లనుకొని పూను శేషుఁడు సహస్రముఖంబుల గాలిఁగ్రోలి తా
ననిశముమోవఁడె మఱి మహాభరమైనధరిత్రి భాస్కరా!

ప. తనకున్, ఫలంబు, లేదు, అని, ఎదన్, తలపోయఁడు, కీర్తికోరున్, ఆ, ఘనగుణశాలి, లోకహితకార్యము, మిక్కిలి, భారము, ఐనన్, మేలు, అనుకొని, పూను, శేషుఁడు, సహస్రముఖంబులన్, గాలిన్, క్రోలి, తాన్, అనిశము, మోవఁడు, ఎ, మఱి, మహాభరము, ఐన, ధరిత్రి, భాస్కరా.

అ. భాస్కరా! కీర్తి=యశస్సును, కోరున్=కోరునట్టి, ఆఘనగుణశాలి ఆగొప్పగుణములతోకూడినవాఁడు, తనకున్=తనకు, ఫలంబు=లాభము, లేదని=కలుగలేదని, ఎదన్=మనస్సునందు, తలపోయఁడు=చింతింపఁడు, లోకహితకార్యము, లోక=జనులకు, హిత=ఇష్టమయిన, కార్యము=పనిని; మిక్కిలి=మిగుల, భారమైనన్=గొప్పదియైనను, మేలనుకొని=మంచిదనితలఁచి, పూనున్=చేయప్రయత్నించును, శేషుఁడు=ఆదిశేషుఁడు, సహస్రముఖంబులన్=వేయిముఖములచేత, గాలిన్=వాయువును, క్రోలి=భక్షించి, అనిశమున్=ఎల్లప్పుడు, మహాభరమైన=మిక్కిలి బరువుకలదియైన, ధరిత్రిన్=భూమిని, మోవఁడె=మోయుటలేదా?

వి. శేషుఁడు=హరి యితనిమీఁదశయనించును. నా. శేషుఁడు-బలరాముఁడు, ముఖము=ప్రారంభము. వ్యా. శేషుఁడు-కర్త, ధరిత్రి-కర్మ, మోవఁడె-క్రియ. సహస్రము, అమహత్తు, అకారాన్తము, సంఖ్యేయార్థకము.

చ॥ తనకునదృష్టరేఖ విశదంబుగఁ గల్గినఁగాని లేనిచో
జనునకు నెయ్యెడన్ బరులసంపదవల్ల ఫలంబులేదుగా;
కనుఁగవలెస్సగా దెలివిగల్గినవారికిఁగాక గ్రుడ్డికిన్
కనుపడునెట్లు వెన్నెలలుగాయఁగ నందొకరూపు భాస్కరా.

ప. తనకున్, అదృష్టరేఖ, విశదంబుగన్, కల్గినన్, కాని, లేనిచో, జనునకున్, ఎయ్యెడన్, పరులసంపదవల్ల, ఫలంబు, లేదు, కా, కనుగవ, లెస్సగాన్, తెలివి, కల్గినవారికిన్, కాక, గ్రుడ్డికిన్, కనుపడున్, ఎట్లు, వెన్నెలలు, కాయన్, కన్ అందు, ఒకరూపు, భాస్కరా,

అ. తనకున్=తనకు, అదృష్టరేఖ=భాగ్యరేఖ, విశదంబుగన్=స్వచ్ఛముగా, కలిగినగాని=ఉండినకాని, లేనిచో=ఆగీతలేనప్పుడు: జనునకున్=మనుష్యునకు, ఎయ్యెడన్=ఎప్పుడైనను, పరులసంపదవల్ల=ఇతరులభాగ్యమువలన, ఫలంబు=

ప్రయోజనము, లేదు గా=లేదుగదా? కనుగవన్=రెండుకన్నులయందు లెస్సగా=బాగుగా, తెలివి=తేట కల్గినవారికి కాక=ఉన్నవారికితప్ప, గ్రుడ్డికిన్=గ్రుడ్డివానికి, వెన్నెలలు=చంద్రికలు, కాయఁగన్=కాయుచుండగా, అవియున్=ఆవెన్నెలలయందు, ఒకరూపు=ఒకస్వరూపమ్ము, ఎట్లు=ఏలాగు కనుపడున్=కనుపడును.

నా. పగఱు=శత్రువు- (విరుద్ధా), వెన్నెలలు- చీకట్లు వ్యా. కనుపడున్- క్రియ- కనుపడుధా- అకర్మకము- త- ప్ర- ఏ- తనకున్=షష్ఠీవిభక్తి- సర్వనామము- ప్రథమా ఏకవచనము తాను

ఉ॥ తాలిమితోడుతన్ తగవుఁదప్పక నేర్పరియొప్పుతప్పులన్
పాలనసేయుగాకకట నుపాయవిహీనుఁడు సేయనేర్చునే?
పాలును నీరు నేరుపరుపంగ మరాళమెఱుంగుగాక మా
ర్జాలమెఱుంగునె తదురుచారు రసజ్ఞతఁబూన భాస్కరా!

ప. తాలిమితోడుతన్, తగవు, తప్పక, నేర్పరి, ఒప్పుతప్పులన్, పాలనసేయుగాక, అటన్, ఉపాయవిహీనుడు, చేయన్, నేర్చున్, ఎ, పాలును, నీరున్, ఎరుపరుపంగన్, మరాళము, ఎఱుంగున్, కాక, మార్జాలము, ఎఱుంగును, ఎ, తదురుచారురసజ్ఞతన్, పూనన్, భాస్కరా.

అ. భాస్కర! తాలిమితోడుతన్=శాంతముతో, తగవు=న్యాయము, తప్పక=విడిచిపెట్టక, నేర్పరి=తెలివికలవాడు, ఒప్పుతప్పులన్=మంచిచెడ్డలను, పాలనసేయుగాక=విచారించుచుండునుకాని, అటన్=అపనిని, ఉపాయవిహీనుడు=ఆలోచనలేనివాడు, చేయన్=సరిచేయుటకు, నేర్చునె=సమర్థుడగునా?, పాలును=క్షీరమును, నీరును=నీటిని, ఏరుపరుపంగన్=విడదీయుటకు, మరాళము=హంస, ఎఱుంగున్గాక=తెలుసుకొనునుగాని, మార్జాలము=పిల్లి, తదురుచారురసజ్ఞతన్, తత్=ఆహంసయొక్క, ఉరు=గొప్పదియైన, చారు=సుందరమైన, రసజ్ఞతన్=సారస్యమును పూనన్=పూనుటకు, ఎఱుంగునె=తెలుసుకొనునా?

వ్యు. మార్జాలము-ఎలుకలను పట్టియింటిని శుభ్రపరచునది. రూ. మార్జాలము-మార్జారము. వ్యా. ఉపాయవిహీనుడు-మార్జాలము-యీరెండుకర్తలు.

ఉ॥ తాలిమితోడ కూరిమిఁ గృతఘ్నున కెయ్యెడ నుత్తమోత్తముల్
మేలొనరించినన్ గుణము మిక్కిలి కీడగుఁ బాముపిల్లకున్
బాలిడి పెంచినన్ విషము పాయఁగ నేర్చునె దానికోరలం
జాలఁగ నంతకంతకొకచాయను హెచ్చును గాక భాస్కరా.

ప. తాలిమితోడన్, కూరిమిన్, కృతఘ్నునకున్=ఎయ్యెడన్, ఉత్తమోత్తముల్, మేలు, ఒనరించినన్, గుణము, మిక్కిలి, కీడు, అగున్=పాముపిల్లకున్ పాలు, ఇడి, పెంచినన్, విషము. పాయన్, కన్, నేర్చునా, ఎ, దానికోరలన్, చాలన్, కన్, అంతకంతకున్, ఒకచాయను, హెచ్చును, కాక, భాస్కరా,

అ. తాలిమితోడుతన్=శాంతముతో, కూరిమిన్=అపేక్షచేత, ఉత్తమోత్తముల్=మిక్కిలిమంచివారు, కృతఘ్నునకున్=చేసినఉపకారమునుమరిచినవానికి, ఎయ్యెడన్=ఎప్పుడైనను, మేలొనరించినన్, మేలుచేసినయడల, గుణము=ఆమేలువలనకలిగినఫలము, మిక్కిలి=అధికముగా, కీడు=అపాయము, అగున్=అగును, పాముపిల్లకున్=చిన్నపామునకు, పాలిడి=పాలుపోసి, పెంచినన్=సాకినయెడల, దానికోరలన్=దానిపండ్లయందలి, విషము, అంతకంతకున్=క్రమముగా, చాలగన్=మిక్కిలి, ఒకచాయన=ఒకకాంతిని, హెచ్చును గాక=వృద్ధిపొందును గాని, పాయగనేర్చునే=విడిచిపెట్టునా? (విడిచిపెట్టదు.)

వ్యు. కృతఘ్నుడు-చేసినమేలుమరచువాడు. విషము-దేహమునకువ్యాపించునది. నా. విషము-వసనాభి, ఉదకము. వ్యా. కృతఘ్నుడు-ద్వితీయాతత్పురుషము. పాలిడి (పాలు+ఇడి) ఉకారమునకు సంధినిత్యము.

చ॥ తెలియనికార్యమెల్లఁ గడతేర్చుట కొక్కవివేకిఁ జేకొనన్
వలయు నటైనఁ దిద్దుకొనవచ్చుఁ బ్రయోజనమాంద్యమేమియుఁ
గలుగదు ఫాలమందుఁ దిలకంబిడునప్పుడు చేతనద్దమున్
గలిగినఁ జక్కఁ జేసికొనుఁ గాదె నరుండది చూచి భాస్కరా!

ప. తెలియనికార్యము, ఎల్లదక్, కడతేర్చుటకు, ఒక్కవివేకిన్, చేకొనన్, వలయున్, అట్టు, ఐనన్, దిద్దుకొనవచ్చున్, ప్రయోజనమాంద్యము, ఏమియున్, కలు-

గదు, ఫాలమందుఁ, తిలకంబు, ఇడునప్పుడు, చేతన్, అద్దముఁ, కలిగినన్, చక్కన్, చేసికొనుఁ, కాదు, ఎ, నరుండు, అది, చూచి, భాస్కరా.

అ. భాస్కరా! తెలియని=తెలియనట్టి, కార్యము=పనిని, ఎల్లన్=సమస్తమును, కడతేర్చుటకు=నెరవేర్చుటకు, ఒక్కవివేకిన్=ఒక తెలివిగలవానిని, చేకొనవలయున్=దగ్గరకుచేర్చవలయును, అట్లైనన్=అలాదగ్గరకుతీసుకున్నయడల, దిద్దుకొనవచ్చున్=తనపనిని చక్కగచేసికొనవచ్చును, ప్రయోజనమాంద్యము=పనికిఅలస్యము, ఏమియున్=ఏమాత్రమయినను, కలుగదు=కలుగనేరదు, ఫాలమందు=ముఖమందు, తిలకంబు=బొట్టును, ఇడునప్పుడున్ = పెట్టుకొనునప్పుడు, చేతిన్=చేతియందు, అద్దమున్=దర్పణమును, కలిగినన్=కలిగియున్నయడల, అది=ఆయద్దమును, చూచి, నరుండు=మనుష్యుడు, చక్కన్=చక్కగా, చేసికొనుగాదె=చేసికొనునుగదా.

తా. ఫాలము-నాగటికఱ్ఱు. తిలకము-తిలకవృక్షము, తిలకమనుపేరుగల ఏనుగు. వ్యా. చేతన్-ఔపవిభక్తికాంతము. ప్రయోజనమాంద్యము-షష్టి. త. విశేష్యము, అమహద్వాచకము, ప్రథమావిభక్తి.

ఉ॥ దక్షుడులేనియింటికిఁ బదార్థము వేరొకచోటనుండి వే
లక్షలువచ్చుచుండినఁ బలాయనమైచనుఁ గల్లకాదు ప్ర
త్యక్షము వాఁగులుఁ వరదలన్నియువచ్చిన నీరునిల్చునే
యక్షయమైన గండి తెగినట్టి తటాకములోన భాస్కరా!

ప. దక్షుడు, లేనియింటికిన్, పదార్థము, వేరొకచోటన్, ఉండి, వేలక్షలు, వచ్చుచుండినన్, పలాయనము, ఐ, చనున్, కల్లకాదు, ప్రత్యక్షము, వాగులున్, వరదలు, అన్నియున్, వచ్చిన, నీరు, నిల్చును, ఎ, అక్షయము, ఐన, తగినట్టి, తటాకములోనన్, భాస్కరా.

అ. దక్షుడు=సమర్థుఁడు; లేనియింటికిన్=లేనిమందిరమునకు, పదార్థము=ధనము, వేరొకచోటనుండి=యింకొకప్రదేశమునుండి, వేలక్షలు=వేయిలక్షలు, (కోటిపరిమితి) వచ్చుచుండినన్=వచ్చుచున్నను, పలాయనమై=పరుగెత్తినదై, చనున్=పోవును, కల్లకాదు=అబద్ధముకాదు, ప్రత్యక్షము=దృష్టాంతమె, వాగులున్=చిన్నసెలయేటులును, వరదలన్నియు=వెల్లువలన్నియు, వచ్చినన్=వచ్చినప్పటికి, అక్షయ

మైన=పెద్దదిఅయిన, గండి=బలము, తెగినట్టి=తెగిపోయిన, తటాకములోనన్=చెరువులో, నీరు=జలము, నిల్చునే=ఉండునా.

వ్యు. అక్షయము-నశించనది. తటాకము-వంకరగాగట్టునుపొందియుండునది. నా. దక్షుడు-ఒక పేరుకలవాడు. రూ. తటాకము-తడాగము (ఏరు) ప్రత్యక్షము-పరోక్షము. వ్యా. నిలుచున్-క్రియ. నిలుచుధా-అకర్మకము. త. ప్ర. ఏ. నీరు-కర్త. అక్షయమున షష్ఠీతత్పురుషము; విశేషణము.

ఉ. దానపరోపకారగుణధన్యత చిత్తములోన నెప్పుడున్
లేని వివేకశూన్యునకు లేములు వచ్చినవేళ సంపదల్
పూనినవేళ నొక్క సరిపోలును జీకునకర్ధరాత్రియం
దైన నదేమి పట్టపగలైన నదేమియు లేదు భాస్కరా.

ప. దానపరోపకారగుణధన్యత, చిత్తములోనన్, ఎప్పుడున్, లేని, వివేకశూన్యునకున్, లేములు, వచ్చినవేళన్, సంపదల్, పూనినవేళన్, ఒక్కసరిపోలును, చీకునకున్, అర్ధరాత్రియందు, ఐనన్, అది, ఏమి, పట్టపగలు, ఐనన్, అది, ఏమియు, లేదు, భాస్కరా.

అ. దాన...ధన్యత, దాన=ధర్మముచేయుట, పర=ఇతరులకు, ఉపకార=ఉపకారమును చేయడమనె, గుణ=సద్గుణములచేతనైన, ధన్యత=ధన్యత్వమును, చిత్తములోనన్=మనస్సునందు, ఎప్పుడున్=ఎవేళను, లేని=లేనట్టి, వివేకశూన్యునకు=తెలివిలేనివానికి, లేములు=దరిద్రములు, వచ్చినవేళన్=వచ్చినసమయమునను, సంపదన్=భాగ్యములు, పూనినవేళ్ళన్=క్రమ్ముకొనినప్పుడును, ఒక్కసరిపోలును=ఒక్కవిధముగానేయుండును, చీకునకున్=గ్రుడ్డివానికి, అర్ధరాత్రియందు=నడురేయియందు, అయినన్=అయినప్పటికి, అది, ఏమి=ఏమిఫలము, పట్టపగలయినన్=మధ్యాహ్నమయినను, అది=అది, ఏమి=ఏమిఫలము. (ఏమియు లేదనుట).

నా. దానము-మదము, చీకు-నిస్సారము. రూ. పగలు-పవలు, రాత్రి-రాతిరి. వ్యా. లేదు క్రియ, కలుగు ధా, వ్య. ప్ర. ఏ. అర్ధరాత్రి, పట్టపగలు,కర్మధారయసమాసములు, మొదటిది సాంస్కృతికము, రెండవది ఆచ్ఛికము.

ఉ. దానముసేయఁగోరిన వదాన్యునకీయఁగ శక్తిలేనిచో
నైనఁ బరోపకారమునకై యొకదిక్కునఁదెచ్చియైన నీ
బూనును మేఘుఁడంబుధికిఁబోయి జలంబులఁదెచ్చి యీయఁడే
వాన సమస్తజీవులకు వాంఛితమింపెసలార భాస్కరా.

ప. దానము, చేయుఁడు, కోరిన, వదాన్యునకున్, ఈయన్, కన్, శక్తిలేనిచోన్, ఐనన్, పరోపకారమునకు, ఐ, ఒకదిక్కునన్, తెచ్చి, ఐనన్, ఈన్, పూను, మేఘుఁడు, అంబుధికిన్, పోయి, జలంబులన్, తెచ్చి, ఈయుఁడు, ఎ, వాన, సమస్తజీవులకు, వాంఛితము, ఇంపెసలు, ఆరన్, భాస్కరా.

అ. భాస్కరా, దానము=ధనమును, చేయన్=చేయుటకు, కోరిన=అపేక్షించిన, వదాన్యునకున్=దాతకు, ఈయుగన్=యిచ్చుటకు, శక్తి=సామర్థ్యము, లేనిచోనయినన్=లేనప్పటికి, పరోపకారమునకై, పర=ఇతరులకు, ఉపకారమునకై=మేలుచేయుటకొరకై, ఒకదిక్కునన్=ఒకమూల, తెచ్చిఅయినన్=తీసికొనివచ్చి అయినను, ఈన్=ఇచ్చుటకు, పూనును, మేఘుఁడు, అంబుధికిన్=సముద్రమునకు, పోయి=వెళ్ళి, జలంబులన్=ఉదకములను, తెచ్చి, వానన్=వర్షమును, సమస్త జీవులకున్=సకలజంతువులకు, వాంఛితము=కోరిక, ఇంపెసలారన్=సఫలమగునట్లుగా, ఈయఁడే=ఇవ్వఁడా.

వు. వదాన్యుఁడు - బాగుగామాటలాడువాఁడు. నానా. జలము-కరిపేరు.

వ్యా. పూనును క్రియ, పూను-ధా, త. ప్ర. ఏ. వదాన్యుఁడు-కర్త. సమస్తజీవులు-కర్మధారయసమాసము-విశేష్యము.

ఉ. దానముసేయనేరని యధార్మికు సంపద యుండియుండియుఁన్
దానె పలాయనంబగుట తథ్యము బూరుగుమ్రానుగాచినన్
దానిఫలంబులూరక వృథాపగిఁపోవవె నెండిగాలిచే
గానలలోన నేమిటికిగాక యభోజ్యముగాట భాస్కరా.

ప. దానము, చేయ నేరని, అధార్మికుసంపద, ఉండి, ఉండియున్, తాను, ఎ, పలాయనంబు, అగుట, తథ్యము, బూరుగుమాను, కాచినన్, దానిఫలంబులు, ఈ

రక, వృథా, పడిపోవవు, ఎ, ఎండి, గాలిచేన్, కానలలోనన్, ఏమిటికిన్, కాక, అభోజ్యములు, ఔట, భాస్కరా.

అ. దానము = ధర్మము, చేయనేరని = చేయలేని, అధార్మికుసంపద = మొండివానిభాగ్యము, ఉండిఉండియున్ = ఉన్నప్పటికి, తానె = తనకు తానె, పలాయనంబగుట = పరుగెత్తిపోవుట, తథ్యము = నిజము, బూరుగుమాను = బూరుగుచెట్టు, కాచినన్ = కాయలు కాచినను, దానిఫలంబులు = ఆ చెట్టుయొక్క పళ్ళు, అభోజ్యములు = భక్షింపతగనివి, ఔటన్ = కాబట్టి, ఊరక = యేమియులేక, వృథా = వ్యర్థముగా, ఎండి, గాలిచేన్ = వాయువుచేత, కానలలోనన్ = అరణ్యములలో, ఏమిటికిగాక = యెందుకున్నూ ఉపయోగింపక, పడిపోవవె = పడిపోవుట లేదా.

వ్యా. కాననము-జలముప్రాణముకలది. నా. కాన (తద్భవమైనయడవిఅడవి) దేశ్యమయినకనుక అను నర్థము చెప్పను. రూ. మాను-మ్రాను, కానలు-కాననములు వ్యా. పడిపోవవు-పడు-ధా. వ్య. ప్ర. బ. ఫలంబులు-కర్తృపదము.

చ. నడవక చిక్కి లేమియగునాడు నిజోదర పోషణార్థమై
యడిగిభుజించుటల్ నరులకారయ వ్యంగ్యముకాదు పాండవుల్
గడుబలశాలు రేవురు నఖండవిభూతిఁ దొలంగి భిక్షముల్
గుడువరె? యేకచక్రపురిఁ గుంతియుదారొకచోట భాస్కరా.

ప. నడవక, చిక్కి, లేమి, అగునాడు, నిజోదరపోషణార్థము, ఐ, అడిగి, భుజించుటల్, నరులకున్, అరయన్, వ్యంగ్యము, కాదు, పాండవుల్, కడు, బలశాలురు, ఏవురున్, అఖండవిభూతిన్, తొలంగి, భిక్షముల్, కుడువరు, ఏ, ఏకచక్రపురిన్, కుంతి, యున్, తారు, ఒకచోటన్, భాస్కరా.

అ. భాస్కరా. నడువక = సంసారము జరుగక, చిక్కిన్ = కృశించి, లేమి = దరిద్రము, అగునాడు = సంప్రాప్తమైనరోజున, నిజ...మై, నిజ = తనయొక్క, ఉదర = పొట్టను, పోషణార్థమై = పోషించుకొనుటకై, అడిగి = యాచించి, భుజించుటల్ = భక్షించడములు, నరులకున్ = మనుష్యులకు, అరయన్ = విచారించగా, వ్యంగ్యముకాదు = నింద్యముకాదు, కడున్ = మిక్కిలి, బలశాలురు = బలముతోకూడినవారును, ఏవురున్ = అయుదుగురును అయిన, పాండవుల్ = పాండుపుత్రులయిన ధర్మరాజ భీమార్జునన

కులసహదేవులు, అఖండవిభూతిన్, అఖండ=సంపూర్ణమైన, విభూతిన్ = భాగ్యమును, తొలంగి = వదలిపెట్టి, కుంతియున్ = కుంతీదేవియును, వారును = ఆపాండవులున్ను, ఏకచక్రపురిన్, ఏకచక్ర=ఏకచక్రమనే పేరుగల, పురిన్ = పట్టణమందు, భిక్షముల్ = మధూకరాన్నములు, ఒకచోటన్=ఒకప్రదేశమందు, కుడువరే=తినలేదా.

వా. వ్యంగ్యము-అర్థాంతరము. రూ. కుంతి-కొంతి. ప్రవి. భిక్షము-బిచ్చము. వ్యా. యు. సు. ఈరెండు సముచ్చయములు, ఏకచక్రపురికిన్- సప్తమీవిభక్తి, రూపకసమాసము.

పురాణము. పూర్వము ధృతరాష్ట్రుని ఆజ్ఞాప్రకారము ధర్మరాజాదులు కుంతీదేవియు కాశిలో క్రొత్తగాకట్టించిన లక్కయింటిలో నివాసముచేసిరి. ఇదివరకు పాండవులను చంపించుటకు దుర్యోధనుడు యెన్నియో ఉపాయములు చేయుచుండెను. లక్కయింటిలోనుండగ దానిని కాల్చుటకు దుర్యోధనుడు కొందరిని నియమించెను. విదురుని కీసంగతి తెలిసి పాండవులకు చెప్పించగా ఒక అర్ధరాత్రియందు ఆయిల్లును తగలపెట్టనున్న దుష్టులున్ను ఆయింటిలోనే నిద్రించుచుండ భీముడు జననీ సోదరులను భుజముమీద యెక్కించికున్నవాడై యిల్లు తగలపెట్టి తెల్లవారుసరికి ఒకఅరణ్యముకు తీసుకునివెళ్ళెను. మేల్కాంచి వారందరు యీఅద్భుతమును కొనియాడిరి. అప్పుడు వారు బ్రాహ్మణవేషధారులయి ఏకచక్రపురిలో కొన్నిరోజులు నివసించిరి.

చ|| నుడువులనేర్పుచాలని మనుష్యుడెఱుంగక తప్పనాడినన్
గడుఁగృపతోఁ జెలంగుదురుగాని యదల్పరు తజ్ఞులెల్లఁ ద
ప్పడుగులువెట్టుచున్నడచునప్పుడు బాలునిముద్దుసేయఁగాఁ
దొడగుదురింతెకాని పడఁద్రోయుదురే? యెవరైన భాస్కరా!

ప. నుడువులన్, నేర్పు, చాలని, మనుష్యుడు, ఎఱుంగక, తప్పన్, ఆడినన్, కడున్, కృపతోన్, చెలంగుదురు, కాని, అదల్పరు, ఎల్లన్, తప్పడుగులు, పెట్టుచున్, నడచునప్పుడున్, బాలుని, ముద్దుసేయన్, కాన్, తొడగుదురు, ఇంతె, కాని, పడన్, త్రోయుదురు, ఎ, ఎవరు, ఐనన్, భాస్కరా.

అ. నుడువులన్=మాటలయందు, నేర్పు=తెలివి, చాలని, మనుష్యుడు, ఎఱుంగక=తెలియకపోవక, తప్పన్=తప్పునట్లు, ఆడినన్ = మాట్లాడినను, కడున్=మి

క్కులి, కృపతోఁ=దయతో, తజ్ఞులెల్లఁ=విద్వాంసులందరు, చెలంగుదురుగాని=సంతోషించెదరుగాని, అదల్పరు=కోపపడరు, తప్పటడుగులు=తప్పటడుగులు, పెట్టుచుఁ=వేయుచు, నడచునప్పుడు=నడచుసమయమున, బాలుని=పిల్లవానిని, ముద్దుసేయగాఁ=ముద్దుపెట్టుకొనుటకు, తొడంగుదురు=ప్రారంభింతురు, ఇంతెకాని=ఇంతియగాని, ఎవ్వరైనఁ=ఎవ్వరైనను, పడద్రోయుదురె=పడద్రోతురా.

రూ. అ. మనుష్యుడు-మనుష్యధర్మడు-కు బేరుడు-బాలుడు-బాల-స్త్రీ. బె. శ. కొబ్బరిచెట్టు-ఎరు-తజ్ఞులు-అజ్ఞులు, బాలుడు-వృద్ధుడు.

వ్యా. కృపతోఁ + చెలంగుదురు=కృపతోఁజెలంగుదురు, ద్రుతప్రకృతికములమీది క చ ట త ప ల కు క్రమముగా గ స డ ద బ లు నిత్యముగా నగును. అనుసూత్రముచే రూపసిద్ధి సం॥ వ్యా 44 పు. 18 సూ. చెలంగుదురు. క్రియ చెలంగు ధా. త, ప్ర. బహువచనము. అకర్మకము తజ్ఞులు క ర్త. పడద్రోయుదురు + ఎ=పడద్రోయుదురె. ఉకారమునకు సంధి నిత్యము 43 పె 9 సూ ఇక్కడ ఏ కారము వ్యతిరేకమును చెప్పును. ఎవరు-ఇది సర్వనామము మాహద్వాచకము మహతీవాచకమును అగును.

ఉ. నేరిచిబుద్ధిమంతుఁడతి నీతివివేకము దెల్పినం జెడం
గారణమున్నవానికది కైకొనకూడదు నిక్కమే దురా
చారుడు రావణాసురుడసహ్యమునొందడె చేటుకాలముం
జేరువయైననాడు నిరసించి విభీషణుబుద్ధి భాస్కరా.

ప. నేరిచి, బుద్ధిమంతుడు, అతినీతివివేకముఁ, తెల్పినఁ, చెడఁ, కారణము, ఉన్నవానికిఁ, అది, కైకొనఁ, కూడదు, నిక్కము, ఎ, దురాచారుడు, రావణాసురుడు, అసహ్యముఁ, ఒందడు, ఎ, చేటుకాలము, చేరువ, ఐననాడు, నిరసించి, విభీషణుబుద్ధిఁ, భాస్కరా.

అ. బుద్ధిమంతుడు=జ్ఞానముకలవాడు, నేరిచి=తెలిసికొని, అతినీతి వివేకముఁ, అతి=మిక్కిలి, నీతి=న్యాయముయొక్క=, వివేకముఁ=తెలివిని, తెల్పినఁ=తెల్పినప్పటికి, చెడఁ=నశించుటకు, కారణము=హేతువు, ఉన్నవానికి, అది=ఆ న్యాయము, కైకొనఁ=గ్రహించుటకు, కూడదు=ఇష్టముండదు, నిక్కమె=నిజమె, దురాచారుడు=దుర్మార్గమయిన అచారముగల, రావణాసురుడు, చేటుకాలము=

నశించు కాలము, చేరువఅయిననాడు=దాపునకువచ్చినపుడు, విభీషణుబుద్ధిన్ = తమ్ముఁడగు విభీషణునియొక్క మాటను, నిరసించి=తిరస్కరించి, అసహ్యముఁన్ = సహింపశక్యముగాని కష్టమును, పొందడే=పొందలేదా.

వ్యా. రావణుఁడు-రావము (ధ్వని) చేయువాఁడు. కైలాసపర్వతమును ఎత్తినపుడు యితనిపేరును సంపాదించుకొన్నెను. విభీషణుఁడు-భయము కలుగచేయని వాఁడు. నానా. బుద్ధి-ఇది అంతఃకరణవృత్తులు నాలుగింటిలో నొకటి. మనో, బుద్ధి, చిత్త, అహంకారములు-యీ నాలుగు అంతఃకరణవృత్తులు. ఇది పండ-మేధ-చార్వి-సృహతి-ప్రౌతి-ఋత్వరి-అను నారువిధములు కలది. బుద్ధిగుణములు యెనిమిది. శుశ్రూష-శ్రవణము-గ్రహణము-ధారణము-ఊహము-అపోహము-అర్థవిజ్ఞానము-తత్త్వజ్ఞానము. సూ. అ. వె. శ. కాలము=కాలుఁడు-యమధర్మరాజు-(విను) దురాచారుఁడు-సదాచారుఁడు.

చ॥ నలిగినవేళ నెంతటిఘనుండును దన్నొకరొక్కనేర్పుతో
నగపడి ప్రోదిసేయక తనంతటబల్మికిరాఁడు నిక్కమే
జగమున నగ్నియైన గడుసన్నగిలంబడియున్న నింధనం
బెగయగద్రోచి యూదకమఱెట్లురవుల్కొనసేర్చు భాస్కరా!

ప. నలిగినవేళన్, ఎంతటి, ఘనుండు, ను, తన్ను, ఒకరు, ఒక్కనేర్పుతోన్, అగపడి, ప్రోది, చేయక, తనంతటన్, బల్మికి, రాఁడు, నిక్కము, ఎ. జగమునన్, అగ్ని, ఐనన్, కడు, సన్నగిలంబడియున్నన్, ఇంధనంబు, ఎగయగన్, ద్రోచి, ఊదక, మఱి, ఎట్లు, రవుల్కొనన్, నేర్చున్, భాస్కరా.

అ. నలిగినవేళన్=దరిద్రముతో నలిగియున్నప్పుడు, ఎంతటిఘనుండును=యెంతగొప్పవాఁడైనను, తన్నున్=తనను, ఒకరు=యింకొకరు, ఒక్కనేర్పుతోన్=తెలివితో, అగపడి=కనుపించి, ప్రోదిసేయక=రక్షింపకుండగ, తనంతటన్=తనకుతాను, బల్మికిరాఁడు=బలమునుపొందఁడు, నిక్కము=నిజము, ఏజగమునన్=ఏలోకమందైనను, అగ్నియైనన్=అగ్నిహోత్రుఁడైనను, కడున్=మిక్కిలి, సన్నగిలంబడియున్న=సన్నపడిపోయినప్పుడు, ఇందనంబున్=కట్టెను, ఎగయగన్ద్రోచి=ఎగదోసి, ఊదక=ఊదకుండగ, మఱెట్లు=మరేలాగున, రవుల్కొనసేర్చున్=మండుటకుప్రారంభించును? (మండదనుట.)

రూ. గులిగిన-నలిగిన. వ్యా. ఊదక. వ్య. క్త్వా. అ. భావార్థకము ప్రతి. అసమాపకము.

ఉ॥ పండితులైనవారు దిగువందగనుండగ నల్పుఁడొక్కఁ డు
ద్దండతఁబీఠమెక్కిన బుధప్రకరంబుల కేమియెగ్గగుఁ
గొండొకకోఁతి చెట్టుకొనకొమ్మలనుండగ గ్రింద గండభే
రుండ మదేభసింహనికురంబములుండవె? చేరి భాస్కరా!

ప. పండితులు, ఐనవారు, దిగువన్, తగన్, ఉండఁగ్, కన్, అల్పుడు, ఒక్కఁడు, ఉద్దండతన్, పీఠము, ఎక్కినన్, బుధప్రకరంబులకున్, ఏమి, ఎగ్గు, అగున్, కొండొకకోఁతి, చెట్టుకొనకొమ్మలన్, ఉండన్, కన్, క్రింద, గండభేరుండమదేభసిం హనికురంబములు, ఉండవు, ఎ. చేరి, భాస్కరా.

అ. పండితులు=విద్వాంసులు, అయినవారు=అయినట్టిమనుష్యులు; దిగువన్=క్రిందిభాగమున, తగన్=తగునట్లు, ఉండగన్=ఉండగా, ఒక్కఁడు=ఒకడయిన, అల్పుడు=నీచుడు, ఉద్దండతన్=క్రూరత్వముచేత, పీఠము=సింహాసనమును, ఎక్కినన్=ఎక్కికూరుచున్నను, బుధప్రకరంబులకున్, బుధ=విద్వాంసులయొక్క, ప్రకరంబులకున్=సమూహములకు, ఏమి, ఎగ్గు=గీడు, అగున్=అగును, కొండొక=ఒకానొక, కోతి=వానరము, చెట్టుకొనకొమ్మలన్=చెట్టుయొక్క కొటారికొమ్మలయందు, ఉండగన్=ఉండ, క్రింద=అధోభాగమున, గండ...బులు, గండభేరుండ=గండభేరుండపక్షులయొక్క, మద=మదించిన, ఇభ=ఏనుగులయొక్క, సింహ=సింహములయొక్క, నికరంబములుఙ్ సమూహములు, చేరి=కూడుకొని, ఉండవే=నివసింపవా?

వ్య. పండితులు-జ్ఞానముకలవారు. సింహము-హింసచేయునది. నా. పీఠము-మఠాధికారిస్థానము. బుధులు-దేవతలు. కొమ్మ-స్త్రీ. సింహము-ఒకరాశి. రూ. అ. శ. ప్రకరంబులు- కరంబులు=చేతులు. ఇభము- ఇభ్యుడు=ధనవంతుడు. వి. రు. పండితులు-పామరులు, కొన-మొదలు-ఎగ్గు-లగ్గు. వ్యా, పీఠము+ఎక్కినన్, అచేతనవాచకము కర్మ అయినప్పుడు కర్మకైకల్పికముగా ప్రథమయగును. పీఠమెక్కినన్, పీఠము నెక్కినన్, ఉండవె క్రియ. ఉండుధా. వ్య. ప్ర. బ. నికరంబములు. కర్తృపదము.

ఉ. పట్టుగనిక్కుచుం మదముపట్టి మహాత్ముల తూలనాడినం
బట్టినకార్యముల్ చెడును బ్రాణముపోవు నిరర్థదోషముల్
పుట్టుమహేశుగాదని కుబుద్ధినొనర్చిన యజ్ఞతంత్రముల్
ముట్టకపోయి దక్షునికి మోసము వచ్చెగదయ్య భాస్కరా.

ప. పట్టుగన్, నిక్కుచున్, మదముపట్టి, మహాత్ములన్, తూలనాడినన్, పట్టినకార్యముల్ చెడును, ప్రాణము, పోవు, నిరర్థదోషముల్, పుట్టు, మహేశున్, కాదు, అని, కుబుద్ధిన్, ఒనర్చిన యజ్ఞతంత్రముల్, ముట్టక, పోయి, దక్షునికిన్, మోసము వచ్చెన్, కదా, అయ్యా, భాస్కరా.

అ. పట్టుగన్=పట్టుదలతో, నిక్కుచున్=విరుచుకొనుచు, (నీల్గుచు) మదముపట్టి, మహాత్ములన్=గొప్పవారిని, తూలనాడినన్=తిరస్కరించినయెడల, పట్టిన=తానుపట్టిన, కార్యముల్=పనులు, చెడును=చెడిపోవును, ప్రాణము=జీవము, పోవు=పోవును, నిరర్థదోషముల్, నిరర్థ=ప్రయోజనము లేకపోవడమను, దోషముల్=దోషములు, పుట్టు=కలుగును, మహేశున్=సాంబమూర్తిని, కాదని=తిరస్కరించి, కుబుద్ధిన్=కుత్సితపుబుద్ధిచేత, ఒనర్చిన=చేసినట్టి, యజ్ఞతంత్రముల్, యజ్ఞ=యాగమందలి, తంత్రముల్=చేయతగినపనులు, ముట్టకపోయి=నెరవేరక, దక్షునికిన్=దక్షప్రజాపతికి, మోసము=వంచన, వచ్చెకదయ్యా=సంభవించెనుకద

నా. దోషము-చేయి, దక్షుడు-సమర్థుడు. వ్యా. మహాత్ములన్ ద్వితీయావిభక్తి, వి. శే. ష్య. బహువ్రీహి. మహేశున్-ద్వి. కర్మధా. విశేష్యము. పోయి-అవ్య-క్త్వా-పోవు-ధా, వచ్చెన్-క్రియ. వచ్చు-ధా, ప్ర-ఏ-మోసము కర్త. ముట్టక-ముట్టు-ధా. వ్య-క్త్వార్థకము. భావము ముట్టి.

పురాణగాథ. దక్షప్రజాపతి యొకదినమున తనకుమారితెను జూడబోయెను ఈశ్వరుడు జపగృహములోనుండబట్టి మామగారినియెదుర్కొని గౌరవింపకపోయెను. అందుకు దక్షుడు కోపపడి యీశ్వరుడు సమాధిలోనున్నాడని తెలుసుకొనక తనను అవమానించినాడని నిందించుచు తానుపిలువవచ్చిన యజ్ఞముకు పిలువకయె వెళ్ళిపోయెను. అందువలన ఈశ్వరుడాయవమానముసహింపక వీరభద్రునిపుట్టించి దక్షునియింటికి పంపగా కోపముతో వెళ్ళి దక్షయజ్ఞధ్వంసముచేసి దక్షుని చంపెను.

చ. పరహితమైన కార్యమతిభారముతోడిదియైనఁబూను స
త్పురుషుడు లోకముల్ పొగడ బూర్వమునందొక రాల
వర్షముల్ గురియఁగఁజొచ్చినన్ గదిసి గొబ్బున గోజనరక్షణార్థమై
గిరి నొకకేల నెత్తె నట కృష్ణుడు ఛత్రముభాతి భాస్కరా.

ప. పరహితము, ఐనకార్యము, అతిభారముతోడిదియైనన్, పూను, సత్పురుషుడు, లోకముల్, పొగడన్, పూర్వమునందున్, ఒక, రాలవర్షముల్, గురియన్, కన్, చొచ్చినన్, కదిసి, గొబ్బునన్, గోజనరక్షణార్థము, ఐ, గిరిన్, ఒకకేలన్, ఎత్తెన్, అట, కృష్ణుడు, ఛత్రము, భాతి, భాస్కరా.

అ. పరహితమయిన, పర=ఇతరులకు, హితమైన=ఇష్టమయిన, కార్యము=పని, అతిభారముతోడిదియైనన్, అతి=మిక్కిలి, భారముతోడిదియైనన్=కష్టముతోకూడుకొనినదైనను, సత్పురుషుడు=సజ్జనుడు, లోకముల్=జనము, పొగడన్=కొనియాడునట్లుగా, పూనన్=చేయప్రయత్నించును, పూర్వమునందున్=ద్వాపరయుగమున, ఒకరాలవర్షముల్=ఒకరాలవానను, గురియగజొచ్చినన్=గురిపించుటప్రారంభించగా, కదిసి=డాయంజని, గొబ్బునన్ వేగముగా, కృష్ణుడు=గోపాలకృష్ణుడు, గోజనరక్షణార్థమై, గో=గోవులయొక్క, జన=జనులయొక్క, రక్షణార్థమై=రక్షించుటకొరకు, గిరిన్=పర్వతమును, ఒకకేలన్=ఒకచేతితో, ఛత్రముభాతి=గొడుగువలె, ఎత్తెనట=పైకెత్తెనట.

వ్యు. కృష్ణుడు-శత్రువులన సంహరించువాడు-ఛత్రము- నీడనుయిచ్చునది.

సా. గో-కిరణము. వ్యా. పూను-క్రియ- పూను-ధాతువు-ప్రే. పూనుచు-తుము దార్థకావ్యయము-టాలు-కొన్ని యకారాంతశబ్దములకొన యికారమునకు లుకారము వచ్చును. భాతి-ఉపమావాచకము-భాతి-వలె-బలె-భంగి-రీతి-చాడ్పున మొదలయినవి

పు. పూర్వకాలమున గొల్లలందరు ఇంద్రయాగము చేయుచుండిరి. ఆయాగమున కృష్ణుడు విఘ్నముచేయగా దేవేంద్రుడు కోపించినవాడై ఏడహోరాత్రములు గోపాలకులను కష్టపెట్టుటకు రాళ్ళవానకురిపించెను. అప్పుడు కృష్ణుడు ఒకపర్వతమును గొడుగువలె పట్టినవాడై దానిక్రింద సమస్తమైన గోపాలకులనువుంచి వారిప్రాణములు కాపాడెను.

• పలుచనిహీనమానవుఁడు పాటిదలంపక నిష్ఠురోక్తులం
బలుకుచునుండుఁగాని మతిభాసురుఁడైన గుణప్రపూర్ణుఁ డ
ప్పలుకులఁ బల్కఁబోవఁడు నిబద్ధిగ నెట్లన వెల్తికుండఁ దాఁ
దొలకుచునుండుఁగాని మఱి దొల్కునె నిండుఘటంబు భాస్కరా.

ప. పలుచని హీనమానవుఁడు, పాటి, తలంపక, నిష్ఠురోక్తులన్, పలుకుచున్, ఉండున్, కాని, మతిభాసురుఁడు, ఐన, గుణప్రపూర్ణుఁడు, అప్పలుకులన్, పల్కన్, పోవఁడు, నిబద్ధిగన్, ఎట్లు, అనన్, వెల్తికుండ, తాన్, తొలకుచున్, ఉండున్, కాని, మఱి, తొలుకును, ఎ, నిండుఘటంబు, భాస్కరా.

అ. పలుచని=చులకనైన, హీనమానవుఁడు=తక్కువమనుష్యుఁడు, పాటి=న్యాయమును, తలంపక=విచారముచేయక, నిష్ఠురోక్తులన్, నిష్ఠుర=కఠినమయిన, ఉక్తులన్=వాక్యములను, పలుకుచునుండుఁగాని=మాట్లాడుచునుండుఁగాని, మతిభాసురుఁడయిన, మతి=బుద్ధిచేత, భాసురుఁడైన=ప్రకాశించువాఁడయినట్టి, గుణప్రపూర్ణుఁడు, గుణ=సద్గుణములచే, ప్రపూర్ణుఁడు=నిండిన మనుష్యుఁడు, అప్పలుకులన్=ఆమాటలను, నిబద్ధిగ=నిజముగా, పల్కఁబోవఁడు=మాట్లాడనొల్లఁడు, ఎట్లనన్=ఏలాగనఁగా, వెల్తికుండ=నీరులేనిఘటము, తాన్=తాను, తొలకుచునుండుఁగాని=తొణకుచుండునుగాని, మఱి=మఱియు, నిండుఘటంబు=సంపూర్ణమయినకుండ, తొల్కునె=తొణకునా.

వ్యు. ఉక్తులు-పలుకఁబడునవి, మతి-దీనిచేత నెఱుఁగఁబడును. నా. మతి-ఇచ్ఛ-తలఁపు-ఘటము-ఏనుగుకుంభస్థలము-ఏనుగుసమూహము-శిఖరము-పాడునుయ్యి-(రూ) వెలితి-వెల్తి. వ్యా. నిష్ఠురోక్తులు కర్మధారయసమాసము. గుణప్రపూర్ణుఁడు-తృ॥ తత్పు॥ అప్పలుకులు-శ.ష.స.హ. ర వర్ణకములు పరంబులగునప్పుడు దక్క-అ ఈ-ఏ-లు తాము హ్రస్వముఁబొంది మీఁది వర్ణమునకు ద్విత్వమును వికల్పంబుగాఁ బుట్టించును. అప్పలుకులు-ఆపలుకులు-సం॥ వ్యా॥ 21 పుట 18 సూ.

చ. పలుమరు సజ్జనుండు ప్రియభాషలుపల్కఁ గఠోరవాక్యముల్
పలుకఁడొకానొకప్పుడవి పల్కిన గీడునుగాదు నిక్కమె
చలువకువచ్చి మేఘుఁడొకజాడను దా వడగండ్ల రాల్చినన్
శిలలగునోటు వేగిరమె శీతలనీరముగాక భాస్కరా.

ప. పలుమరు, సజ్జనుండు, ప్రియభాషలు, పల్కుచున్। కఠోరవాక్యముల్, పలుకఁడు; ఒకానొకప్పుడు, అవి, పల్కినన్, కీడును, కాదు, నిక్కము, ఎ, చలువన్, వచ్చి, మేఘుడు, ఒకజాడను, తాన్, వడగండ్లన్, రాల్చినన్, శిలలు, అగు, నోటు, వేగిరము, ఎ, శీతలనీరము, కాక, భాస్కరా.

అ. పలుమరు = అనేకపరియాయములు, సజ్జనుండు = మంచిమనుష్యుడు, ప్రియభాషలు, ప్రియ = ఇష్టమైన, భాషలు = మాటలను, పల్కుచున్ = పల్కుచుండును, కఠోరవాక్యముల్ = కఠినవచనములను, పలుకఁడు = మాట్లాడఁడు, ఒకానొకప్పుడు = ఒకసమయమునందు, అవి = ఆకఠినవచనములను, పల్కినన్ = మాట్లాడినను, కీడును = కష్టమును, కాదు = కానేరదు, నిక్కమె = నిశ్చయమె, మేఘుడు, చలువన్ = చల్లదనముచేయుటకువచ్చి, తాన్ = తాను, వడగండ్లన్ = చలువరాళ్ళను, ఒకజాడను = ఒకమార్గమున, రాల్చినన్ = పడవైచినను, వేగిరమె = త్వరలోనే. శీతలనీరము గాక = చల్లనినీరుగాకుండ, శిలలగునోటు = రాళ్ళవలెనుండునా.

వి. నీరము-పల్లమునుపొందునది. నానా. కఠోరము-సంపూర్ణము, (వత్సే కఠోరగర్భేతి వానీతాసి) ఉత్తరరామచరిత్రలో ప్రయోగము, శిల-సెలయేఱు, శీతలము-పర్వతధాతువిశేషము, చందనము. రూ. పలుమరు-పలుమాఱు, శిల-సిల. వ్యా. ఒటు-ప్రశ్నార్థకము.

ఉ॥ పాపపుద్రోవ వానికొకపట్టున మేనువికాసమొందినన్॥
లోపలదుర్గుణంబె ప్రబలుంగద నమ్మఁగఁగూడదాతనిన్
బాపటకాయకున్ నునుపు పైపయిఁగల్గిన గల్గుఁగాక నే
రూపున దానిలోఁగల విరుద్ధపుఁజేదు నశించు భాస్కరా!

ప. పాపపుద్రోవవానికిన్, ఒకపట్టునన్. మేను, వికాసము, ఒందినన్, లోపలదుర్గుణంబు। ఎ, ప్రబలున్, కద, నమ్మఁగన్, కూడదు, ఆతనికిన్, బాపటకాయకున్, నునుపు, పైపయిన్, కల్గినన్, కల్గున్, కాక, ఏరూపునన్, దానిలోఁగలవిరుద్ధపుచేదు, నశించు. భాస్కరా.

అ. పాపపుద్రోవవానికిన్ = దుష్టమార్గముకలవానికి, ఒకపట్టునన్ = ఒకసమయమందు, మేను = దేహము, వికాసము = ప్రకాశమును, ఒందినన్ = పొందినప్పటి

కి, లోపల = హృదయములోనున్న, దుర్గుణంబె = దుర్మార్గపుగుణమె, ప్రబలు, గదా = వృద్ధిపొందును కదా! అతనికి = అచెడ్డవానిని, నమ్మగకూడదు = నమ్మరాదు, పాపటకాయకున్ = పాపటకాయకు, (వృకధూమచెట్టుకాయకు) నునుపు = మృదుత్వము, పైపయిన్ = పైపైన, కల్గినన్ = సంభవించినయడ, కల్గుగాక = కల్గునుగాని, దానిలో = అపాపాటకాయలో, కలవిరుద్ధపుచేదు = ఉన్నట్టివిరుద్ధమయిన చేదుగుణము, ఏరూపునన్ = యేవిధముగా, నశించున్ = పోవును.

రూ. అ. బె. శ. వికాసము-కాసము, శ్వాసదగ్గులతో కూడిన రోగవిశేషము. ప్ర. వి. గుణము-గొనము. వ్యాకర్ణము-పాపపున్ × త్రోవ, విరుద్ధపున్ × చేదు, సమాసమందు ఉకారాన్తములగు స్త్రీసమశబ్దములకును ముపర్ణకమునకా దేశముగావచ్చు పుంపు, వర్ణములకును, పరుషసరళములు పరమగునపుడు ద్రుతము అంతాగమముగావచ్చును. అప్పుడు ద్రుతప్రకృతికముల కిట్లట్ల స్వత్వముదక్క తక్కినరూపములు వచ్చును. సం॥45 పాపపుందో్రిణ, విరుద్ధపుచ్చేదు. నశించు, క్రియ, నశించు ధా, చేదుకర్త దుర్గుణంబు × ఎ ఎకారము అవధారణార్థకము.

ఉ. పూనినభాగ్యరేఖ చెడిపోయినపిమ్మట నెట్టిమానవుండైనను వాని నెవ్వరు బ్రియంబునఁ బల్కరు బిల్వరెచ్చటన్
దానదియెట్లొకోయనిన దథ్యము పుష్పమువాడి వాసనా
హీనత నొందియున్నయెడ నెవ్వరుముట్టుదురయ్య భాస్కరా.

ప. పూనినభాగ్యరేఖ, చెడిపోయిన పిమ్మటన్, ఎట్టిమానవుండు, ఐనను, వానిన్, ఎవ్వరు, ప్రియంబునన్, పల్కరు, పిల్వరు, ఎచ్చటన్, తాన్, అది, యెట్లు, ఒకో, అనినన్, తథ్యము, పుష్పము, వాడి, వాసనాహీనతన్, ఒంది యున్నయెడన్, ఎవ్వరు, ముట్టుదురు, అయ్యా, భాస్కరా.

అ. పూనినభాగ్యరేఖ = తనకున్న భాగ్యము, చెడిపోయినపిమ్మటన్ = నశించినతరువాత, ఎట్టిమానవుండైనను = ఏలాటిమనుష్యుడైనను, వానిన్ = అభాగ్యహీనుని, ఎవ్వరు = ఏజనులున్నూ, ప్రియంబునన్ = ఇష్టములో, పల్కరు = ముచ్చటించరు, ఎచ్చటన్ = ఎక్కడనైనను, పిల్వరు = రమ్మనరు, తథ్యము = నిజము, తాన్ = తాను, అది = అపిల్వకుండుట, ఎట్లొకోయనినన్ = యేలాగనగా, పుష్పము = పువ్వు, వాడి = నలిగిపోయి, వాసనాహీనతన్ = పరిమళములేకుండుటను, ఒంది = పొంది, ఉన్నయెడన్ =

ఉన్నసమయమందు, ఎవ్వరు=ఏమనుష్యులైనను, ముట్టుదురయ్యా=స్పృశించెదరా? స్పృశించరనియర్థము

వ్యా. పుష్పము=వికసించునది, భాగ్యము=సేవింపతగినది. నా. వాసన=అనుభూతార్థస్మృతి, వ్యా. వాడి, వాడుధా, క్త్వా, అ, కళ, ఎవ్వగుసర్వనామము

ఉ॥ పూరితసద్గుణంబుగల పుణ్యునకించుక రూపసంపదల్
దూరములైనవానియెడఁ దొడ్డగఁజూతురు బుద్ధిమంతులె
ట్లారయ గొగ్గులైన మఱి యందులమాధురిఁజూచికాదె
ఖర్జూరఫలంబులం బ్రియము జొప్పడలోకులు గొంటభాస్కరా.

ప. పూరితసద్గుణంబు, కలపుణ్యునకు, ఇంచుక, రూపసంపదల్, దూరములు, ఐన, వానియెడన్, దొడ్డగన్, చూతురు, బుద్ధిమంతులు, ఎట్లు, ఆరయన్, గొగ్గులు, ఐన, మఱి, అందులన్, మాధురిన్, చూచి, కాదు, ఎ. ఖర్జూరఫలంబులన్, ప్రియము, చొప్పడన్. లోకులు, గొంట, భాస్కరా.

అ. పూరితసద్గుణంబు, పూరిత=పూర్ణమయిన, సద్గుణంబు=మంచిగుణముకలపుణ్యునకున్=కలిగినట్టిధర్మాత్మునకు, ఇంచుక=కొంచెము, రూపసంపదల్, రూప=సౌందర్యముయొక్క, సంపదల్=అతిశయములు, దూరములైనన్=దూరముగా తొలగిపోయినను, వానియెడన్=ఆపుణ్యాత్మునివిషయమై, బుద్ధిమంతులు=జ్ఞానము కలవారు, దొడ్డగన్=పెద్దగా, చూతురు, ఎట్లు=ఎలాగనగా, ఆరయన్=విచారము చేయగా, గొగ్గులైనన్=గరకులుకలవిఅయినను, ఖర్జూరఫలంబులన్, ఖర్జూర=ఖర్జూర వృక్షముయొక్క, ఫలంబులన్=పండ్లను, మఱి=మిక్కిలి, ప్రియము=ఇష్టము, చొప్పడన్=అతిశయించునట్లు, కొంట=కొనుచుండుట, అందులన్=ఆపండ్లయందున్న, మాధురిన్=తియ్యదనమును, చూచికాదె=చూచియేకదా?

నా. రూపము=శుక్లపీతాదివర్ణము, నాటకము, స్వభావము, రూ. మాధురి=మాధుర్యము, మధురత్వము, కొంట-కొనుట రూ. అ బె. శ. ఫలంబు-పలము=మాంసము, వ్యా, కొంట క్రియావాచకవిశేష్యము.

ఉ॥ ప్రల్లదనంబుచే నెఱుకపాటొకయింతయులేక, యెచ్చటన్
బల్లిదుఁడయిన సత్ప్రభు నబద్ధములాడినఁ ద్రుంగిపోదు రె

ల్లసభాస్థలిం గుమతులై శిశుపాలుడు దంతవక్త్రుడున్
గల్లలుఁ గృష్ణునింబలికి, కాదె హతంబగుటెల్ల భాస్కరా!

ప. ప్రల్లదనంబుచేన్, ఎఱుకపాటు, ఒక, ఇంతయు, లేక, ఎచ్చటన్, బల్లిదుడు, అయిన, సత్ప్రభున్, అబద్ధములు, ఆడినన్, త్రుంగిపోదురు, ఎట్లు, అల్లసభాస్థలిన్, కుమతులు, ఐ, శిశుపాలుడున్, దంతవక్త్రుడున్, కల్లలు, కృష్ణునిన్, పలికి, కాదు, ఎ, హతంబు, అగుట, ఎల్ల, భాస్కరా.

అ. ప్రల్లదనంబుచేన్ = ఉపయోగించని నింద్యములగుమాటలు పలుకుటచేత, ఎఱుకపాటు = తెలివి, ఒకింతయు = కొంచెమైనను, లేక = లేకుండగ, ఎచ్చట = ఏప్రదేశమందైనను, బల్లిదుడయిన = మిక్కిలిబలవంతుడయిన, సత్ప్రభున్, సత్ = యోగ్యుడయిన, ప్రభున్ = రాజునుగురించి, అబద్ధములు = లేనిమాటలు, ఆడినన్ = పలికినయెడల, త్రుంగిపోదురు = అణగిపోదురు, ఎట్లు = ఏలాగనగా, అల్లసభాస్థలిన్ = ధర్మరాజకృతమయిన రాజసూయమందలి సభాప్రదేశమందు, శిశుపాలుడు, దంతవక్త్రుడును, కుమతులై = కుత్సితపుబుద్ధికలవారలై, హతంబగుటెల్లన్ = చంపబడుటఅంతయు, కృష్ణునిన్ = శ్రీకృష్ణునిగురించి, కల్లలు = అబద్ధములు, పలికికాదె? = పలికియేగదా.

యా. ప్రలదనము-ప్రల్లందనము, వ్యా. ప్రల్లన్ + తనము- ప్రల్లందనము. ఈయాగమము తనవర్ణకము పరమయినప్పుడు సయుతము అకారాంతవిశేషణములకు వచ్చును. 45 పేజి 25 సూత్ర॥ ప్రల్లఁదనము, ప్రల్లందనము, ప్రల్లదనము. సభాస్థలిన్- విశేష్యము సప్త॥ వి॥ ద్రు॥ షష్టి॥ త॥ త్రుంగిపోదురు. ఇందుకు కర్తలు జనులు అధ్యాహారము తెచ్చుకొనతగినది.

పు. రు. శిశుపాలుడు చేదిదేశమునుపాలించు రాజు. ఇతనికి దంతవక్త్రుడను తమ్ముడుకలడు. వీరెప్పుడు కృష్ణుని నిందించుచుండువారు. ధర్మరాజు రాజసూయము చేయుచు సమస్తరాజులనుబిలిచెను. శిశుపాలదంతవక్త్రులున్నూ వచ్చిరి. యాగాంతము నీధర్మరాజు, భీష్ముడు మున్నగువారి అనుజ్ఞనుపొంది మొదట కృష్ణునిపూజించెను. అదిచూచి శిశుపాల, దంతవక్త్రులు ఓర్వలేక జారుడనియు, దొంగయనియు నూరుతిట్లకంటె యెక్కువ తుణములోతిట్టిరి. నూరుతప్పులంటె యెక్కువచేసినాడుగనుక కృష్ణుడు సహింపక తత్కాలముననే శిశుపాలునిశిరస్సు తనచక్రముచే ద్రుంచెను.

ఉ॥ ప్రేమనుగూర్చి యల్పునకు బెద్దతనంబును, దొడ్డవానికిన్
దామతి తుచ్ఛపుంబని నెదంబరికింపక, యీయరాదుగా
వామకరంబుతోడఁ గుడువం గుడిచేత నపానమార్గముం
దోమగవచ్చునె? మిగుల దోచనిచేతలుగాక భాస్కరా!

ప. ప్రేమను, కూర్చిన్, అల్పునకున్, పెద్దతనంబునం, దొడ్డవానికిన్, తాము, అతితుచ్ఛపుంబనిన్, ఎదన్, పరికింపక, ఈయన్, రాదు, కా, వామకరంబుతోడన్, కుడువన్, కుడిచేతన్, అపానమార్గమ్మున్, తోమగన్, వచ్చును, ఎ, మిగులన్, తోచినచేతలుకాక, భాస్కరా.

అ. భాస్కరా! ప్రేమనుకూర్చి=ప్రీతినిగురించి, అల్పునకున్=తక్కువ వానికి, పెద్దతనంబును=గొప్పపనిని, దొడ్డవానికిన్=గొప్పవానికి, తుచ్ఛపుంబనిని=నీచపుపనిని, ఎదన్=మనస్సునందు, పరికింపక=విచారముచేయక, తాము, ఈయరాదుగా=ఇవ్వకూడదుకదా? మిగులన్=మిక్కిలి, తోచనిచేతలుగాక=యోచనలేని చేష్టలేగాని, వామకరంబుతోడన్=యెడమచేతితో, కుడువన్=భక్షించుటయు, కుడిచేతన్=కుడిచేతితో, అపానమార్గమును, గుదప్రదేశమును, తోమగవచ్చునె? =తోమవచ్చునా?

నా. వామ=సుందరమైనది - (రూ) తుచ్ఛపుంబని - తుచ్ఛపుపని. ఈయరాదు - ఇవ్వరాదు వి. ప్ర. చేత (సం) చేష్ట.

వ్యా. కూర్చి ద్వితీయావిభక్తి ప్రత్యయము కళ.

చ॥ ఫలమతిసూక్ష్మమైనను నృపాలుడు మంచిగుణాఢ్యుడైనచో
నెలమివివేకులాతని కపేక్ష యొనర్తు రదెట్లు చంద్రికా
విలసనమయినఁ దామనుభవింపఁ జకోరములాసచేరవె!
చలువగలట్టివాడగుట జందురు నెంతయుగోరి భాస్కరా!

ప. ఫలము, అతిసూక్ష్మము, ఐనన్, నృపాలుడు, మంచిగుణాఢ్యుడు అయినచోన్, ఎలమిన్, వివేకులు, అతనికి, అపేక్ష, ఒనర్తురు, అది, ఎట్టన, చంద్రికావిలసనము, ఐనన్, అనుభవింపన్, చకోరములు, ఆసన్, చేరవు, ఎ- చలువగలట్టివాడు, అగుటన్, చందురున్, ఎంతయున్, కోరి, భాస్కరా.

అ. ఫలము = రాజువలన కలిగెడులాభము, అతిసూక్ష్మమైనన్ = మిక్కిలి కొంచెమైనను, నృపాలుడు = రాజు, గుణాఢ్యుడు = గుణములతో కూడినవాడు, ఐన చోన్ = అయినయెడల, ఎలమిన్ = సంతోషముతో, వివేకులు = జ్ఞానముగలవారు, ఆతనికి = ఆ రాజునిమిత్తము, అపేక్షసేయుదురు = కోరుచుందురు, (అపేక్షించుచుందురు) అది + ఎట్లు = అదియేలాగుననగా, చంద్రికావిలసనమయినన్, చంద్రికా = వెన్నెలయొక్క, విలసనమైనన్ = ప్రకాశముకాగా (రాగా) చకోరములు = వెన్నెలపులుగులు, చలువగలట్టివాడు = చల్లనివాడు, అగుటన్ = కాబట్టి, తాము = ఆపక్షులు, ఎంతయున్ = మిక్కిలి, చంద్రునిన్ = చంద్రుని, కోరి = అపేక్షించి, ఆసన్ = ఆశతో, అనుభవింపన్ = భక్షించుటకు, చేరవె = సమీపమునకు వెళ్ళవా?

వ్యు. నృపాలుడు = మనుష్యులను పాలించువాడు, చంద్రికా = చంద్రునితో కూడినది, నానా చంద్రికా = కుసుమపువ్వు,

రూ. చకోరము-చకోరకము, చందిరుడు-చంద్రుడు, చంద్రముడు.

రూ. అ. శే. శ. చంద్రుడు-చంద్రము = కర్పూరము, నీళ్ళు, బంగారు.

" " — చంద్రభాగ = ఒకయేఱు

" " — చంద్రబీజము = వెండి.

" " — చంద్రకి = నెమలి.

ఉ॥ బంధురసద్గుణాఢ్యుఁ డొకపట్టునలంపట నొందినైన దు
స్సంధి దలంప డన్యులకు జాలహితంబొనరించుగాక శ్రీ
గంధపు జెక్కఁ రాగిలుచుగాదె శరీరులకుత్సవార్థమై
గంధములాత్మ బుట్టదరుగంబడియుండుట నెల్ల భాస్కరా?

ప. బంధురసద్గుణాఢ్యుడు, ఒకపట్టునన్, లంపటన్, ఒంది, ఐనన్, దుస్సంధిన్, తలంపడు, అన్యులకున్, చాల, హితంబు, ఒనరించున్, కాక, శ్రీ గంధపుచెక్క రాగిలుచు, కాదు, ఎ, శరీరులకు, ఉత్సవార్థము, ఐ, గంధములు, ఆత్మన్, పుట్టన్, తరుగంబడియుండుటలు, ఎల్లన్, భాస్కరా,

అ. భాస్కరా! బంధు...డు, బంధుర, దట్టములయిన సత్ = సౌభాగ్యములయిన, గుణ = గుణములచేత, ఆఢ్యుడు = కూడినవాడు ఒకపట్టునన్ = ఒకసమయమందు, లంపటన్ = కష్టమును, ఒందిఐనన్ = పొందినమైనను, అన్యులకున్ = ఇతరులకు, చా

లు=మిక్కిలి, హితంబున్=మంచిని, ఒనరించుగాక=చేయునుగాని, దుస్సంధిన్=చెడ్డకూడికను, (దుర్మార్గపుపనిని) తలంపడు=విచారింపడు, శ్రీగంధపుచెక్క=మంచిగంధపుచెక్క, రాగిలుచున్=రంజిల్లుచు, పరిమళములు, ఆత్మన్=తనయందు, పుట్టన్=పుట్టునట్లు, తరుగంబడి=తగ్గిపోయి, ఉండుటలు=ఉండడములు ఎల్లశరీరులకు సమస్తమైన దేహధారులకు, ఉత్సవార్థమైకాదె?=మహోత్సవము కొరకేకదా.

నానా. బంధురము=కిరీటము, సంధి=శత్రువుతో కలయుట ఇదికోశప్రధానహేతుకము. దండప్రధానహేతుకము. భూమిప్రధానహేతుకమని మూడువిధములు. గూ. బంధురము-బంధూరము, రాగిలు-రాగిల్లు. ఝా. అ. బె. శ. బంధుర-బంధుడ=బంధువుల సమూహము. సంధి-సంధిని=అకాలమున పాలనిచ్చెడి యావు. వ్యా. అన్యుడు సర్వనామము.

చ॥ బలముదొలంగు కాలమునఁ బ్రాభవసంపద లెంతధన్యుఁడున్
నిలుపుకొనంగనోపఁ డదినిశ్చయమర్జును డీశ్వరాదులన్
గెలిచినవాఁడు బోయలకు గీడ్పడిచూచుచుఁ గృష్ణభార్యలం
బలువుర నీయఁడే నిలువఁబట్ట సమర్థుఁడుగాక భాస్కరా.

ప. బలము, తొలంగుకాలమునన్, ప్రాభవసంపదలు. యెంతధన్యుడున్, నిలుపుకొనంగన్, ఒపడు, అది, నిశ్చయము, అర్జునుడు, ఈశ్వరాదులన్, గెలిచినవాడు, బోయలకున్, కీడ్పడి, చూచుచున్, కృష్ణభార్యలన్, పలువరన్, ఈయడు, ఎ. నిలువపట్టన్, సమర్థుడు, కాక, భాస్కరా.

అ. బలము=దైవబలము, తొలంగుకాలమునన్=విడిపోవుసమయమున, ప్రాభవసంపదలు, ప్రాభవ=ప్రభుత్వమందలి, సంపదలు=ఐశ్వర్యములు, ఎంతధన్యుడున్=ఎంతపుణ్యాత్ముడును నిలుపుకొనంగన్=ఉంచుకొనుటకు, ఒపడు=సమర్థుడుకాడు, అది, నిశ్చయము=నిజము, అర్జునుడు, ఈశ్వరాదులన్=ఈశ్వరుడు మొదలగువారలను, గెలిచినవాడు=జయించినవాడైనను, బోయలకున్=కిరాతులకు, కీడ్పడి=స్వాధీనమయి, చూచుచు, కృష్ణభార్యలన్=కృష్ణమూర్తియొక్కయిల్లాండ్రను, పలువరన్=అనేకమందిని, నిలువపట్టన్=ఉంచుటకు, సమర్థుడు=బలముకలవాడు, కాక, ఈయడె=ఇవ్వలేదో,

వా. ఈశ్వరుడు = రాజు, అర్జునుడు = కృతవీర్యునికొడుకు, తల్లికొక్క కొడుకు, రూ. అ. బె. శ. అర్జునుడు = అర్జునము = కసవు, బంగారము, మద్దిచెట్టు, వ్యు. ఈయుదు, క్రియ, సకర్మ. వ్య, ప్ర, ఎ, అర్జునుడుకర్త.

చ॥ బలయుతుఁడైనవేళ నిజబంధుఁడు తోడ్పడుఁగాని యాతఁడే
బలముతొలంగెనేని తనపాలిటిశత్రు వదెట్లు పూర్ణుఁడై
జ్వలనుఁడుఁ గానగాల్చుతఱి సఖ్యముఁజూపు వాయుదేవుఁ డా
బలియుఁడు సూక్ష్మదీప మగుపట్టున నార్పదె గాలి భాస్కరా!

ప. బలయుతుడు, ఐనవేళన్, నిజబంధుడు, తోడ్పడున్, కాని, ఆతడు, ఎ, బలము, తొలంగెన్, ఏని, తనపాలిటిశత్రువు, అది, ఎట్లు, పూర్ణుడు, ఐ, జ్వలనుడు, కానన్, కాల్చుతఱిన్, సఖ్యము, చూపుచు, వాయుదేవుడు, ఆబలియుడు, సూక్ష్మదీపము, అగుపట్టునన్, ఆర్పడు, ఎ, గాలి, భాస్కరా.

అ. భాస్కరా! బలయుతుడు = బలముతోకూడినవాడు, ఐనవేళన్ = అయినసమయమందు, నిజబంధుడు = తనయొక్కచుట్టము, తోడ్పడు గాని = సహాయముచేయును గాని, బలము = పూర్వమువున్న బలము, తొలంగెనేని = విడిపోయినయడల, అతడే = ఆసహాయముచేసినవాడే, తనపాలిటిశత్రువు = తనయొక్కపాలపడిన విరోధిఁ (అగును). అదెట్లు = ఆదియేలాగనగా, పూర్ణుడై = సంపూర్ణుడై, జ్వలనుడు = అగ్నిహోత్రుడు, కానన్ = అరణ్యమును, కాల్చుతఱిన్ = మండించుసమయమున, వాయుదేవుడు = గాలి, సఖ్యమున్ = స్నేహధర్మమును, (చూపును) ఆబలియుడు = ఆబలవంతుడైనఅగ్నిహోత్రము, సూక్ష్మదీపము = సన్ననిదీపము, అగుపట్టునన్ = అయినసమయమందు, గాలి = వాయువు, ఆర్పదె? = చల్లార్పదా?

వా. బంధుడు = జ్ఞాతి, మిత్రుడు. రూ. శత్రుడు మిత్రుడు. వ్యా. బంధువు-బంధుడు, శత్రువు-శత్రుడు, ఉకారాన్తమహచ్ఛబ్దంబుల కేకవచనమున డు. వు. లలో నేదియైనను రావచ్చును గాన రెండురూపములు. 8 పేజీ సం॥ 5 సూ॥

ఉ. బల్లిదుఁడైన సత్ప్రభువుపాయక యుండినగాని రచ్చలోఁ
జిల్లరివారు నూరుగురు సేరిన తేజము గల్గదెయ్యెడన్
జల్లని చందురుండెడసి సన్నపుఁజుక్కలు కోటియున్న రం
జిల్లునె వెన్నెలల్ జగముచీకటులన్నియుఁబాయ భాస్కరా.

ప. బల్లిదుఁడు, ఐన, సత్ప్రభువు=పాయక, ఉండినన్, కాని, రచ్చలోన్, చిల్లరివారు, నూరుగురు, చేరినన్, తేజము, కల్గదు, ఎయ్యెడన్, చల్లని చందురుండు, ఎడసి, సన్నపుచుక్కలు, కోటి, ఉన్నన్, రంజిల్లునె, ఎ, వెన్నెలల్, జగముచీకటులు, అన్నియు, పాయన్, భాస్కరా.

అ. భాస్కరా. రచ్చలోన్ = సభలో, బల్లిదుఁడైన = బలవంతుఁడయిన, సత్ప్రభువున్ = యోగ్యుఁడయిన ప్రభువు, పాయక=వదిలిపెట్టక, ఉండినగాని = ఉండవలయునుకాని, చిల్లరివారు=సామాన్యమనుష్యులు, నూరుగురు, చేరినన్=ఒకచో చేరినను, తేజము=కాంతి, ఎయ్యెడ=ఎక్కడను, కల్గదు=సంభవింపదు, చల్లనిచందురుండు= చల్లనిస్వభావముగలిగిన చంద్రుఁడు, ఎడసి=లేకుండఁగా, సన్నపుచుక్కలు=చిన్నచిన్న చుక్కలు, కోటి=కోట్లకొలది, ఉన్నన్=ఉండినప్పటికి, వెన్నెలల్=వెన్నెలలు, జగముచీకటులన్నియున్=లోకమునందలి అంధకారములన్నియు, పాయున్=పోవునటుల, రంజిల్లునె=ప్రకాశించునా.

రూ. నూరుగురు-నూర్గురు, (ఎ) వెన్నెల, చీకటి. వ్యు. పాయక-పాయు ధా, వ్య, క్త్వా, కళ, పాయన్, పాయు ధా, శత్రర్థకము, తత్సమక్రియల యంతమందు ద్విరుక్తలకారముండును రంజిల్లు. రాజిల్లు మొదలయినవి.

చ॥ భుజబలశౌర్యవంతులగు పుత్రులఁగాంచిన వారికెయ్యెడన్
నిజహృదయేప్సితార్థములు నిక్కము చేకుఱు కుంతిదేవికిన్
విజయబలాఢ్యుఁడర్జునుఁడు వీరపరాక్రమమొప్ప దేవతా
గజమును దెచ్చి తల్లివ్రతకార్యము దీర్పఁడె తొల్లి భాస్కరా.

ప. భుజబలశౌర్యవంతులు, అగు పుత్రులన్, కాంచినవారికి ఎయ్యెడన్ నిజహృదయేప్సితార్థములు, నిక్కము, చేకుఱున్, కుంతిదేవికిన్, విజయబలాఢ్యుఁడు అర్జునుఁడు, వీరపరాక్రమము, ఒప్పన్, దేవతాగజమును, తెచ్చి, తల్లివ్రతకార్యము, తీర్పఁడు, ఎ, తొల్లి, భాస్కరా.

అ. భుజబలశౌర్యవంతులగు, భుజబల=భుజబలము, శౌర్యవంతులగు=పరాక్రమముకలవారైన, పుత్రులన్=కుమారులను, కాంచినవారికి=కనినవారికి, ఎయ్యెడన్=ఏప్రదేశమందైనను, నిజ...లు, నిజ=తనయొక్క, హృదయ=మనస్సుచేత, ఈప్సిత=కోరఁబడిన, అర్థములు=కార్యములు, నిక్కము=నిజముగా, చేకుఱున్=

చేకూరను, కుంతిదేవికిన్=కొంతిదేవికి, విజయబలాఢ్యుడు, విజయ=జయముచేతను బల=బలముచేతను, ఆఢ్యుడు=కూడికొనిన, అర్జునుడు, వీరపరాక్రమము, వీర=శౌర్యవంతులయొక్క, పరాక్రమము=ప్రతాపము, ఒప్పన్=ఒప్పునట్లు, దేవతాగజమును=ఐరావతమును, తెచ్చి, తొల్లి=ద్వాపరయుగమున, తల్లివ్రతకార్యము=తల్లియొక్క వ్రతమును, తీర్పడె=సఫలముచేయలేదా.

రూ. కుంతి-కొంతి, తీర్పడుక్రియతీర్పుధా, వ్యా. ప్ర. ఏ. కర్త అర్జునుడు వ్రతకార్యము (కర్మ) ఎన్పొఁడెన్. అవ్యయము.

పురాణగాథ. ద్వాపరయుగమున నారదమహాముని ధృతరాష్ట్రునియిల్లాలగు గాంధారిని చూచుటకు వెళ్లిచూచి పతివ్రతవనియు అదృష్టవంతురాలవనియు అనేక విధముల స్తోత్రముచేసెను. మహాముని! నిక్కమేకాని నామాటలు దుర్మార్గులు, పాండవులవలన నాపుత్రులకు హానికలుగునని భయపడుచున్నాను. అట్టివిచారము పోగొట్టుకొనుటకు ఉపాయమున్నచో చెప్పుమనెను. ఓగాంధారీ! గజగౌరీవ్రతముకలదు ఆవ్రతముచేసినయెడ నీకోరికలు సఫలమగును. ఇందు విషయమై ఒకకథనువినుము పూర్వము శచీదేవి ఐరావతమునెక్కి కైలాసపర్వతమునకు వెళ్లెను. అప్పుడు పార్వతి శచీదేవినిచూచి, యీమె తెల్లనియేనుగునెక్కివచ్చినది యిట్టియేనుగు నాకు లేకపోయెనే యనివిచారించుచుండెను. అది గ్రహించి ఈశ్వరుడు గణేశ్వరుని తనప్రభావముచే ఏనుగుగాచేసి పార్వతినియెక్కించగా పదునాల్గు సంవత్సరములాయేనుగునెక్కి సంతోషముతో తిరిగెను. అదిమొదలుకొని దేవతలందరు మట్టియేనుగునుచేసి గౌరివిగ్రహమును వుంచి పదునాల్గుసంవత్సరములు వ్రతముచేసి తమమనోరథములను పొందుచున్నారు. నీవాౘవ్రతమును చేసిన నీకోరికలు నెరవేరునని నారదుడుచెప్పగా. గాంధారి తనపుత్రులచే మన్నుతెప్పించి ఆవ్రతమును చేయప్రయత్నించుచుండ కుంతిదేవిచూచి విచారించుచుండెను. ధర్మరాజాదులు తల్లినిజూచి విచారించుటకుకారణమేమనిరి గాంధారి చేయబోవువ్రతమును నేను చేయుమననియు మన్నులేదనివిచారించుచున్నానని కుంతీచెప్పెను అప్పుడర్జునుడు అమ్మా! నీవు విచారింపవద్దు నీకుమన్నుయెందుకు ఐరావతము నే తెచ్చియిచ్చెదనని ఇంద్రలోకమునకువెళ్లి అప్పుడే ఐరావతమును తెచ్చి తల్లికిచ్చి ఆమెవ్రతమును నెరవేర్చెను.

ఉ॥ భూనుతులైన దేవతలు పూర్వము కొందరు నావివర్తనల్
మూని చరింపరోయనుచు మానవు లట్లచరింపబోల దు

భోనిధులన్నియుం దనదుపుక్కిటఁబెట్టి నగస్త్యుడంచు నా
పూనిక కెవ్వఁడోపు నదిపూర్వమహత్త్వముసుమ్ము భాస్కరా!

ప. భూనుతులు, అయినదేవతలు, పూర్వము, కొందరు, వావివర్తనల్, మాని, చరింపరు, ఓ, అనుచుౘ్, మానవులు, అట్ల, చరింపఁబోలదు, అంభోనిధులు, అన్నియుౘ్, తనదుపుక్కిటన్, పట్టెౘ్, అగస్త్యుడు, అంచుౘ్, ఆపూనికకుౘ్, ఎవ్వఁడు, ఓపుౘ్, అది, పూర్వమహత్త్వము, సుమ్ము, భాస్కరా!

అ. భూనుతులయిన=లోకమందలి జనులచేస్తోత్రము చేయబడినట్టి, దేవతలు, కొందరు, పూర్వము=పూర్వకాలమున, వావివర్తనల్=వరసలను, మర్యాదలను, మాని=వదిలిపెట్టి, చరింపరో=సంచరింపలేదా? అనుచుౘ్=అని చెప్పుచు, మానవులు=మనుష్యులు, అట్ల=ఆదేవతలుసంచరించునటులనే, చరింపౘ్=సంచరించుటకు, పోలదు=సరిపడదు, అంభోనిధులన్నియుౘ్=సముద్రములన్నింటిని, అగస్త్యుడు, తనదుపుక్కిటౘ్=తననోటియందు, పట్టెౘ్=పట్టినాడు, అంచుౘ్=అని, ఆపూనికకుౘ్=అప్రయత్నమునకు, ఎవ్వఁడు=ఏమనుష్యుడు, ఓపుౘ్=సమర్థుడు, అది=ఆటులసముద్రమును పుక్కిటిలోపట్టుట, పూర్వమహత్త్వముసుమ్ము=పూర్వులయొక్క గొప్పతనముసుమా.

నీతి. దేవతైనను చేసినమంచిని గ్రహింపవలసినది. దుర్మార్గమును గ్రహింపరాదు. పు. అగస్త్యమహర్షి మిక్కిలి ప్రభావముకలవాడు ఈయనఘటమందు పుట్టినాడని పురాణకారులు చెప్పుదురు. వాతాపియిల్వలులను యిరువురరాక్షసులను సంహారించినాడు. వింధ్యపర్వతముయొక్క గర్వమును హరించినాడు. ఈయన సముద్రములన్నిటిని తనచేతిలో మధ్యవుంచుకొని పానముచేసినాడు,

ఉ. భూపతికాత్మబుద్ధి మదిపుట్టనిచోట ప్రధానులెంత ప్ర
జ్ఞాపరిపూర్ణులైనఁ గొనసాగదు కార్యము కార్యదక్షులై
యోపిన ద్రోణభీష్మకృపయోధు లనేకులుగూడి కౌరవ
క్ష్మాపతి కార్యమేమయినఁ జాలిరేచేయఁగ వారు భాస్కరా.

ప. భూపతికిౘ్, ఆత్మబుద్ధి, మదిౘ్, పుట్టనిచోటౘ్, ప్రధానులు, ఎంతప్రజ్ఞాపరిపూర్ణులు, ఐనౘ్, కొనసాగదు, కార్యము, కార్యదక్షులు, ఐ, ఒపిన ద్రోణభీష్మ

కృపయోధులు, అనేకులు, కూడి, కౌరవక్ష్మాపతికార్యము, ఏమయినన్, చాలిరి, ఎ, చేయగన్, వారు, భాస్కరా.

అ. భాస్కరా. భూపతికిన్=రాజునకు, ఆత్మబుద్ధి = స్వకీయమయినమనస్సు, మదిన్=మనస్సునందు, పుట్టనిచోటన్=పుట్టనపుడు, ప్రధానులు=మంత్రులు, ఎంతప్రజ్ఞాపరిపూర్ణులైనన్, ఎంతప్రజ్ఞా = ఎంతటితెలివితో, పరిపూర్ణులైనన్=నిండినవారైనను, కార్యము=పని, కొనసాగదు = కుదముట్టదు, కార్యదక్షులై=పనినెరవేర్చుటయందు సమర్థులై, ఓపిన=తగియున్న, ద్రోణ...లు, ద్రోణ=ద్రోణుడు, భీష్మ=భీష్ముడు, కృప=కృపుడు మొదలయ్యిన, యోధులు=యుద్ధవీరులు, అనేకులు=బహుమంది, కూడి=కూడుకొని, కౌరవక్ష్మాపతికార్యము, కౌరవక్ష్మాపతి=కురుభూమికి భర్తయగు దుర్యోధనునియొక్క, కార్యము=పనిని, ఏమయినన్=ఏమాత్రమయినను, చేయగన్= చేయుటకు, వారు= అద్రోణభీష్మకృపులు, చాలిరె=సమర్థులయినారా.

వ్యు. యోధులు-యుద్ధముచేయువారు. నానా. ప్రధాని-ముఖ్యుడు.

వ్యా. అనేకులు-వారు- సర్వనామములు.

ఉ. భూరిబలాఢ్యుడైన దలపోయక విక్రమశక్తిచే నహం
కారమునొందుటల్ తగవుగాదతడొక్కెడ మోసపోవుగా
వీరవరేణ్యుడర్జనుడు వింటికి నేనధికుండనంచు దా
నూరక వింటి నెక్కిడఁగనోపడు కృష్ణుడు లేమి భాస్కరా.

ప. భూరిబలాఢ్యుడు, ఐనన్, తలపోయక, విక్రమశక్తిచేన్, అహంకారమున్, ఒందుటల్, తగవు, కాదు, అతడు, ఒక్కెడన్, మోసపోవుగా, వీరవరేణ్యుడు, అర్జనుడు, వింటికిన్, నేన్, అధికుండన్, అంచున్, తాన్, ఊరక, వింటిన్, ఎక్కిడగన్, ఓపడు, కృష్ణుడు, లేమి, భాస్కరా.

అ. భాస్కరా. భూరిబలాఢ్యుడు, భూరి=గొప్పదియగు, బల=బలముతో, ఆఢ్యుడు=కూడినవాడు, ఐనన్=ఐనప్పటికి, తలపోయక=విచారముచేయక, విక్రమశక్తిచేన్=శౌర్యబలముచేత, అహంకారమున్=అహంభావత్వమును, ఒందుటల్=పొందడములు, తగవుకాదు=న్యాయముకాదు, అతడు=ఆఅహంకారమును పొందినవాడు, ఒక్కెడన్=ఒకానొకచోట, మోసపోవుగా=పొరపాటుపడునుగదా, వీరవరేణ్యుడు, వీర=శౌర్యవంతులలో, వరేణ్యుడు=శ్రేష్ఠుడగు, అర్జనుడు, వింటికిన్ = ధనస్సునకు,

లేక = లేక, అతిశూరుఁడన్ = గొప్పవాఁడను, అంచు = అనుచు, తాన్ = తాను, ఊరక = ఊరకనైనను, కృష్ణుఁడు లేమి = కృష్ణుఁడు లేనికారణముచేత, వింటిన్ = విల్లును, ఎక్కిడఁగన్ = ఎక్కుపెట్టుటకు, ఒపఁడు = సమర్థుఁడు కాఁడు.

వ్యు. అర్జునుఁడు = తెల్లనివాఁడు. వ్యా॥ వింటన్ - షష్ఠీవిభక్తికాంతము, ద్వితీయావిభక్తికి ప్రథమా. విల్లు-లేమి-కలుగు-ధాతువు, కృదంతము-ఊరక గ్రామ్యము.

ఉ॥ భ్రష్టున కర్థవంతులగు బాంధవు లెందరు గల్గినన్ నిజా
దృష్టము లేదుగావున దరిద్రతఁ బాపగలేరు సత్కృపా
దృష్టిని నిల్పి లోకుల కతిస్థిరసంపద లిచ్చులక్ష్మి యా
జ్యేష్ట కదేటికిం గలుగఁ జేయదు తోఁడనెపుట్టి భాస్కరా!

ప. భ్రష్టునకున్, అర్థవంతులు, అగు, బాంధవులు, ఎందరు, కల్గినన్, నిజాదృష్టము, లేదు, కావున, దరిద్రతన్, వాపన్, కన్, లేరు, సత్కృపాదృష్టిని, నిల్పి, లోకులకు, అతిస్థిరసంపదలు, ఇచ్చులక్ష్మి, ఆజ్యేష్టకు, అది, ఏటికిన్, కలుగన్, చేయదు, తోఁడను, పుట్టి, భాస్కరా.

అ. భాస్కరా! భ్రష్టునకున్ = చెడిపోయినవానికి, అర్థవంతులగు = ధనవంతులయ్యు, బాంధవులు = బంధువులు, ఎందరు, కల్గినన్ = ఉన్నప్పటికి, నిజాదృష్టము, నిజ = తనకు, అదృష్టము = భాగ్యము, లేదుగావున = లేదుగనుక, దరిద్రతన్ = వానిదారిద్ర్యమును, వాపగలేరు = పోఁగొట్టజాలరు, సత్కృపాదృష్టిని, సత్కృపా = మంచిదయతోఁ గూడిన, దృష్టిని = చూపును, నిల్పి = ఉంచి, లోకులకు = మనుష్యులకు, అతిస్థిరసంపదలు = మిక్కిలి శాశ్వతమయిన భాగ్యములు, ఇచ్చులక్ష్మి = ఇచ్చునట్టిలక్ష్మీదేవి, తోఁడనే పెద్దమ్మతోఁ గూడ, పుట్టి = జన్మమెత్తి, ఆజ్యేష్టకు = ఆ పెద్దమ్మకు, అదేటికిన్ = అదియెందుచేతనో, కలుగఁజేయదు = భాగ్యమునివ్వదు.

వ్యా. చేయఁడు క్రియ. చేయుధా. ప్ర. ఎ.

చ. మదిఁదనునాసపడ్డయెడ మంచిగుణోన్నతుఁ డెట్టిసీఁచునిన్
వదలఁడు మేలుపట్టున నవశ్యము మున్నుగ నాదరించుఁగా
త్రిదశవిమాన మధ్యమున దెచ్చి కృపామతి సారమేయమున్
మొదలనిడండె ధర్మజుఁడు మూఁగి సురావళిచూడ భాస్కరా!

ప. మదిన్, తనున్, ఆసపడ్డయెడన్, మంచిగుణోన్నతుఁడు, ఎట్టిహీనునిన్, వదలఁడు, మేలుపట్టునన్, అవశ్యము, మున్నుగన్, ఆదరించున్, కా, త్రిదశవిమానమధ్యమునన్, తెచ్చి, కృపామతిన్, సారమేయమున్, మొదలన్, ఇడఁడు, ఎ, ధర్మజుఁడు, మూఁగి, సురావళి, చూడఁగన్, భాస్కరా.

అ. భాస్కరా. మదిన్=మనస్సునందు, తనున్=తననుకూర్చి, ఆసపడ్డయెడన్=కోరినసమయమందు, మంచి...డు, మంచిగుణ=సద్గుణములచేత, ఉన్నతుఁడు=అధికమయినవాఁడు, ఎట్టి=ఏలాటి, హీనునిన్=నీచమానవుని, వదలఁడు=విడిచిపెట్టఁడు, మేలుపట్టునన్=శుభమునుపొందుసమయమున, అవశ్యము=ముఖ్యముగా, మున్నుగన్=ముందుగా, ఆదరించుగా=గౌరవించునుగదా, ధర్మజుఁడు=ధర్మరాజు, కృపామతిన్=దయతోకూడినమనస్సుతో, సారమేయమున్=కుక్కనుతెచ్చి, త్రిద...నన్, త్రిదశ=దేవతలయొక్క, విమాన=విమానముయొక్క, మధ్యమునన్=మధ్యప్రదేశమునందు, మొదలన్=మొదట, ఇడఁడె=కూర్చొపెట్టలేదా.

త్రిదశులు-ముప్పదియేండ్లవులోబడిన వయస్సుకలవారు, సారమేయము-సరమా-అనగా-ఆడుకుక్క, దానికిపుట్టినది సారమేయము-సురలు-ప్రకాశించువారు. నా. నా. తిౕదశ-మూఁడుదశలు, ఆవళి-పంక్తి. రూ. అ. వె. శ. ఆవళ-అళీ-తుమ్మెద. వ్యా. ధర్మజుఁడు-సారమేయమున్, ఇడఁడే-యీమూఁడు వరుసగా కర్త-కర్మ క్రియలు- మూఁగి-క్త్వా-అ.

పురా. ధర్మరాజు పరీక్షున్మహారాజుకు పట్టాభిషేకముచేసి తనతమ్ములతో భార్యతోకూడి వనమునకువెళ్ళుచుండెను. కొంతవరకు వెళ్ళగా ద్రౌపది తరువాత సహాదేవుడు పిమ్మట నకులుడు అనంతరమున అర్జునుడు తదుపరి భీముడు ప్రాణముల విడచిరి. ధర్మరాజువెంటనున్న కుక్కమాత్రము ఆయనతో కూడా నేయుండెను. భార్యాసోదరులు విగతప్రాణులైనందుకు ధర్మరాజావంతయు దుఃఖింపక మరికొంత దూరము వెళ్లినప్పటికి దేవతలోక విమానము తెచ్చి ధర్మరాజు నందుకూర్చుండకోరిరి. ధర్మరాజు తనతోవచ్చుచున్న కుక్కనుముందు నెక్కించితరువాత తానెక్కి స్వర్గమునకుపోయెను.

ఉ॥ మాటలకోర్వ జాల డభిమాన సమగ్రుడు ప్రాణహానియౌ
చోటులనైనఁ దానెదురుమూచుచునుండు గొల్లఁరికుల్లోపలన్

నీటమునింగినప్పు డతినీచములాడిన రాజరాజు పో
రాటమొనర్చి నేలఁబడఁడాయెనే భీమునిచేత భాస్కరా.

ప. మాటలకు, ఓర్వఁజాలఁడు, అభిమానసమగ్రుఁడు, ప్రాణహాని, ఔచోటులనైనన్, తాన్ ఎదురు, చూచుచున్, ఉండఁడు, కొలంకులోపలన్, నీటన్, మునింగినప్పుడు, అతినీచములు, ఆడినన్, రాజరాజుపోరాటము, ఒనర్చి, నేలన్, పడఁడాయెను, ఎ, భీమునిచేతన్, భాస్కరా.

అ. భాస్కరా, అఖ...గ, అభిమాన= అభిమానముచేత, సమగ్రుఁడు=సర్వపూర్ణమయినవాఁడు, ప్రాణహాని, ప్రాణ=ప్రాణములకు; హాని=కష్టము, ఔచోటులనైనన్=అయినట్టిప్రదేశములయందైనను, తాన్=తాను, ఎదురు=ఎదురుగా, చూచుచునుండున్=నిరీక్షించియుండును, మాటలకున్=ఇతరులుతన్నాడినమాటలకు, ఓర్వఁజాలఁడు= సహింపజాలఁడు, రాజరాజు=రారాజైనదుర్యోధనుఁడు, కొలంకులోపలన్=మడుగులోపల ( ) నీటన్=నీటియందు, మునింగినప్పుడు=దాగియున్నప్పుడు, అతినీచములు=మిక్కిలితుచ్ఛపుమాటలను, ఆడినన్=పలుకగా పోరాటము=యుద్ధము, ఒనర్చి=చేసి, భీమునిచేతన్=భీమసేనునిచేత, నేలన్=భూమియందు, పడఁడాయెనే=పడలేదా?

తా. అభిమానముకలవాఁడు, తనప్రాణములనైనను విడుచునుగాని ఇతరులనింద్య వచనములను సహింపఁడు, ఎట్లనగా రాజరాజైన దుర్యోధనుఁడు, పాండవయుద్ధానంతరమున ద్వైపాయనహ్రదమందు జలస్తంభనవిద్యచే మునిగియుండి ధర్మరాజాదుల దూషణవాక్యములను సహింపక వెలుపలికివచ్చి, భీమునితో పోట్లాడిచనిపోయెను.

వ్య. భీముఁడు=భయంకరుఁడు- నా. నా. రాజరాజు=కుబేరుఁడు. రూ. కొలంకు-కొలను వ్యా. నీటన్=ఔపవిభక్తికాంతము, రాజరాజుకర్త, పడఁడాయెనే క్రియ.

ఉ॥ మానవనాథుఁ డాత్మరిపుమర్మమెఱింగిన వానినేలినం
గాని జయింప లేఁడరులఁగార్ముకదక్షుఁడు రామభద్రుఁడా
దానవనాయకున్ గెలువఁ దా నెటులోపుఁ దదీయనాభికా
స్థానసుధన్ విభీషణుఁడు తార్కొని చెప్పకయున్న భాస్కరా.

ప. మానవనాథుడు, ఆత్మరిపుమర్మమున్, ఎఱింగినవానిన్, ఏలినన్, కాని, జయింపలేడు, అరులన్, కార్ముకదక్షుడు, రామభద్రుడు, ఆదానవనాయకున్, గెలువన్, తాన్, ఎటుల, ఒప్పున్, తదీయనాభికాస్థానసుధన్, విభీషణుడు, తార్కొని, చెప్పక, ఉన్నన్, భాస్కరా.

అ. భాస్కరా. మానవనాథుడు=ప్రభువు, ఆత్మరిపుమర్మమున్, ఆత్మ=తనయొక్క, రిపు=శత్రువుయొక్క, మర్మమున్=రహస్యమును, ఎఱిఁగినవానిన్=గ్రహించినవానిని, ఏలినన్ గాని=తనయొద్దను తీసుకున్నగాని, అరులన్=శత్రువులను, జయింప నేరడు=జయింపజాలడు; కార్ముకదక్షుడు, కార్ముక=ధనుర్విద్యయందు, దక్షుడు=సమర్థుడైన, రామభద్రుడు=శ్రీరామమూర్తి, ఆదానవనాయకున్=ఆ రాక్షసాధిపతియగు రావణాసురుని, గెలువన్=జయించుటకు, తదీ.. సుధన్, తదీయ=ఆ రావణాసురుని సంబంధమయిన, నాభికా=బొడ్డుయొక్క, స్థాన=ప్రదేశమందైన, సుధన్=అమృతమును, విభీషణుడు, తార్కొని=సమీపించి, చెప్పకయున్నన్=చెప్పనియెడ, తాన్=తాను, ఎటుల=ఏప్రకారము, ఒప్పున్=సమర్థుడగును.

వ్యు. కార్ముకము-కర్మయందు పుట్టినది. దానవులు-దనువనెడి స్త్రీవలనపుట్టినవారు; రిపుడు-అపకీర్తిని పలుకువాడు; అరి-యుద్ధముకొరకు వచ్చువాడు. నా. అరి-చక్రము. వ్యా. అరులన్-సుధన్- ద్వితీయావిభక్తులు.

పు. రామరావణులు యుద్ధము చేసినతరి రాముడనేకవిధముల బాణములువేసి రావణుని తలలు నరుకుచుండగా మొలచుచునే యుండెను. ఈచమత్కారమును చూచి రాముడాశ్చర్యపడుచుండెను. అప్పుడు విభీషణుడు రాముని సమీపించి రావణాసురునిబొడ్డున అమృతకలశమున్నది. ముందు దానిని ఆగ్నేయాస్త్రముతో ఇంక కొట్టినయడల త్వరగా శత్రువును సంహరించవచ్చునని చెప్పగా రాముడటుల చేయగా రావణాసురుడు త్వరలోనె కడతేరెను.

ఉ॥ మానవుఁ డాత్మకిష్టమగు మంచిప్రయోజన మాచరించుచోఁ
గానక యల్పుఁ డొక్కఁడదిగాదని పల్కినవానిపల్కుకై
మానఁగఁ జూడఁ డాపని సమంచితభోజనవేళ నీఁగ కా
లూనిన వంటకంబు దినకుండగ నేర్పటునోటు భాస్కరా

ప. మానవుఁడు, ఆత్మకుఁ, ఇష్టము, అగుమంచిప్రయోజనము, ఆచరించుచోఁ, కానక, అల్పుఁడు, ఒక్కఁడు, అది, కాదు, అని, పల్కినన్, వానిపల్కుకు, ఐ, మానక, చూడఁడు, ఆపని, సమంచితభోజనవేళన్, ఈఁగ, కాలు, ఊనినవంటకంబు, తినకుండన్, కన్, నేర్పగునోటు, భాస్కరా.

అ. భా॥ మానవుఁడు=మనుష్యుఁడు, ఆత్మకున్=మనస్సునకు, ఇష్టము=ప్రియము, అగుమంచిప్రయోజనము=అయినట్టిమంచిపనిని, ఆచరించుచోన్=చేయుసమయమున, కానక=చూడక, అల్పుఁడు=కొద్దివాఁడు. ఒక్కఁడు=ఒకఁడు, అది=ఆపనిని, కాదని=చేయవలదని, పల్కినన్=చెప్పినను, వానిపల్కుకై=వానిమాటకొరకు; ఆపని=ఆకార్యము, మానగన్=చాలించుకొనుటకు, చూడఁడు=విచారముచేయఁడు, సమం...ళన్, సమంచిత=యోగ్యమయిన, భోజనవేళన్=భోజనసమయమునందు, ఈఁగ, కాలూనినవంటకంబు=తనకాలుపెట్టినవంటను, తినకుండగన్=తినకయుండుట, నేర్పగునోటు? తెలివియగునా?

రూ. అ. వె. శ. ప్రయోజనము - జనము - మనుష్యులు. టంటకము - టంకము - పదియారుడబ్బులరొత్తు. వ్య. తినక వ్యతిరేక క్త్వా॥ భా॥ తిని, ఓటు? ప్రశ్నార్థకము.

ఉ॥ మానిని చెప్పునట్లెరుకమాలినవాఁడటుచేసినన్ మహా
హానిఘటించు, నేఘనునికైన నసంశయముర్విపైఁ గృపా
హీనతఁబల్కినన్ దశరథేశ్వరుడంగనమాటకై గుణాం
భోనిధి రాముఁబాసి చనిపోవఁడె శోకముతోడ భాస్కరా

ప. మానిని, చెప్పునట్లు, ఎఱుకమాలినవాఁడు, అటుచేసినన్, మహాహాని, ఘటించున్, ఏఘనునికి, ఐనన్, అసంశయము, ఉర్విపైన్, కృపాహీనతన్, పల్కినన్, దశరథేశ్వరుఁడు, అంగనమాటకు, ఐ, గుణాంభోనిధిన్, రామున్, పాసి, చనిపోవఁడు ఎ, శోకముతోడన్.

అ. ఎఱుకమాలినవాఁడు=జ్ఞానములేనిమనుష్యుఁడు, మానిని=భార్య, ఎట్లు=ఏప్రకారము, చెప్పున్=చెప్పునో, అటు=ఆప్రకారము, చేసినన్=చేసినయెడల, ఏఘనునికైనన్=ఎంతగొప్పవానికైనను, ఉర్విపైన్=భూమిమీఁద, మహాహాని=గొప్పకష్టము, ఘటించున్=సంభవించును, అసంశయము=సందేహములేదు, కృపాహీనతన్=

దయలేకపోవుటచేత, పల్కఁగన్ = పలుకగా, దశరథేశ్వరుడు = దశరథమహారాజు అంగనమాటకై = తనభార్యయగు కైకేయిమాటకొరకు, గుణాంభోనిధిన్, గుణ = సద్గుణములకు, అంభోనిధిన్ = సముద్రుడయిన, రామున్ = శ్రీరాముని, పాసి = వదిలిపెట్టి, శోకముతోడ = దుఃఖముతో, చనిపోవఁడే = చచ్చిపోలేదా.

వ్యు. మానిని-కోపముకలది, ఉర్వి-పర్వతములచేత కప్పబడినది. రూ. ఘటించు-ఘటియించు, సంశయము-సంసయము. వ్యా. కై-చతుర్థీవిభక్తి-ప్రత్యయము, కశ

చ. మునుపొనరించుపాతక మమోఘము జీవుల కెల్లఁ బూని యా
వెనుకటి జన్మమందనుభవింపక తీఱదు రాఘవుండు వా
లిని బడ నేసి తా మగుడ లీల యదూద్భవుఁడై కిరాతుచే
వినిశిత బాణపాతమున వీడ్కొనఁడే తనమేను భాస్కరా.

ప. మును పు, ఒనరించుపాతకము, అమోఘము, జీవులకు, ఎల్లన్, పూని, ఆవెనుకటిజన్మమందు, అనుభవింపక, తీఱదు, రాఘవుండు, వాలిని, పడన్, ఏసి, తాన్, మగుడన్, లీలన్, యదూద్భవుడు, ఐ, కిరాతుచేన్, వినిశితబాణపాతమునన్, వీడ్కొ నడు, ఎ, తనమేను, భాస్కరా.

అ. మునుపు = పూర్వము, ఒనరించుపాతకము = చేసినపాపము, అమోఘము = వ్యర్థముకాదు, జీవులకెల్ల = సమస్తమయిన ప్రాణాధారులకు, పూని = ప్రయత్నము చేసి, ఆవెనుకటిజన్మమందు = తరువాతిజన్మమందైనను, అనుభవింపక, తీరదు = తప్పదు, రాఘవుండు = శ్రీరామమూర్తి, వాలిని = వాలియను పేరుగల వనచర నేతను, పడనేసి = పడగొట్టి, (చంపి) తాన్ = తాను, మగుడన్ = మరల, లీలన్ = విలాసముతో, యదూద్భవుడై, యదు = యదుకులమందు, ఉద్భవుడై, పుట్టినవాడై, కిరాతుచేన్ = ఎఱుకువాని చేత, విని...నన్, వినిశిత = పదునుగల, బాణ = బాణముయొక్క, పాతమునన్ = దెబ్బచేత, తనమేను = తనశరీరమును, వీడ్కొనడే = విడిచిపెట్టలేదా.

వ్యు. రాఘవుడు-రఘుకులమందు పుట్టినవాడు. నా. , రాఘవుడు = రఘువంశమున పుట్టిన ప్రతివానిని రాఘవుడని చెప్పనగు. వ్యా. కొనడే, ప్ర॥ కొను ధా రాఘవుడు కర్త.

ఉ॥ రాకొమరుల్ రసజ్ఞునిదిరంబుగ మన్ననునుంచినట్లు భూ
లోకమునందు మూర్ఖుఁదమలోపలనుంపరు నిక్కమేకదా?
చేకొనిముద్దుగా జదువుచిల్కను బెంతురుగాక పెంతురే?
కాకమునెవ్వరైన శుభకారణ సన్మునిసేవ్య భాస్కరా!

ప. రాకొమరుల్, రసజ్ఞునిన్, తిరంబుగన్, మన్ననన్, ఉంచినట్లు, భూలోకమునందు, మూర్ఖున్, తమలోపలన్, ఉంపరు, నిక్కము, ఏ, కదా, చేకొని, ముద్దుగాన్, చదువు, చిల్కను, పెంతురు, గాక, పెంతురు, ఏ, కాకమున్, ఎవ్వరు, ఐనన్, శుభకారణ, సన్మునిసేవ్య, భాస్కరా.

అ. శుభకారణం శుభ=మంగళములకు, కారణ=కారణమైనట్టియు, సన్మునిసేవ్య, సన్ముని=యోగ్యులగు మునీశ్వరులచేత, సేవ్య=సేవింపతగిన, భాస్కరా=సూర్యుడా, రాకొమరుల్=రాజపుత్రులు, రసజ్ఞునిన్=రసికుడయినవానిని, తిరంబుగన్=శాశ్వతముగా, మన్ననన్=మర్యాదతో, ఉంచినట్లు=నిలుపులాగున, భూలోకమునందు, మూర్ఖున్=అరసికుని, తమలోపల, ఉంపరు=ఉండనివ్వరు, నిక్కమేకదా=నిజమేకదా, చేకొని=చేతపట్టుకొని, ముద్దుగాన్=ముద్దుగుల్కునట్లు, చదువు చిలుకను=మాట్లాడు రామచిలుకను, పెంతురుగాక=పెంచెదరు గానిఎవ్వరైనన్=ఏమనుష్యులైనను, కాకమున్=కాకిని, పెంతురే=పెంచెదరా? పెంచరని యర్థము.

రూ. చిలుక- చిల్క రూ॥ అ॥ వై॥ శ॥ కొమారుడు- కొమెర- స్త్రీ.

ఏ. ప్ర. కొమరుడు, ప్ర. కుమారుడు, వ్యా రసజ్ఞుడు ద్వితీయాతత్పురుషము.

ఉ॥ లోకములోన దుర్జనుల లోతు నెరుంగక చేరరాదు సు
శ్లోకుడు చేరినంగవయ జూతురు చేయుదురెక్కసక్కెముల్
కోకిలగన్నచోట గుమిగూడి యసహ్యపు గూతలార్చుచున్
కాకులుతన్నవె? తఱిమి కాయము తల్లడమంద భాస్కరా.

ప. లోకములోనన్, దుర్జనులలోతున్, ఎరుంగకన్ చేరన్, రాదు, సుశ్లోకుడు, చేరినన్, కవయున్, చూతురు, చేయుదురు, ఎక్కసక్కెముల్, కోకిలన్, కన్నచోటన్, గుమిగూడి, అసహ్యపుకూతలు, ఆర్చుచున్, కాకులు, తన్నవు. ఏ, తఱిమి, కాయము, తల్లడము, అందన్, భాస్కరా.

అ. భాస్కరా, లోకములోఁ=జగత్తునందు, దుర్జనుల్లోతుఁ=దుష్టగుణులయొక్క మనస్సును, ఎఱుంగక=తెలిసికొనక, సుశ్లోకుడు=సత్పురుషుడు, చేరరాదు=వారినిసమీపించకూడదు, చేరినఁ=ఒకప్పుడు వారినిసమీపించిన, కవయుఁ=చుట్టుటను, చూతురు=చూచెదరు., ఎక్కసక్కెముల్=ఎగతాళిమాటలను, చేయుదురు=పల్కుదురు, కోకిలఁ=కోవెలను, కన్నచోటఁ=చూచినప్రదేశమందు, కాకులు, గుమిగూడి=గుంపుగూడి, అసహ్యపుహోతలఁ, అసహ్యమైయినఅరుపులను, అర్చుచుఁ=కూయుచు, కాయము=కోవెలయొక్క శరీరము, తల్లడమందఁ=వణకునట్లు, తటిమి=వెంబడించి, తన్నవె?=తన్నవా

వ్య. కోకిల=తనపలుకువినెడివారిమనస్సు గ్రహించునది. కాకము=కా, కా- అనికూయునది. వ్యా. చేయుదురు, తన్నవె. ఇవిక్రియలు. దుర్జనులు, కాకులు పరుషగాకర్తృపదములు.

ఉ॥ లోనుదృఢంబుగాని పెనులోభినినమ్మి యసాధ్యకార్యముల్
కానకపూనునేనతఁడు గ్రక్కునగూలును నోటపుట్టపై
మానవుఁడెక్కిపోవ నొకమాటు బుటుక్కున ముంపకుండునె?
తానొకలోతునంగెడసి దానిఁదరింపఁగ లేక భాస్కరా!

ప. లోఁ, దృఢంబు, కాని, పెనులోభిని, నమ్మి, అసాధ్యకార్యముల్, కానక, పూనుఁ, ఏని, అతడు, గ్రక్కునఁ, కూలుఁ, ఓటపుట్టపైఁ, మానవుడు, ఎక్కిపోవఁ, ఒకమాట, పుటుక్కునఁ, ముంపక, అండును, ఎ. తాను, ఒకలోతునఁ, కెడసి, దానిఁ, తరింపఁ, లేక, భాస్కరా.

అ. భాస్కరా॥ లోను=మనస్సు, దృఢంబుకాని=గట్టిదిగాని, పెనులోభిని=పెద్దలోభగుణము కలవానిని, నమ్మి=నమ్ముకొని, అసాధ్యకార్యముల్=నెరవేర్చలేనిపనులను, కానక=తెలిసికొనక, పూనునేని=ప్రయత్నముచేయునెడ, అతడు=ఆమనుష్యుడు, గ్రక్కునఁ=వేగముగా, కూలును=నశించును, ఓటిపుట్టపైఁ=పగిలినపడవమీద, మానవుడు=మనుష్యుడు, ఎక్కిపోవఁ=ఎక్కివెళ్ళగా, తాను=ఆపడవ, ఒకలోతునఁ=ఒకలోతైనజాలులో, కెడసి=పడిపోయి, దాని=అప్రవాహమును, తరింపఁగలేక=దాటలేక, ఒకమాటు=ఒకపరియాయము, పుటుక్కునఁ=పుటు

క్కమని, ముంపకుండునా? ముంచకయుండునా. (మనుష్యుని అనికర్మ అధ్యాహారము)

వ్యా. ఫుటుక్కున - ఇది అనుకరణశబ్దము.

ఉ. వంచనయింతలేక యెటువంటి మహాత్ముల నాశ్రయించినన్
గొంచెమె కాని మేలు సమకూడ దదృష్టము లేనివారికిన్
సంచితబుద్ధి బ్రహ్మ ననిశంబును వీపున మోచునట్టి రా
యంచకు దుంపతూండ్లు దిననాయెగదా? ఫలమేమి భాస్కరా.

ప. వంచన, ఇంత, లేక, యెటువంటిమహాత్ములన్, ఆశ్రయించినన్, కొంచెము, ఎ, కాని, మేలు, సమకూడదు, అదృష్టము లేనివారికిన్, సంచితబుద్ధిన్, బ్రహ్మన్, అనిశంబును, వీపునన్, మోచునట్టిరాయంచకున్, దుంపతూండ్లు, తినన్, ఆయెన్, కదా, ఫలము, ఎమి, భాస్కరా.

అ. భాస్కరా. వంచన = శక్తిలోపము, ఇంతలేక = కొంచెమయినను లేక, ఎటువంటిమహాత్ములన్ = ఏలాటిగొప్పవారిని, ఆశ్రయించినన్ = సేవించినప్పటికి, కొంచెమేగాని, మేలు = సుఖము, అదృష్టము లేనివారికిన్ = దురదృష్టులకు, సమకూడదు = రాదు, సంచితబుద్ధిన్ = సంపాదింపబడిన బుద్ధిచేత, బ్రహ్మన్ = బ్రహ్మదేవుని, అనిశంబును = ఎల్లప్పుడు, వీపునన్ = వీపుచేత, మోచునట్టిరాయంచకున్ = మోయు రాజహంసకు, దుంపతూండ్లు = తామరకాడలు, తిననాయెగదా = తినుటయే సంభవించినది గదా, ఫలము = బ్రహ్మను మోసినఫలము, ఏమి = ఏమికలదు.

ప్ర.వి. బ్రహ్మ-బమ్మ. వి. ప్ర. రాయంచ-రాజహంస. వ్యా. దుంపతూండ్లు-షష్టీ॥స॥ ఆచ్ఛికము.

ఉ॥ వట్టుచు దంట్రిడియత్యధమ వర్తనుడైనను గాని వానికిం
బుట్టినపుత్రకుండు తనపుణ్యవశంబున దొడ్డధన్యుడౌ
నెట్టనమట్టివిత్తు మును పెంతయు గొంచెము దానబుట్టునా
చెట్టు మహోన్నతత్వమును జెందదె శాఖలనుండి భాస్కరా!

ప. వట్టుచున్, తంత్రి, అత్యధమవర్తనుడు, ఐనన్. కానీ, వానికిన్, పుట్టినపుత్రకుండు, తనపుణ్యవశంబునన్, దొడ్డధన్యుడు, ఔన్, ఎట్లు అనన్, మట్టివిత్తు,

మునుపు, ఎంతయు, కొంచెము, దానన్, పుట్టున్, ఆ చెట్టు, మహోన్నతత్వమును, చెందదు. ఎ, శాఖలన్, నిండి, భాస్కరా!

అ. భాస్కరా! కట్టుమన్ = కృశించిపోవును, తండ్రి = జనకుడు, అత్యధమ వర్తనుడు, అత్యధమ = మిక్కిలినీచమయిన, వర్తనుడు = నడతకలవాడు, ఐనను కాని = అయినప్పటికి, వానికిన్ = అలాటినీచునకు, పుట్టినపుత్రకుండు = పుట్టినకుమారుడు, తనపుణ్యవశంబునన్ = తనయొక్క పూర్వపుణ్యముచేత, దొడ్డధన్యుడు = గొప్పపుణ్యాత్ముడు, ఔన్ = అగును, ఎట్లనన్ = ఏలాగనగా, మ్రుచ్చివిత్తు = ముష్టిగింజ, మునుపు = మొదట, ఎంతయు = మిక్కిలి, కొంచెము = చిన్నది, దానన్ = ఆగింజయందు, పుట్టు = పుట్టునట్టి, ఆ చెట్టు = ఆముష్టిచెట్టు, శాఖలన్ = కొమ్మలచేత, నిండి = సంపూర్ణమయి, మహోన్నతత్వమును = మిక్కిలివిస్తారమును, చెందదె = పొందదా.

సా. శాఖ - తెగ. వ్య. చెందదె, క్రియ. చెట్టు కర్త.

చ॥ వలనుగ కానలందుఁ బ్రతివర్షమునం బులి నాలుగైదుపిల్లలఁ
గనుదూడ నొక్కటినిలంగను ధేనువు రెండుమూడు నే,
డుల కటులైన బెబ్బులికుటుంబము లల్పములాయె నాలమం
దలు గడువృద్ధిఁజెందవె యధర్మము ధర్మముఁదెల్ప భాస్కరా

ప. వలనుగన్, కానలందున్, ప్రతివర్షమునన్, పులి, నాలుగైదుపిల్లలన్, కనున్, దూడన్, ఒక్కటిన్, ఇలన్, కనున్, ధేనువు, రెండుమూడునేడులకు, అటులు, ఐనన్, బెబ్బులికుటుంబములు, అల్పములు, ఆయెన్, ఆలమందలు, కడున్, వృద్ధిన్ చెందవు, ఎ, అధర్మమున్, ధర్మమును, తెల్పన్.

అ. భాస్కరా! వలనుగన్ = ఉపాయముగా, కానలందున్ = అడవులయందు, ప్రతివర్షమునన్ = ప్రతిసంవత్సరమునందు, పులి = పెద్దపులి, నాలుగైదుపిల్లలన్ = నాలుగేసిఅయిదేసిపిల్లలను, కనున్ = ఈనును, ఇలన్ = భూమియందు, ధేనువు = ఆవు, రెండుమూడునేడులకు = రెండుమూడుసంవత్సరములకు, ఒక్కటి = ఒకటియైన, దూడన్ = దూడను, కనున్ = కనును, అటులయినన్ = అలాకనుచున్ననూ, అధర్మము = పెద్దపులులయొక్క, అధర్మమును, ధర్మమున్ = ఆవులయొక్క ధర్మమును, తెల్పన్ = తెల్పుటకు, బెబ్బులికుటుంబములు = పెద్దపులివంశములు, అల్పములు = స్వల్ప

ములు, ఆయెక్=అయినవి, ఆలమందలు=ఆవులయొక్కగుంపులు, కడున్=మిక్కిలి, వృద్ధిన్=అభివృద్ధిని, చెందవే=పొందలేదా.

నీతి. అధర్మబుద్ధిగలవాడు మొదట యెంతవృద్ధిగానున్నను పులిసంతానమువలె నశించిపోవును. ధర్మముకలవాడు మొదటస్వల్పముగానుండినను, ఆవుల సంతానమువలె వృద్ధిపొందును. గాన నశించుటకుగాని, వృద్ధిపొందుటకుగాని ధర్మమే కారణము.

వ్యా. కాననము=ఉదకమే ప్రాణముగా కలది.

వ్యా. ధేనువు- మహతీవాచకములకు. డు. వు. లలో నేదియు రాదుగాని ఉకారాన్తశబ్దములకు వు వర్ణకము మాత్రమువచ్చును. పులి, దీనిని సంస్కృతము లో వ్యాఘ్రమందురు.

చ. వలవదు క్రూరసంగతి యవశ్యమొకప్పుడు సేయఁబడ్డచో
గొలదియెకాక యెక్కువలుగూడవు తమ్ములపాకులోపలన్
గలసినసున్నమించుకయు కాక మఱించుక యెక్కువైనచో
నలుగడఁ జుఱ్ఱుచుఱ్ఱుమని నాలుక పొక్కకయున్నె భాస్కరా.

ప. వలవదు, క్రూరసంగతి, అవశ్యము, ఒకప్పుడు, చేయుపడ్డచోన్, కొలది యెకాక, యెక్కువలు, కూడవు, తమ్ములపాకులోపలన్, కలసినసున్నము, ఇంచుకయు, కాక, మఱించుక, ఎక్కువైనచో, నలుగడన్, చుఱ్ఱుచుఱ్ఱుమని, నాలుక, పొక్కక, ఉన్నె, భాస్కరా.

అ. భాస్కరా, క్రూరసంగతి=దుర్మార్గులతోసహవాసము, అవశ్యము=ముఖ్యముగా, వలవదు=పనికిరాదు, ఒకప్పుడు=ఒకసమయమున, చేయబడ్డచో=చేయబడినయెడల, కొలదియెకాక=కొంచెమేకాని, యెక్కువలు=అధికప్రసంగములు, కూడవు=పనికిరావు, తమ్ములపాకులోపలన్=తమలపాకులలో, కలసినసున్నము=పూసినసున్నము, ఇంచుకయుగాక=కొంచెమేగావి, మఱించుక=ఇంకాకొంచెము, యెక్కువయినచోన్=మిక్కుటమయినయెడల, నలుగడన్=నాలుగుమూలల, చుఱ్ఱుచుఱ్ఱుమని, నాలుక = నాలిక, పొక్కకయున్నె=పొక్కులెత్తకయుండునా.

రూ. సంగతి-సాంగత్యము, తమ్ములపాకు- తమలపాకు, నాలుక- నాలిక,

వ్యా. చుఱ్ఱుచుఱ్ఱుమనునది- అనుకరణశబ్దము, పాక్క-క-అ-వ్యు-క్త్వా-కళ-భావార్థక కము పాకి.

ఉ॥ వానికివిద్యచేత సిరివచ్చెనటంచును విద్యనేరఁగాఁ
బూనినఁబూనుగాక తనపుణ్యముచాలక భాగ్యరేఖకుఁ
బూనఁగ నెవ్వఁడోపుఁ సరిపోచెవి పెంచునుగాకదృష్టతా
హీనుడుకర్ణభూషణము లెట్లు గణింపఁగనోపు భాస్కరా!

ప. వానికిన్, విద్యచేతన్, సిరి, వచ్చెన్, అటంచున్, విద్య, నేరన్, కన్, పూనినన్, పూనున్, కాక, తనపుణ్యము, చాలక, భాగ్యరేఖకున్, పూనన్, కన్, ఎవ్వఁడు, ఓపున్, సరిపో, చెవి, పెంచును, కాక, అదృష్టతాహీనుఁడు, కర్ణభూషణములు, ఎట్లు, గణింపన్, కన్, ఓపు, భాస్కరా.

అ. భాస్కరా. వానికిన్=ఆమనుష్యునకు, విద్యచేతన్=చదువుచేత, సిరి=లక్ష్మి, వచ్చెన్=వచ్చెను, అటంచున్=అని, విద్య=చదువును, నేరకాన్= నేర్చుటకు, పూనినన్=ప్రయత్నముచేసినయెడ, పూనున్ కాక=ప్రయత్నము చేయుఁగాక, తనపుణ్యము=తనసుకృతము, చాలక=సరిపోనియెడల, భాగ్యరేఖకున్=అదృష్టరేఖకు, పూనకన్=ప్రయత్నించుటకు, ఎవ్వఁడు=ఏమనుష్యుఁడు, ఓపున్=సమర్థుఁడగును, సరిపో=సరిపోయెకాని, చెవి=చెవ్వు, (అనగా చెవుబొక్కయని యర్థము) పెంచును గాక=పెద్దదిజేయును గాని, అదృష్టతాహీనుఁడు=అదృష్టములేనివాఁడు, కర్ణభూషణముల్, కర్ణ=చెవులకు, భూషణముల్=పోగులను, గణింపన్=సంపాదించుటకు, ఎట్లు=యేప్రకారము, ఓపున్=సమర్థుఁడగును.

నీతి. ప్రాప్తములేనిది యేదియు సమకూరదు.

వ్యా. విద్య- తెలుసుకొనునది- ప్ర- వి- విద్య- విద్దె.

వ్యా. ఓపున్- క్రియ- తద్ధర్మము- ప్ర. ఏ. అదృష్టతాహీనుడు- కర్తపదము, వాడు- సర్వనామము మహద్వాచకము ఏకవచనము,

ఉ. సంతతపుణ్యశాలి నొకజాడను సంపదవాసిపోయి తా
నంతటఁబోక నెట్టుకొని యప్పటియట్లవసించియుండుఁ ష్మా

సాంతమునందుఁ జందురుని నన్నికళల్ పెడఁబాసిపోయినన్
గాంతివహింపఁడోటు తిరుగంబడి దేహమునిండ భాస్కరా.

ప. సంతతపుణ్యశాలిన్, ఒకజాడను, సంపద, పాసిపోయి, తాన్, అంతటన్, పోక, నెట్టుకొని, అప్పటి, అట్ల, వసించియుండున్, మాసాంతమునందు, చందురునిన్, అన్నికళల్, పెడబాసిపోయినన్, కాంతిన్, వహింపడు, ఓటు, తిరుగంబడి, దేహము నిండన్, భాస్కరా.

అ. సంత...లిన్, సంతత=ఎల్లప్పుడు, పుణ్య=సుకృతముచే, శాలిన్=ఒప్పుచున్నదానిని, ఒకజాడను=ఒకమార్గమున, సంపద=భాగ్యము, పాసిపోయి=విడిచిపోయి, తాన్=తాను, (అభాగ్యమనుట) అంతటన్=ఆమాత్రముననె, పోక=తొలగక, నెట్టుకొని=(తీసుకొని, అప్పటియట్ల=వెనుకవున్నట్టుగానే, వసియించియుండు=నివాసము చేసియుండును, మాసాంతమునందు=మాసాంతరమున (అమావస్యయనుట) చందురునిన్=చంద్రుని, అన్నికళల్=కళలన్నియు, పెడబాసిపోయినన్=విడిచి వెళ్ళినప్పటికి, తిరుగంబడి=తిరిగి, దేహము=శరీరము, నిండన్=పూర్తిగాయగునటుల, కాంతిన్=తనకాంతిని, వహింపడోటు=పొందుటలేదు, పొందెవని యర్థము, చంద్రుడు కర్తృపదము.

నీతి. తాను చేసినపుణ్యమే తనను కాపాడును. వ్యా. ఓటు-నూటు-ప్రశ్నార్థకములు-మాసాంతము షష్ఠిత.

చ॥ సకలజనప్రియత్వము నిజంబుగ గల్గినపుణ్యశాలి
కొకొక్కయెడ నాపదైనదడవుండదు వేగమె పాసిపోవు గా
యకలుషమూర్తియైన యమృతాంశుఁడు రాహువుతన్ను మ్రింగినం
దకటకమానియుండఁడె? దృఢస్థితి నెప్పటియట్లు భాస్కరా!

ప. సకలజనప్రియత్వము, నిజంబుగన్, కల్గినపుణ్యశాలికిన్, ఒక్కొకయెడన్, ఆపద, ఐనన్, తడవు, ఉండదు, వేగము, ఏ, పాసిపోవున్, కా, అకలుష మూర్తి, ఐన, అమృతాంశుడు, రాహువు, తన్ను, మ్రింగినన్, టకటక, మాని, ఉండడు, ఏ, దృఢస్థితిన్, ఎప్పటి, అట్ల, భాస్కరా.

అ. భాస్కరా. సక...త్వము, సకల=సమస్తమయిన, జన=జనులయొక్క, ప్రియత్వము=ప్రేమసంపాదించుకొనియుండుట, నిజంబుగన్ = నిశ్చయముగా, కల్గిన = ఉన్నట్టి, పుణ్యశాలికిన్=పుణ్యవంతునికి, ఒక్కొకయెడన్ = ఒకానొకసమయమందు, ఆపద = కష్టము, ఐనన్=సంభవించినను, తడవు = చాలాకాలము, ఉండదు, వేగమే= త్వరగానే, పాసిపోవుగా=వదిలివెళ్ళునుగదా, అకలుషమూర్తిన్, ఐన,అకలుష=నిర్మలమయిన, మూర్తిన్ ఐన = ఆకారముకలవాడయిన, అమృతాంశుడు= చల్లనికిరణములుకల చంద్రుడు, రాహుమహాగ్రహము, తన్ను=తనను, మ్రింగినన్=మ్రింగివేయగా, టకటుక = తొందరను, మాని=వదిలిపెట్టి, దృఢస్థితిన్=దృఢమయిన ఉనికితో, ఎప్పటియట్ల=పూర్వమువలెనె, ఉండడే?=ఉండలేదా.

నీతి. అందరికి యిష్టముగానుండువాడు బాగుపడును.

వ్యు. అమృతాంశుడు- చల్లనికిరణములుకలవాడు, రాహువు- సూర్యచంద్రులనుమ్రింగి విడుచువాడు, రూ. రాహు-రాహువు తన్ను - తనను.

వ్య. పాసి- పాయుధా, క్త్వా॥ క॥ ఉండడే క్రియ, అమృతాంశుడు కర్త.

ఉ॥ సన్నుతకార్య దక్షుడొకచాయ నిజప్రభ యప్రకాశమై
యున్నపుడైన లోకులకు నొండొకమేలొనరించు సత్వసం
పన్నుడు భీముడాద్విజులప్రాణముకావడె యేకచక్రమం
దెన్నికగా బకాసురుని నేపున రూపడగించి భాస్కరా.

ప. సన్నుతకార్యదక్షుడు, ఒకచాయన్, నిజప్రభ, అప్రకాశము, ఐన్, ఉన్నప్పుడు, ఐనన్, లోకులకున్. ఒండొకమేలుఒనరించున్, సత్వసంపన్నుడు, భీముడు, ఆద్విజులప్రాణమున్, కావడు, ఎ, యేకచక్రమందు, ఎన్నికగాన్, బకాసురునిన్, ఏపునన్, రూపు, అడగించిభాస్కరా.

అ. భాస్కరా, సన్నుత...డు, సన్నుత=కొనియాడబడిన, కార్య=పనియందు, దక్షుడు = సామర్థ్యముకలవాడు, ఒకచాయన్=ఒకసమయమున, నిజప్రభా, నిజ=తనయొక్క, ప్రభ = కాంతి, అప్రకాశమై=కాంతిలేనిదై, ఉన్నపుడైనన్= ఉన్నకాలమందైనను, లోకులకున్=మనుష్యులకు, ఒండొకమేలు=యేదోయొకఉపకారమును, ఒనరించున్=చేయును, సత్వసంపన్నుడు=బలముతోకూడినవాడగు, భీముడు,

భాస్కరశతకము.

ఏకచక్రమందు=ఏకచక్రపట్నమందు, ఎన్నికగాఁ=పూనికగా, బకాసురుని=బకుఁడనురాక్షసుని, ఏపునన్=బలముచేత, రూపు=స్వరూపమును, అడఁగించి=నాశనముచేసి, అద్విజుల=ఆబ్రాహ్మణులయొక్క, ప్రాణముల్=జీవములను, కావఁడె=కాపాడఁడా.

వ్యు. ద్విజులు=రెండుపర్యాయములుపుట్టినవారు, నానా ద్విజ-దంతములు, గ్రుడ్లు.

పు. బలవంతుఁడయిన బకాసురుఁడను రాక్షసుఁడు ఏకచక్రపురారణ్యపరిసరప్రదేశమున నివసించుచు ఆకలిగొనినప్పుడా గ్రామస్థులను భక్షించుచుండెను, గ్రామమంతయూ త్వరగా పోవునని యుద్దేశ్యముతో గ్రామస్థులందరు, రోజు ఒకయాదవపురుషునిబండెడు అన్నమును రెండు దున్నపోతులను ఇచ్చెదమనియు గ్రామము నాశముచేయవద్దని అతనిని వేడుకొనిరి. అతను సమ్మతించెను. ఇటులజరుగుచుండ లక్కయింటనుండివచ్చి కుంతీసహితము పాండవులా గ్రామమున వసించియుండిరి. వారున్న యింటిపిల్లవాఁడు పోవలసిరాగా తల్లిదండ్రులు మిక్కిలిదుఃఖించుచుండగా కుంతిచూచి నాకుమారుని పంపెదను మీరు దుఃఖించవద్దని యోదార్చి భీమునికివృత్తాంతము చెప్పగా సంతోషించి మరునాఁడు బండెడన్నమునతిని సంతోషముతో వెళ్లి బకాసురునిచంపి జనులప్రాణములరక్షించెను.

చ॥ సరసగుణప్రపూర్ణునకు సన్నపుదుర్గుణమొక్కవేళ యం
దొరసిననిట్లు నీకుఁదగునోయని చెప్పినమాననేర్చుఁగా
బురదయొకించుకంతతముఁ బొందినవేళల జిల్లవిత్తుపై
నొరసిననిర్మలత్వముననుండవె నీరములెల్ల భాస్కరా.

ప. సరసగుణప్రపూర్ణునకున్, సన్నపుదుర్గుణము, ఒక్కవేళయందున్, ఒరసినన్, ఇట్లు, నీకున్, తగును, ఓ, అని, చెప్పినన్, మాననేర్చున్, కా, బురద, ఒకించుకంత, తమున్, పొందినవేళన్, చిల్లవిత్తు, పైనన్, ఒరసినన్, నిర్మలత్వమునన్, ఉండవు, నీరములు, ఎల్లన్, భాస్కరా.

అ. సరస...కున్, సరస=సుందరమయిన, గుణ=గుణములతో, ప్రపూర్ణునకున్=నిండినవానికి, సన్నపుదుర్గుణము=చిన్నచెడ్డగుణము, ఒకవేళయందున్=ఒకసమయమందు, ఒరసినన్=సంభవించినయెడ, ఇట్లు=ఈప్రకారము, నీకున్=నీకు, తగు

నో=మర్యాదయేనా?, అని చెప్పినన్ = అని చెప్పినయెడల, మానన్నేమగదా = వదలి పెట్టుమగదా, బురద=అడుసు, ఒకించుకంత=కొంచెము, తమున్=తమును, (ఉదకమును) పొందినవేళలన్=కలసినసమయమున, చిల్లవిత్తు, పైన్=తమపైన, ఒరసినన్ = తాకినయెడల, నిర్మలత్వమునన్=మలినరాహిత్యముచేత, నీరములెల్ల=ఉదకములన్నియు, ఉండవె?=ఉండవా.

వ్యా. ఉండవె- ఉండుధా, వ్య, ప్ర, బ, నీరములు, కర్త, సన్నపుదు గుణము కర్మధారయసమాసము.

చ॥ సరసదయాగుణంబుగల జాణమహింగడునొచ్చియుండియుం
దఱచుగ వానికాసపడి దాయఁగవత్తురు లోకులెట్లనం
జెఱకురసంబుగానుఁ గనుజిప్పిలిపోయినమీఁదఁ బిప్పియై
ధరఁబడియున్నఁ జేరవెముదంబునఁ జీమలు పెక్కుభాస్కరా.

ప. సరసదయాగుణంబు, కలజాణ, మహిన్, కడునొచ్చియుండియున్, తఱచుగన్, వానికి, ఆసపడి, దాయన్, కన్, వత్తురు, లోకులు, ఎట్లు, అనన్, చెఱకు రసంబు, గానుగన్, చిప్పిలిపోయినన్, మీఁదన్, పిప్పి, ఐ, ధరన్, పడి, ఉన్నన్, చేరవు, ఎ, ముదంబునన్, చీమలు, పెక్కు, భాస్కరా.

అ. సరసదయాగుణంబు, సరస=సరసమయిన, దయా=దయయనెడుగుణంబు, కలజాణ=కలిగిన నేర్పుకలవాడు, మహిన్=భూమిమీఁద, కడు=మిక్కిలి, నొచ్చియుండియున్ =కష్టపడియున్నప్పటికి, తఱచుగన్=ఎక్కువగా వానికి, ఆసపడి= అపేక్షపెట్టుకొని. లోకులు=జనులు, దాయగవత్తురు=దగ్గిరకువచ్చెదరు, ఎట్లనన్ = ఏలాగనగా, చెఱకురసంబు=చెఱకుగడయొక్క ద్రవము, గానుగన్=గానుగయను యంత్రమువలన, చిప్పిలిపోయినన్=విడిపోయినను, మీదన్=రసముపోయినతరువాత, పిప్పియై=రసహీనమైనదై, ధరన్=భూమియందు, పడియున్నన్=పడియున్నప్పటికి, ముదంబునన్=సంతోషముతో, పెక్కుచీమలు, అనేకచీమలు, చేరవె?=పిప్పిదగ్గరకురావా? (వచ్చునని అర్థము.)

వ్యా. చేరవె క్రియ, చేరుధా-చీమలు - కర్తలు, ధరన్- మహాతీవాచకము. సప్తమావిభక్తి.

ఉ॥ సారవివేకవర్తనలసన్నుతికెక్కినవారిలోపలం
జేరినయంతమూఢులకుఁ జేపడ దానడయెట్టులన్నఁగా
కాసారములోనహంసముల సంగతినుండెడి కొంగపిట్టకే
తీరునఁ గల్గనేర్చును దదీయగతుల్ తలపోయ భాస్కరా!

ప. సారవివేకవర్తనలన్, సన్నుతికి, ఎక్కినవారిలోపలన్, చేరినయంతన్, మూఢులకున్, చేపడదు, ఆనడ, ఎట్టులు, అన్నన్, కాసారములోనన్, హంసముల సంగతిన్, ఉండెడికొంగపిట్టకున్, ఏతీరునన్, కల్గనేర్చున్, తదీయగతుల్, తలపోయన్, భాస్కరా

అ. సార...లన్, సార=బలముయిన, వివేక=జ్ఞానముకల, వర్తనలన్=ప్రవర్తనలచేత, సన్నుతికి=ప్రసిద్ధికి, ఎక్కినవారిలోపలన్=ఎక్కినజనులలోపల, చేరినయంతన్=కూడినమాత్రముననె, మూఢులకు=బుద్ధిహీనులకు, ఆనడ=వారియొక్క నడత, చేపడదు=అలవాటుపడదు, ఎటులన్నన్=యేలాగనగా, కాసారములోనన్=చెరువులో, హంసములసంగతిన్=హంసలసాంగత్యముతో, ఉండెడి=ఉన్నట్టి, కొంగపిట్టకు, తలపోయన్=విచారించగా, ఏతీరునన్=ఏప్రకారముగా, తదీయగతుల్, తదీయ=ఆహంససంబంధమయిన, గతుల్=గమనములు (నడకలు) కల్గనేర్చున్=సంభవించును.

వ్యా. హంస=విహరించునది. రూ. నడ-నడక-నడత. రూ. అ. జె. శ. కాసారము-సారము=బలము, హంసము-హంసకము=అందె. ప్రతి. హంస-అంచ. వ్యా. తలపోయన్. అ. ద్రు. తుము.

ఉ॥ స్థానముతప్పివచ్చునెడఁ దానెటువంటిబలాఢ్యుడున్ నిజ
స్థానికుడైన యల్పునికతంబున నైనను మోసపోవుఁగా
కానలలోపలన్ వెడలిగంధగజంబొకనాడునీటిలోఁ
గానకచొచ్చినన్ మొసలికాటుకు లోబడదోటు భాస్కరా!

ప. స్థానమున్, తప్పి, వచ్చునెడన్, తాన్, ఎటువంటి బలాఢ్యుడున్, నిజస్థానికుడు, ఐన, అల్పునికతంబునన్, ఐనన్, మోసపోవున్, కా, కానలలోపలన్, వెడలి, గంధగజంబు, ఒకనాడు, నీటిలోన్; కానకచొచ్చినన్, మొసలికాటునన్. లోబడదోటు, భాస్కరా.

అ. స్థానముఁ=తననివాసమును, తప్పి=వదిలిపెట్టి, వచ్చునెడఁ=వచ్చిన సమయమందు, తాఁ=తాను, ఎటువంటిబలాఢ్యుడుఁ=ఏలాటిబలముతోఁగూడినవాడును, నిజస్థానికుడు, నిజ=తనయొక్క, స్థానికుడు=స్థలమందున్నవాడు, ఐన=అయినట్టి, అల్పునికతంబునఁ=తక్కువవానివల్లనైనను, మోసముపోవుగా=తిరస్కరింపబడునుకదా? ఒకనాడు=ఒకదినమున, కానలలోపలఁ=అరణ్యములమధ్య, గంధగజంబు=మదపుటేనుగు, వెడలి=బయలువెడలి, నీటిలో=ఉదకములో, కానక=చూడక, చొచ్చినఁ=ప్రవేశింపగా, మొసలికాటున=మొసలిదెబ్బను, లోబడదో=లోబడ లేదో.

నా. గంధము-వాసన: వెడలి-వెడలు ధా॥ క్త్వా॥ అ॥ క॥ మొసలి దీనిని సంస్కృతములో మకరమని చెప్పుదురు.

పురాణగాథ. పూర్వము యింద్రద్యుమ్నమహారాజు అగస్త్యునిశాపమువలన గజేంద్రుడయ్యె. ఆగజేంద్రుడు తనభార్యలతో బయలువెడలి కొలనికి నీరుద్రాగుటకు వెళ్లెను. ఆకొలనిలోయున్న యేనుగు కాలుపట్టుకొనెను. కరిమకరంబులు రెండును వేయిసంవత్సరములు పోరాడి తుదకు బలహీనుడై గజేంద్రుడు భగవంతుని అనేకవిధముల స్తోత్రముచేసెను. విష్ణుమూర్తి అటకువచ్చి తనచక్రముతో మొసలినిచంపి గజరాజునురక్షించి, వైకుంఠమునకు తీసికొనివెళ్లెను.

నీతి. ఏనుగు పెద్దదైనను తనస్థలమునువదలబట్టి స్వల్పజంతువై తనస్థలములోనున్న మొసలిచేత పట్టుబడెను గాన తనస్థలమును విడువరాదు.

చ॥ సిరిగలవాసికెయ్యెడలఁజేసిన మేలది నిష్ఫలంబగుఁ
నెఱిగుఱిగాదు పేదలకు నేర్పునఁజేసిన సత్ఫలంబగుఁ
వఱపునవచ్చి మేఘుడొకవర్షము వాఁడినచేలమీఁదటం
గుఱిసినగాక యంబుధులఁగుర్వగ నేమిఫలంబు భాస్కరా!

ప. సిరికలవానికిఁ, ఎయ్యెడలఁ, చేసిన మేలు, అది, నిష్ఫలంబు, అగుఁ, నెఱి, గుఱి, కాదు, పేదలకుఁ, నేర్పునఁ, చేసినఁ, సత్ఫలంబు, అగుఁ, వఱపునఁ, వచ్చి, మేఘుడు, ఒకవర్షముఁ, వాడినచేలమీఁదటఁ, కురిసినఁ, కాక, అంబుధులఁ, కుర్వగఁ, ఏమి, ఫలంబు, భాస్కరా.

అ. సిరికలవానికిన్ = సంపత్తుయున్నవానికి, ఎయ్యెడలన్ = ఎప్పుడైనను, చేసినమేలు=చేసినట్టిసత్కార్యము, అది, నిష్ఫలంబు=ఫలములేనిది, అగున్=అగును, నెతి=మిక్కిలి, గుతికాదు=లక్ష్యముండదు, పేదలకున్ = బీదవారికి, నేర్పునన్= తెలివితో, చేసినన్ = ఉపకారముచేసినయెడల, సత్ఫలంబు= మంచిఫలముకలది, అగున్=అగును, వఱపునన్ = వర్షబిందువులేనికాలమున, మేఘుడు, వచ్చి, ఒకవర్షమున్=ఒకవానను, వాడినచేలమీదటన్=యెండినచేళ్ళమీద, కురిసినగాక=కురిసినయెడ ఫలముకలదుగాని, అంబుధులన్=సముద్రములందు, కుర్వగన్ = కురిసినయెడ; ఏమిఫలంబు=ఏమిప్రయోజనము,

తా. నెఱ=(దే) అందము, ఆచారము, న్యాయము. వ్యా. ఒక. సంఖ్యార్థకవిశేషణము. యీపద్యములో కలదుఅనునది క్రియాపదము తెచ్చుకోవలెను. (ఏమిప్రయోజనముకలదు.)

చ॥ సిరివలెనేని సింహగుహచెంతవసించినఁజాలు సింహముల్
కరులవధింపఁగా నచటగల్గును దంతచయంబు ముత్యముల్
హరువుగనక్కబొక్కకడ నాశ్రయమందిన నేమిగల్గెడుం
గొరిసెలు దూడతోకలను గొమ్ములు నెమ్ములుగాక భాస్కరా!

ప. సిరి, వలెన్, ఏని, సింహగుహచెంతన్, వసించినన్, చాలున్, సింహముల్, కరులన్, వధింపన్, కన్, అచటన్, కల్గున్, దంతచయంబుముత్యముల్, హరువుగన్, నక్కబొక్కకడన్, ఆశ్రయము, అందినన్, ఏమి, కల్గెడున్, గొరిసెలు, దూడతోకలను, కొమ్ములున్, ఎమ్ములు, గాక, భాస్కరా.

అ. సిరి=భాగ్యము, వలెనేని=కావలసినయెడల, సింహగుహచెంతన్, సింహ=సింహముయొక్క, గుహచెంతన్ = గుహాసమీపమున, వసించినన్=నివసించినయెడల, చాలున్=చాలును, సింహములు, కరులన్=ఏనుగులను, వధింపగాన్=చంపగా, అచటన్=ఏనుగునుచంపినప్రదేశమందు, దంతచయంబు=ఏనుగుల దంతములసమూహము, ముత్యముల్ = ఏనుగు తలయందలిముత్యములున్నూ, కల్గున్ = సంభవించును, హరువుగన్=బాగుగా, నక్కబొక్కకడన్ = నక్కవున్నట్టి బొరియసమీపమున, ఆశ్రయమందినన్=ఆశ్రయించినయెడల, గొరిసెలు=గిట్టలును, దూడతోకలను, కొమ్ములున్=కొమ్ములును, ఎమ్ములును=ఎముకలును, కాక, ఏమి=మరియేమి, కల్గెడున్= సంభవించెడిని.

సా. దంతము = కొండనడుము, పొదరిల్లు. రూ. ఎముక్క-ఎముక. వ్యా. గుహచెంత-మిశ్రసమాసము. నక్క, సంస్కృతములో దీనిని జంబుకమందురు. కొమ్ము దీనిని సం॥ విషాణమందురు.

చ. స్థిరతరధర్మవర్తనఁ బ్రసిద్ధికి నెక్కినవాని నొక్కము
ష్కరుడతి నీచవాక్యములఁ గాదని పల్కిన నమ్మహాత్ముడున్
గొఱతవహింపఁడయ్యెడ నకుంఠిత పూర్ణసుధాపయోధిలో
నరుగుచు గాకి రెట్టయిడినందున నేమికొఱంత భాస్కరా.

ప. స్థిరతరధర్మవర్తనన్, ప్రసిద్ధికిన్, ఎక్కినవానిన్, ఒక్కముష్కరుడు, అతినీచవాక్యములన్, కాదు, అని, పల్కినన్, అమ్మహాత్ముడున్, కొఱతవహింపడు, అయ్యెడన్, అకుంఠితపూర్ణసుధాపయోధిలోన్, అరుగుచున్, కాకి, రెట్టయిడినందునన్, ఏమి, కొఱంత, భాస్కరా.

అ. స్థిర...నన్, స్థిరతర=మిక్కిలి దృఢమయిన, ధర్మవర్తనన్ = ధర్మ ప్రవర్తనచేత, ప్రసిద్ధికి నెక్కినవానిన్ = ప్రతిష్ఠపొందినవానిని, ఒక్కముష్కరుడు = ఒకకుటిలుడు, అతినీచవాక్యములన్ = మిక్కిలి తక్కువ మాటలను, కాదని = ధిక్కరించి, పల్కినన్ = మాట్లాడినప్పటికి, అమ్మహాత్ముడున్ = ఆగొప్పవాడు, అయ్యెడన్ = ఆస మయమున, కొఱతవహింపడు = లోపమును పొందడు, కాకి = కాకము, అరుగుచున్, అకుంఠి...లోన్, అకుంఠిత = తక్కువకానట్టియు, పూర్ణ = సంపూర్ణమయిన, సుధాప యోధిలోన్ = పాలసముద్రమందు, రెట్ట = దానిమలమును. ఇడినందునన్ = వేసినమాత్ర మున, ఏమికొఱంత = సముద్రమునకేమి లోపము.

వ్యా. అమ్మహాత్ముడు, శ.ష.స.హ.ర వర్ణములు పరంబులగునపుడుతప్ప అ, ఈ. ఎ లు హ్రస్వమునుపొంది మీదివర్ణమును ద్విత్వమును వికల్పముగా పుట్టించును. ఆమహాత్ముడు-అమ్మహాత్ముడు.

చ॥ స్ఫురతరకీర్తిమంతులఁ బుత్రులఁగాంచినగాక మూఢము
ష్కరులఁగనంగ దేజములు గల్గవుగామణి కీలితాంగుళా
భరణములంగుళంబుల శుభస్థితిఁ బెట్టినఁగాక గాజుటుం
గరములు పెట్టినందున విలాసము గల్గునటయ్య భాస్కరా.

ప. స్ఫురతరకీర్తిమంతులు, అగుపుత్రులన్, కాంచినన్, కాక, మూఢము ష్కరులన్, కనన్, కన్, తేజములు, కల్గవు, కా, మణికలితాంగుళాభరణములు, అంగుళంబులన్, శుభస్థితిన్, పెట్టినన్, కాక, గాజుటుంగిరములు, పెట్టినందునన్, వికాసము, కల్గున్, అట, అయ్య, భాస్కరా.

అ. స్ఫు...లు, స్ఫురతర = మిక్కిలిప్రకాశించుచున్న, కీర్తిమంతులు = యశస్సుకలవారు, అగుపుత్రులన్ = అయినట్టికుమారులను, కాంచిన గాక = కనినగాని, మూఢముష్కరులన్ = బుద్ధిహీనులయినకుటిలులను, కనంగన్ = కనినయెడల, తేజములు = కాంతులు, కల్గవు గా = కలుగవుకదా, మణి...లు, మణి = వజ్రములచేత, కలిత = కూర్పబడిన, అంగుళాభరణములు = ఉంగరములు, అంగుళంబులన్ = వ్రేళ్లయందు, శుభస్థితిన్ = మంగళప్రదముగా, పెట్టిన గాక = పెట్టినందువలననేకాని, గాజుటుంగరములు = గాజుతోచేయబడినయుంగరములు, పెట్టినందునన్ = పెట్టుకొనుటవలన, వికాసము = కాంతి, కల్గునటయ్యా = కలుగునా?

వ్యా. స్ఫురతరకీర్తిమంతులు, ॥బహువ్రీహి॥ గాజు × ఉంగరములు = గాజుటుంగరములు, కర్మధారయ సమాసములేనిచోటను టు గాగమువచ్చును.

ఉ॥ సేనగ వాంఛితాన్నము భుజింపఁగలప్పుడు గాక లేనిచో
మేనులు డస్సియుంట నిజమేకద దేహుల కగ్నిహోత్రుఁడౌ
నేనిజభోజ్యముల్ గుడుచునేనియుఁ బుష్టివహించు లేని నాఁ
డూని విభూతిలోనడఁగి యుండఁడె తేజము తప్పి భాస్కరా.

ప. సేనగ, వాంఛితాన్నమున్, భుజింపన్, కలప్పుడు, కాక, లేనిచోన్, మేనులు, డస్సి, ఉంట, నిజము, ఎ, కద, దేహులకు, అగ్నిహోత్రుడు, ఔన్, ఏన్, నిజభోజ్యముల్, కుడుచున్, ఏనియున్, పుష్టిన్, వహించున్, లేనినాడు, ఊని, విభూతిలో, అడగి, ఉండడు, ఎ, తేజమున్, తప్పి, భాస్కరా.

అ. భాస్కరా! సేనగ = మిక్కిలి, వాంఛితాన్నమును, వాంఛిత = కోరబడిన, అన్నమును, భుజింపకలటిప్పుడుకాక = భోజనముచేయుసమయమందుతప్ప, లేనిచో = వాంఛితాన్నములేనిసమయమందు, దేహులకు = శరీరధారులకు, మేనులు = శరీరములు, డస్సి = కృశించి, ఉంట = ఉండుట, నిజమేకదా = నిశ్చయమేకదా, అగ్నిహోత్రుడౌనేన్ = అగ్నియైనను, నిజభోజ్యముల్ = తానుభుజింపతగినవస్తువులు, కుడుచు

నేసియుక్=తినినయెడల, పుష్టిన్=బలమును, వహింపక్=పొందును, లేనివాడు=అటులభోజ్యములులేనితరి, తేజమ్మున్=కాంతిని, తప్పి=విడిచి, ఊని=ఆనుకొని, విభూతిలోన్=బూడిదలో, అడగి=దాగి, ఉండడె=ఉండడా? ఉండునని అర్థము.

అగ్ని అనగా పైకిలేచునది అనిఅర్థము. అట్టిఅగ్నిహోత్రుడే కోరినపదార్థములేని సమయమున స్వభావముగాపైకిలేచువాడే ప్రకాశింపనపుడు మనుష్యులసంగతియేమిచెప్పవలయును. అనికైముత్యన్యాయముతో చుటవలన యీపద్యములో అర్థాపత్తియనుఅలంకారము

వ్యా. ఉండడే క్రియ, ఉండుధా॥ వ్య. ప్ర. ఏ. కర్త అగ్నిహోత్రుడు.

ఉ॥ హాళి నిజప్రబుద్ధితిరమయిన విధంబునఁ బెట్టుబుద్ధు లా
వేళల కంతెగాని మఱి వెన్కకు నిల్వవు హేమకాంతి యెన్నా
ళులకుండుగాని యొకనాడు పదంపడి సానపట్టినన్
దాళుకయుండునె యినుప తాటకుఁ జాయలు పోక భాస్కరా.

ప. హాళిన్, నిజప్రబుద్ధి, తిరము, అయినవిధంబునన్, పెట్టుబుద్ధులు, ఆవేళలకు, అంతెకాని, మఱివెన్కకున్, నిల్వవు, హేమకాంతి, ఎన్నాళులకు, ఉండున్, కాని, ఒకనాడు, పదంపడి, సానపట్టినన్, తాళుకయుండును, ఏ, ఇనుపతాటకున్, చాయలు, పోక, భాస్కరా.

అ. హాళిన్=ఆసక్తితో, నిజప్రబుద్ధి=తనకు స్వకీయముగా పుట్టిన పెద్దబుద్ధి, తిరము=దృఢము, అయినవిధంబునన్=అయినరీతిగా, పెట్టుబుద్ధులు=ఒకరుచెప్పినబుద్ధులు, ఆవేళలకున్=ఆసమయములకు, (ఉండును అనిఅధ్యాహారము) అంతెగాని=అంతియగాని, మఱి=మిక్కిలి, వెన్కకున్=తరువాతి సమయమునకు, నిల్వవు=నిల్చియుండవు, హేమకాంతి=బంగారువన్నె, ఎన్నాళులకున్ = ఎన్నిదినములకైనను, ఉండుగాని, ఒకనాడు=ఒకరోజున, పదంపడి=మిక్కిలి, సానపట్టినన్=సానపట్టినయెడల, ఇనుపతాటకున్=యినుపరేకునకు, చాయలు=కాంతులు, పోక = మాయక, తాళుకయుండునె=నిలిచియుండునా.

నా. హేళి-(దె) ఆనందము-పరిహాసము. ప్ర. చాయా-చాయ. వ్యా పదంపడి-పదు మొదలయిన శబ్దములు పరమైనపుడు ము వర్ణమునకు లోపముగాని

పూర్ణబిందువుగాని వికల్పము గావచ్చును. సం 45 పు 21 సూ. పోక-పోవు ధా.
అవ్య క. వ్యా. క్త్వా. ధా. పోయి అనియుండును.

ఉ॥ హీనకులంబునందు జనియించినవారికి సద్గుణంబు లె
న్నేనియుఁ గల్గియున్న నొకనేరము చెందకపోదు పద్మముల్
భానుతిగాంచియుం బురదబుట్టుటవల్ల సుధాకరోదయం
బైన నసహ్యమొందవె ప్రియంబునఁ జూడఁగలేక భాస్కరా.

ప. హీనకులంబునందున్, జనియించినవారికిన్, సద్గుణంబులు, ఎన్ని, ఏనియున్, కల్గియున్నన్, ఒక నేరము, చెందకపోదు, పద్మముల్, భానుతిన్, కాంచియున్, బురదన్, పుట్టుటవల్లన్, సుధాకరోదయంబు, ఐనన్, అసహ్యము, ఒందవు, ఎ, ప్రియంబునన్, చూడన్, కన్, లేక, భాస్కరా.

అ. హీనకులంబునందు=తక్కువజాతియందు, జనియించినవారికిన్=పుట్టిన మనుష్యులకు, సద్గుణంబులు=మంచిగుణములు, ఎన్నేనియున్=ఎన్ని అయినను, కలిగియున్నన్=ఉన్నప్పటికి, ఒకనేరము=ఒకతప్పు, చెందకపోదు=ఉండకపోదు, పద్మముల్=కమలములు, భానుతిన్=భూజనపొగడ్తను, కాంచియున్=పొందియు, బురదన్=అడుసునందు, పుట్టుటవలన, సుధాకరోదయంబు, సుధాకర=చంద్రుని యొక్క, ఉదయము, ఐనన్=అయినప్పుడు, ప్రియంబునన్=అపేక్షతో, చూడగ లేక, అసహ్యమును, ఒందవె=పొందుటలేదా?

నీతి. తక్కువకులమందుపుట్టినవానికి దుర్గుణముండితీరును. వ్యా. పద్మము=దీనియందులక్ష్మివసించును, నానా. కులము=సమూహము, పద్మము=పద్మమను పేరుకలని కుబేరుని నవనిధులలో నొకటి.

ఉ. ఇంచుక నేర్పుజాలక విహీనతఁజెందిన నాకవిత్వముల్
మించువహించె నీకతన మిక్కిలి యెట్లనఁ దోలుబొమ్మలన్
మంచివివేకి వాసితెరమాటుననుండి ప్రశస్తరీతి నా
డించిన నాడవె జనులడెందము నింపవె ప్రీతి భాస్కరా.

ప. ఇంచుక, నేర్పు, చాలక, విహీనతన్, చెందిన నాకవిత్వముల్, మించువహించెన్, నీకతనన్, మిక్కిలి, ఎట్లు అనన్, తోలుబొమ్మలన్, మంచివివేకి, వాని